Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039


విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 154 Issue No : 154 | బుధవారం Wednesday | మే 13, 2026 13 MAY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

### పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఎ నిర్ణయం

- సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ : జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ-2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది.

కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది.

2 పేజీలో..

## టీవీకే ఎమ్మెల్యేకు మద్రాస్ హైకోర్టు షాక్



- ఒక్కోటుతో గెల్చిన సేతుపతిని ఓటింగ్‌కు దూరం
- విశ్వాస పరీక్షలో ఓటేయవద్దని హైకోర్టు ఆదేశం

చెన్నై : తమిళనాడు నూతన ముఖ్యమంత్రి విజయ్ శాసనసభలో తన బలాన్ని నిరూపించు కునేందుకు సిద్ధమవుతున్న వేళ ఒక టీవీకే ఎమ్మెల్యేకు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. ఈ ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో నెగ్గిన ఆ ఎమ్మెల్యే.. సభలో సీఎం విజయ్ బలపరీక్షలో పాల్గొనవద్దని ఆదేశించింది. ఈ మేరకు న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దాంతో విజయ్ బలపరీక్షలో టీవీకే కూటమి బలం 119 సీట్లకు పడిపోయినట్లయ్యింది.

2 పేజీలో..



## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

### సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు

- ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
- అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
- లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి
- కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత

2 పేజీలో..

## చైనాకు ఇరాన్ చమురును అందించే సంస్థలపై అమెరికా కొత్త ఆంక్షలు



వాషింగ్టన్ : చైనాకు ఇరాన్ చమురును రవాణా చేసిన సంస్థలపై అమెరికా కొత్త ఆంక్షలు విధించింది. ఇరాన్ చమురు రవాణాకు సహాయం చేసిన ముగ్గురు వ్యక్తులు, తొమ్మిది సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించినట్లు ట్రెజరీ పేర్కొంది. వీటిలో నాలుగు హాంకాంగ్ కు, నాలుగు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు చెందినవి కాగా, తొమ్మిదవ కంపెనీ ఒమన్ కు చెందినది. వివిధ బినామీ కంపెనీలను వినియోగించి, ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జిసి) కు కేటాయించిన ఇరాన్ చమురును చైనాకు విక్రయించేం దుకు, రవాణా చేయడానికి సాయమందించిన వ్యక్తులు, సంస్థలు లక్ష్యంగా ఆఫీస్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ (ఒఎఫ్ఎసి) ఈ కొత్త ఆంక్షలను విధించిందని ట్రెజరీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.

- మిగతా 2లో..

## 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్

### రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీలో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ పక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై 24 గంటల్లోనే కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులకు వేగవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. డీలర్ టెంపరరీ రిజిస్ట్రేషన్ అనంతరం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్ కు ఆమోదం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఫ్యాన్సీ నంబర్ వాహనాలకు మాత్రమే మినహాయింపు ఉంటుందని మంత్రి తెలిపారు. గడువులోపు సంబంధిత అధికారులు స్పందించకపోతే ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేషన్ ఆమోదం అయినట్లు పరిగణించనున్నట్లు తెలిపారు. సెలవు రోజుల్లో కూడా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్‌ను ఆమోదిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లకు చెక్ పెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సులభంగా సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కొత్త విధానం అమలు చేయనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు.

2 పేజీలో..



## ప్రధాని 'అమృత్ కాల్'.. దేశానికి 'విష్ కాల్'గా మారింది

- రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : నీట్ (యుజి) 2026 రద్దు చేస్తున్నట్లు జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) మంగళవారం ప్రకటించింది. నీట్ రద్దుపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మోడీ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ప్రధాని మోడీ అమృత్‌కాల్ 'విష్ కాల్'గా మారిందని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కాగా, నీట్ 2026 పరీక్ష రద్దయింది. దీంతో 22 లక్షలకు పైగా విద్యార్థుల కఠోర శ్రమ, త్యాగాలు, కలలు ఈ అవినీతి బిజెపి ప్రభుత్వ పాలన చేత తుడిచివేయబడ్డాయి.

- మిగతా 2లో..

## కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు



### దశలవారిగా 1275 ఖాళీల భర్తీ

- పారిశ్రామిక ప్రాంతాల్లో ఇడస్ట్రీల భాగస్వామ్యం
- అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ పనితీరుపై అనిత సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక పక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని హోంమంత్రి అనిత సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్ పొడిగింపులకు ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లలో ఫైర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా

వివరాలు 2లో..



## రొయ్యల ఫీడ్ ధరల పెంపుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం

వివరాలు 2లో..

- రొయ్యల రైతులపై అదనపు భారం మోపే విధంగా ఫీడ్ ధరల పెంపు సమంజసం కాదన్న మంత్రి
- పెంచిన ధరలను వెంటనే నిలిపివేయాలని ఫీడ్ కంపెనీలకు నోటీసులు జారీ
- రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



## ప్రజలను విభజించే సనాతన ధర్మాన్ని రద్దు చేయాలి

### ఉదయనిధి స్టాలిన్

చెన్నై : ప్రజల మధ్య విభజనలు సృష్టించే సనాతన ధర్మాన్ని తప్పకుండా రద్దు చేయాలని డిఎంకె నేత, ప్రతిపక్షనేత (ఎల్‌ఒపి) ఉదయనిధి స్టాలిన్ పునరుద్ఘాటించారు. మంగళవారం ప్రతిపక్షనేతగా ఉదయనిధి స్టాలిన్ తమిళనాడు అసెంబ్లీలో తొలిసారి ప్రసంగించారు. సనాతన ధర్మం ప్రజలను విభజిస్తోందని, దానిని ఖచ్చితంగా రద్దు చేయాలని అన్నారు. ఇటీవల కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమంలో తమిళ ప్రార్థనా గీతమైన -తమిళ్ తాయ్ వాళ్తు'ను పక్కన పెట్టడంపై ఉదయనిధి స్టాలిన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమంలో రాష్ట్ర గీతానికి సంప్రదాయబద్ధంగా లభించాల్సిన ప్రాధాన్యత దక్కలేదని, మూడవస్థానానికి వెళ్లిందని అన్నారు.

2 పేజీలో..

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

మొదటి పేజీ తరువాయి

లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో



లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు తలెత్తవని.. ఏ సమస్య వచ్చినా కలెక్టర్లదే బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### ఖర్చులు తగ్గింపు... మోడీ నుంచే మొదలవ్వాలి !

మంచో చెడో...ప్రధాని మోడీ చేసిన ఓ సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంకా మారాల్సి ఉంది. దీనిపై పైనుంచి కింది వరకు చర్చించాలి. అదేంటంటే ఖర్చులు తగ్గించాలి. బంగారం కొనగూడదు.. ఇంధనం తగ్గించుకుని వాహనాలను మూలన పెట్టాలి. లేదా తక్కువ మోతాదులో ఇంధనం వాడుకోవాలి. దేశహితం కోసం ఇది మంచిదే. అయితే ఎవరు ఖర్చులు తగ్గించాలన్నదే ముఖ్యం. దేశ అర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ముందుగా ఖర్చుల జాబితాను రూపొందించి తగ్గించాలి. ప్రధాని మొదలు, ఎమ్మెల్యేల వరకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం నేటినుంచే మొదలు పెడితే మంచిది. ఇందులో ప్రధానంగా రాజకీయ నాయకులు నుంచి తగ్గింపు మొదలైతే దేశం దరిద్రం పోతుంది. ముందుగా వారి జీతభత్యాల్లో కోత పెట్టాలి. వేలకోట్లు జీతభత్యాలు, విమాన ఖర్చులు, కార్లు, కాన్వాయ్‌ల ఖర్చులు వెంటనే కోత విధించాలి. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంట నూనెల వినియోగం 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50శాతం మేర తగ్గించి, అనవసర విదేశీ పర్యటనలను మానుకుంటే.. ఏడాదిలో 4500 కోట్ల డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఆదా చేయొచ్చని ఒక అంచనా. అంటే మన కరెన్సీలో దాదాపుగా రూ.4.3 లక్షల కోట్లు అన్న మాట. ఇది మంచి సలహా గనక ఎవరు తగ్గించుకోవాలన్న చర్చ మొదలు పెట్టాలి. అందుకే రాజకీయంగా అవుతున్న దుబారాను ముందుగా తగ్గించాలి. ఈ ఖర్చులు తగ్గితే విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. దేశ జిడిపి పెరుగుతుంది. ప్రజలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు దక్కుతాయి. రాజకీయ నాయకులు జీతభత్యాలు, కార్లు, విమానాలు, హెలికాప్టర్ల ఖర్చులు, అనవసరంగా విదేశీ టూర్లు, ఉచిత పథకాలు వంటివన్నింటిపైనా బ్యాన్ విధించాలి. ముందుగా ప్రధాని మోడీ టూర్లు తగ్గాలి. సిఎంల ప్రమాణాలకు సిఎంలను, కేంద్రమంత్రులను పిలవడం వల్ల ఎంత ఖర్చయ్యిందో లెక్కలు చెప్పాలి. అట్టహాసపు ప్రమాణ స్వీకారాల ఖర్చును దేశంపై రుద్దడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. చంద్రబాబు లాంటి వారు హెలికాప్టర్లు వేసుకుని పెన్షన్లు పంచడానికి వెళ్లడాన్ని నిషేధించాలి. అనవసర ఖర్చులతో రాష్ట్ర ఖజనాలను గుల్లచేసిన వారినుంచి ఆ మొత్తాలను రాబట్టాలి.

ఇందుకోసం ఎంతటి కఠిన నిర్ణయమైనా తీసుకున్నా ఫర్వాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ బాగా ఉందంటే...అందుకు విదేశీ మారక నిల్వల మొత్తమే రుజువు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఒక దేశం ఎంత ధనికమైనది, ఎంత సురక్షితమైనది అని చెప్పడానికి ఈ ఫారెక్స్ రిజర్వులు కొలమానం లాంటివి. ఇవి తగ్గుతాయంటే మనం దిగుమతులను తగ్గించాలి. మన వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు అమ్ముకోవాలి. ఇక్కడ రైతులు ధాన్యం కొనుగోళ్లు లేక దిగాలు పడుతున్నారు. అందువల్ల దేశీయంగా ఉత్పత్తి అయిన వస్తువులను వాడుదాం. అప్పుడు కూడా భారీగా ఖర్చులు తగ్గుతాయి. మోడీ ఇచ్చిన సలహాలను పాజిటివ్‌గా తీసుకుంటే మంచిదే. అయితే ఇది రాజకీయ నాయకులకు మాత్రమే హెచ్చరిక కావాలి. వారే తమ ఇంటి నుంచి సంస్కరణలు ప్రారంభించాలి. ఇకపోతే ప్రధాని మోదీ తన ప్రసంగంలో బంగారం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కారణం ఏంటంటే.. భారతీయులు ఏడాదికి సగటున కొనే పసిడి దాదాపు 700-900 టన్నులని అంచనా! దీని విలువ సుమారు రూ.13.69 లక్షల కోట్లు. 2024-25తో పోలిస్తే.. 2025-26లో మన బంగారం దిగుమతులు దాదాపు 24శాతం పెరిగాయి. భారతీయులు కొనే బంగారంలో 90 శాతానికి పైగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నదే. అందుకు మనం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. కాబట్టి మోదీ చెప్పినట్లు ఏడాది పాటు బంగారం కొనకుండా ఉంటే కచ్చితంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై భారం కాస్తంతైనా తగ్గుతుంది. ఇందులో ఉన్నత వర్గాల వారి కొనుగోళ్లే ఎక్కువని గుర్తించాలి. ఉన్నత వర్గాల వారు సైతం బంగారం కొనుగోళ్లు చేపట్టకుండా చూడాలి. బంగారం దిగుమతులపై ఆంక్షలు విధించాలి. దీంతో దేశీయంగా ఇళ్లల్లో మూలుగుతున్న బంగారన్ని బయటకు తీసి ఆదాయ వనరుగా మార్చాలి. ఇవన్నీ చేయగలుగుతామని చెప్పాలి. ఇకపోతే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికార పగ్గాలు చేపట్టినప్పుడు, సామాన్యుడు తన కష్టాలన్నీ తీరిపోతాయని, భవిష్యత్తు బంగారం అవుతుందని కలలుగన్నాడు. కానీ కలలు కల్లలు అయ్యాయి.

వస్తూత్పత్తి పెరిగింది. దాన్యం దిగుబడులు పెరిగాయి. కానీ ధరలు అమాంతంగా అంతకు రెట్టింపు అయ్యాయి. విద్యవైద్యం ఖరీదైన వస్తువుగా మారింది. అందుకే ప్రధాని మోడీ మాటలను సానుకూలంగా తీసుకుని నిజాన్ని మాట్లాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అచ్చే దిన్ అన్న మోడీ మంచి రోజులు నిజంగా సామాన్యుడి ముంగిట నిలిచాయా అన్నది కూడా చర్చించాలి. కానీ నినాదాల హోరులో నిజాలు సమాధి అయ్యాయి. ప్రభుత్వ ప్రకటనలు చూస్తుంటే భారతదేశం వెలిగిపోతున్నట్లు కనిపిస్తున్నది. కానీ సామాన్యుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఇండియా విప్లవం, మేక్ ఇన్ ఇండియా అంటూ భారీ నినాదలు బయలుదేరాయి. కానీ రాజకీయ నాయకులు బలపడుతున్నారు. ప్రజలు బలహీన పడుతున్నారు. రాజకీయ నాయకులకు ఊడిగం చేసే దౌర్భాగ్యం పెరుగుతోంది. ఒక దేశంగా మనం ఎంత గర్వంగా తలెత్తుకుంటున్నామో, అదే స్థాయిలో అప్పుల భారంతో తల దించుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తున్నది. అందుకే ఖర్చులు తగ్గించుకోవడం అవసరమే. అది రాజకీయ నాయకలు నుంచి మొదలు కావాలి. మోడీ ఒక నిర్ణయం తీసుకుని పార్లమెంటులో చట్టం చేయాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు, పెన్షన్లు ఎత్తేయాలి. విదేశీ టూర్లు, విమాన ఖర్చులపై ఆంక్షలు విధించాలి. ఉచిత పథకాలను ఎత్తేయాలి. అప్పడే దేశం బాగుపడుతుంది. మోడీ కోరుకున్న ఖర్చుల తగ్గింపు ఆలోచన కార్యరూపం దాలుస్తుంది.

# ప్రజలను విభజించే సనాతన ధర్మాన్ని రద్దు చేయాలి



ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమంలో జరిగిన ఇటువంటి సంఘటన ఒక పొరపాటు అని, ఈ అసెంబ్లీలో ఇది మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని, తాము దానికి అనుమతించమని అన్నారు. తమిళనాడులోని అన్ని ప్రభుత్వ, ప్రజా కార్యక్రమాల్లో తమిళ్ తాయ్ వాళ్తు కు ఎప్పుడూ ప్రాధాన్యతనివ్వాలని పునరుద్ఘాటించారు. ఈ విషయంలో ఎక్కడా రాజీపడకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని, మన హక్కులు, సంప్రదాయాలను కాపాడుకోవడంలో మనమంతా చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ నిబంధనల మార్పు రాష్ట్ర ప్రజల్లో ఆగ్రహం, దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. ప్రోటోకాల్‌ను మార్చడానికి గవర్నర్ చేసిన ప్రయత్నాలను 2023లో అధికార డిఎంకె ప్రతిఘటించిన ఉదంతాన్ని కూడా ఆయన సభకు గుర్తు చేశారు.ప్రతిపక్ష పాత్రను వివరిస్తూ.. డిఎంకె వ్యవస్థాపకుడు సి.ఎన్.అన్నాదురైని స్మరించుకున్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వాన్ని నడిపించేందుకు ప్రతిపక్షం –వాహనానికి బ్రేకులు', –ఎద్దుకు పగ్గాలు' వంటిదని అభివర్ణించారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ.. కేవలం అధికార పక్షాన్ని ఎదుర్కోవడానికే కాకుండా, నిర్మాణాత్మకంగా పనిచేయాలని ప్రతిపక్షం ఉద్దేశిస్తోందని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలోనూ సుమారు అధికార పక్షంతో సమానమైన సంఖ్యలో సభ్యులు ఉన్నారని అన్నారు. అలాగే, అసెంబ్లీలో తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు. అలాగే మహిళా ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం పెరగడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.

తాను, ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్, స్పీకర్ జె.సి.డి. ప్రభాకర్ ముగ్గురమూ లయోలా కళాశాల పూర్వ విద్యార్థులేనని ఉదయనిధి పేర్కొన్నారు. రాజకీయంగా డీఎంకే ఇప్పటికీ 'సీనియర్ బ్యాచ్' గానే మిగిలిపోయిందని ఆయన చమత్కరించారు. ద్రావిడ పాలనా విధానమైన 'అందరికీ అన్నీ' అనే సూత్రం నిలబడేలా చూసేందుకు ప్రతిపక్షం ప్రభుత్వాన్ని నిశితంగా పర్యవేక్షిస్తుందని ఆయన అన్నారు. స్పీకర్ తటస్థంగా ఉండాలని, అసెంబ్లీలో ప్రజల ఆందోళనలకు మద్దతుగా ప్రతిపక్షాల గొంతుక వినిపించేలా చూడాలని అన్నారు. సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం కుదరదని, దాన్ని డెంగూ, మలేరియాల్లాగ నిర్మూలించవలసిందేనని 2023 సెప్టెంబర్‌లో ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## టీవీకే ఎమ్మెల్యేకు మద్రాస్ హైకోర్టు షాక్

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో శివగంగై జిల్లా తిరుప్పత్తూర్ నియోజకవర్గం నుంచి టీవీకే నేత శ్రీనివాస సేతుపతి విజయం సాధించారు.

ఇక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెరియకరుప్పన్‌పై కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో సేతుపతి గెలుపొందారు. డీఎంకే నేత పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పోలవగా.. శ్రీనివాస సేతుపతి 83,375 ఓట్లతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. అయితే ఈ ఫలితాలపై డీఎంకే నేత పెరియ కరుప్పన్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో పొరపాటు జరిగిందని తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు పక్రియలోనూ అవకతవకలు చోటుచేసుకున్నాయని, కాబట్టి తిరుప్పత్తూర్‌లో రీకౌంటింగ్ జరపాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అప్పటివరకు శ్రీనివాస సేతుపతి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పెరియకరుప్పన్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. విజయ్ విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో శ్రీనివాస సేతుపతి పాల్గొనవద్దని ఆర్డర్ వేసింది. మద్రాసు హైకోర్టు ఆదేశాలతో బలపరీక్షలో విజయ్‌కు ఒక ఓటు తగ్గినట్ల య్యింది. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో విజయ్‌కి కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ కలుపుకుని ప్రస్తుతం 120 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. అందులో ఇప్పుడు ఒక ఎమ్మెల్యే బలపరీక్షలో పాల్గొనే అవకాశం లేకపోవడంతో విజయ్ బలం 119కి తగ్గిపోయింది. అయితే విజయ్ బలపరీక్షలో నెగ్గేందుకు మాత్రం ఎలాంటి అవాంతరం లేదు. విజయ్ బలపరీక్షలో నెగ్గడానికి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు సరిపోతుంది. శ్రీనివాస సేతుపతికి బలపరీక్షలో ఓటువేసే అవకాశం లేకపోయియినా.. 119 ఓట్లతో విజయ్ బలపరీక్షలో నెగ్గనున్నారు. నేడు అసెంబ్లీలో బలపరీక్షకు విజయ్ సిద్దం అయ్యారు.

# పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి 9 మంది మృతి..

## డజన్ల మందికిపైగా గాయాలు

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడికి 9 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయాలపాలయ్యారని పోలీసులు తెలిపారు. ఈ ఘటన ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లోని లక్కీ మార్వత్ జిల్లాలో ఈ దాడి జరిగిందని స్థానిక పోలీస్ చీఫ్ అజ్మత్ ఉల్లా తెలిపారు. మృతుల్లో ఇద్దరు ట్రాఫిక్ పోలీసు అధికారులు కూడా ఉన్నారు. వారిలో ఒక మహిళా అధికారి కూడా ఉన్నారని ఉల్లా చెప్పారు. ఈ దాడి పోలీసు అధికారులే లక్ష్యంగా జరిగిందని ఆయన వెల్లడించారు. అయితే ఈ దాడి వెనుక తమ హస్తం లేదని తాలిబన్ ఉగ్రవాద సంస్థ స్పష్టం చేసింది.

పలు పేలుడు పదార్థాలు కలిగిన ఆటో రిక్షా ఒకటి నౌరంగ్ బజార్ ప్రాంతంలోని ఫట్టాక్ చౌక్ ప్రాంతంలోకి దూసుకొచ్చి, పేలిపోయింది. ఆటోలోని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రుల్ని స్థానిక సరాయ్ నౌరంగ్ పరిధిలోని ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం ఇతర ప్రాంతాల్లోని ఆస్పత్రులకు తరలించారు. ఈ దాడి వల్ల సమీపంలోని షాపులన్నీ ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో



మృతులకు ఆయన సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత సంస్థలన్నీ ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి కట్టుబడి ఉన్నాయి. దేశంలో శాంతి, అభివృద్ధికి ఉగ్రవాదులు ఆటంకం కలిగించడాన్ని అనుమతించబోమని పాక్ ప్రధాని ఒక ప్రకటనలో తెలిపారు. దర్యాప్తును త్వరగా పూర్తి చేసి, దోషులకు శిక్ష పడేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ప్రధాని 'అమృత్ కాల్'.. దేశానికి 'విష్ కాల్'గా మారింది

తమ పిల్లల్ని చదివించుకునేందుకు కొందరు తండ్రులు అప్పులు చేశారు. కొందరు తల్లులు తమ బంగారాన్ని అమ్ముకున్నారు. పరీక్ష కోసం లక్షలాది మంది చిన్నారులు రాత్రంతా మేల్కొని చదువుకున్నారు. దానికి ప్రతిఫలంగా వారికి లభించింది ప్రశ్నపత్రాల లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యారంగంలో వ్యవస్థీకృత అవినీతి అని రాహుల్ ఎక్స్‌పోస్టులో తీవ్రస్థాయిలో మోడీ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ఇది కేవలం వైఫల్యం మాత్రమే కాదు.. యువత భవిష్యత్తుకు వ్యతిరేకంగా జరిగిన నేరం. ప్రతిసారి పేపర్ మాఫియా తప్పించుకుంటుంది. నిజాయితీప రులైన విద్యార్థులు శిక్ష అనుభవిస్తున్నారు. ఇప్పుడు జరిగిన నీట్ రద్దుతో లక్షలాది మంది విద్యార్థులు మరోసారి అదే మానసిక ఒత్తిడి, ఆర్థిక భారం, అనిశ్చితిని భరించాల్సి వస్తుంది. ఒకరి తలరాత కష్టంతో కాకుండా డబ్బు, పలుకుబడితో నిర్ణయించబడితే ఇక చదువుకు అర్థం ఏముంటుంది? రాహుల్ ప్రశ్నించారు. ప్రధాని మోడీ పిలిచే అమృత్ కాల్.. దేశానికి విష్ కాల్‌గా మారింది అని రాహుల్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# రొయ్యల ఫీడ్ ధరల పెంపుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** రాష్ట్రంలోని ఆక్వా రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా రొయ్యల ఫీడ్ కంపెనీలు ఏకపక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరిగిన నేపథ్యంలో వనామీ ఫీడ్‌పై కిలోకు రూ.8, టైగర్ రొయ్యల ఫీడ్‌పై కిలోకు రూ.10 పెంచినట్లు సమాచారం అందిందన్నారు. ఇప్పటికే సాగు వ్యయాలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఈ ధరల పెంపు మరింత భారం మోపే పరిస్థితి తీసుకొచ్చిందని తెలిపారు. ఆ్వాూూణూ చట్టం ప్రకారం రైతు సంఘాలతో సంప్రదింపులు జరిపిన అనంతరమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఫీడ్ కంపెనీలు ఆ నిబంధనలను పాటించకుండా వ్యవహరించడం ఆందోళనకరమన్నారు. ఈ విషయంపై ఫిషరీస్ కమిషనర్ ఇప్పటికే ఫీడ్ తయారీ సంస్థలకు రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించినప్పటికీ, ధరల పెంపును అమలు చేయడం సమంజసం కాదన్నారు. రైతుల ఆందోళనలు, సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరల అమలును తక్షణమే నిలిపివేయాలని సంబంధిత ఫీడ్ తయారీ సంస్థలకు ఫిషరీస్ కమిషనర్ ద్వారా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఈ అంశంపై రైతు సంఘాలు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతో నేడు (బుధవారం) ఉదయం సమావేశం నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని లక్షలాది ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షానే నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమూనాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవలతో సమన్వయం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.



### చైనాకు ఇరాన్ చమురును అందించే సంస్థలపై అమెరికా కొత్త ఆంక్షలు

ఇరాన్ ప్రభుత్వానికి, సైన్యానికి ఆయుధాలు, అణు కార్యక్రమం లేదా ఈ ప్రాంతంలోని బినామీలకు నిధులు అందకుండా చేయడానికి ట్రంప్ ప్రభుత్వం ఆంక్షలను కొనసాగిస్తుందని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలు చేపట్టడానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరపరచడానికి ఇరాన్ వినియోగించే ఆర్థిక నెట్ వర్క్ లకు మద్దతు అందకుండా చేయడాన్ని కొనసాగిస్తుందని బెసెంట్ తెలిపారు. హాంగ్ కాంగ్ కి చెందిన హాంగ్ కాంగ్ బ్లూ ఓషన్ లిమిటెడ్, హాంగ్ కాంగ్ సాన్ము లిమిటెడ్, జియాండి ూఖ లిమిటెడ్, మాక్స్ హానర్ ఇంటర్నేషనల్ ట్రేడ్ కో లిమిటెడ్, దుబాయ్ కి చెందిన ఓషన్ అలియాంజ్ షిప్పింగ్ ూఖూజ, షార్జాకి చెందిన అటిక్ ఎనర్జీ ఖ్టీజు, దుబాయ్ కి చెందిన బ్లాంకా గూడ్స్ హోల్‌సేలర్ ూఖూజ, యూనివర్సల్ ఫార్చ్యూన్ ట్రేడింగ్ ూఖూజ, ఒమన్ కి చెందిన జీయస్ లాజిస్టిక్స్ గ్రూప్ లపై కొత్తగా ఆంక్షలు విధించనుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో సమావేశానికి కొన్ని రోజుల ముందు ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
బుధవారం, మే 13, 2026


# చిన్నారుల బంగారు భవితకు నవచేతన

- అభివృద్ధి ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించే వినూత్న చర్యలు
- ఏఐ ఆధారిత స్క్రీనింగ్‌తో చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: చిన్నారుల బంగారు భవితకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవచేతన కార్యక్రమం విజయవంతానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకున్నామని, పిల్లలు అన్ని విధాలా ఎదుగుదలలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం నగరంలోని కృష్ణలంక ప్రాంత భ్రమరాంబ పురం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్న నవచేత న కార్యక్రమం అమలుతీరును పరిశీలించారు. ప్రత్యేక యాప్‌లో సమాచారాన్ని పొందుపరుస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి మాట్లాడు తూ చిన్నారు ల్లో అభివృద్ధి ఆలస్యాలు (Developmental Delays), వైకల్యతను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి తక్షణ సహాయక సేవలు అందించేందుకు ప్రభుత్వం "ఈసీడీ నవచేతన" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని.. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత మొబైల్, డిజిటల్ టూల్స్ ద్వారా పిల్లల అభివృద్ధి స్థాయిని అంచనా వేయొచ్చన్నారు. చిన్నారుల శారీరక, మానసిక, భాషా, సామాజిక, స్వయం సహాయక నైపుణ్యాలను పరిశీలించి సమస్యలను ముందుగానే గుర్తించే చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల ప్రవర్తన, మాట, కదలికలు, సామాజిక నైపుణ్యా లను పరిశీలించి స్క్రీనింగ్ డేటాను నమోదు చేస్తున్నారని.. తల్లిదండ్రులకు అవగాహన కల్పి స్తూ అవసరమైన పిల్లలను వైద్య, ఇతర నిపుణుల వద్దకు రిఫర్ చేసి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ చిన్నారుల ప్రవర్తనలో మార్పులు, మాటల్లో ఆలస్యం లేదా ఇతర అభివృద్ధి సమస్యలు గమనించిన వెంటనే తల్లిదం డ్రుల సహకారం ద్వారా పిల్లలకు సమయానికి సరైన సేవలు అందించేలా చేయవచ్చని.. వారి బంగారు భవితకు బాటలు వేయొచ్చని పేర్కొన్నారు. సమస్యలను ప్రారంభ దశలో నే గుర్తించడం ద్వారా సరైన చికిత్స, థెరపీ, ప్రత్యేక శిక్షణ అందించవచ్చన్నారు. ప్రతి చిన్నారికి సమాన అవకాశాలు కల్పించి పాఠశాల సిద్ధతను పెంపొం దించడం, సమగ్ర అభివృద్ధిని సాధించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం పాల్గొన్నారు.

## పేదలకు అన్నసమారాధన చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు

..అన్నదాత సుఖీభవ..కొనియాడుతున్న అన్నార్తులు

**కళ్ళే లలిత వీధిలో 54నెలలు నుండి ప్రతి నెల అన్నసమారాధన**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ పాయకాపురంఎటువంటి లాభాపేక్ష లేకుండా పేద ప్రజలకు, అన్నార్తులకు ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్న స్వర్గీయ కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వర రావును పేదలు, అన్నార్తులు అన్నదాత సుఖీభవ అని కొనియాడుతున్నారు. స్థానిక సింగ్ నగర్ కళ్ళే లలిత వీధిలో గత 54నెలలు నుండి ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగానే మంగళవారం పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు,అన్నార్తులకు అన్నదానం నిర్వహించారు. సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ట్రస్ట్ డైరెక్టర్లు సేవలు ఎనలేనిదని అన్నారు.స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 54నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల వారికి బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మిముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్,చందన సురేష్,ప్రసాద్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## జగన్నాధపురంలో హనుమాన్ జయంతి వేడుకలు

**ఘనంగా అన్నప్రసాద వితరణ**

**పాల్గొన్న బండి రామకృష్ణ, లంకిశెట్టి బాలాజీ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

నగరంలోని జగన్నాధపురం వద్ద వేంచేసియున్న వరుణ్ ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.అన్నప్రసాద వితరణవేడుకల అనంతరం లంకిశెట్టి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి మరియు డి.సి.ఎం.ఎస్ (DCMS) చైర్మన్ బండి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వయంగా ఆయనే భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి, ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములయ్యారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ, మాజీ ఉప ప్రతిపక్ష నాయకురాలు లంకిశెట్టి వనజ, లంకిశెట్టి సాయిబాబు - లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరితో పాటుజనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు నాయకులు మాదిరెడ్డి అంజిబాబు, సాయిలంకిశెట్టి కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.భక్తుల రాకతో జగన్నాధపురం ప్రాంతం హనుమన్నామ స్మరణతో మారుమోగింది. లంకిశెట్టి కుటుంబం చేస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక సేవలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## బిల్లులు చెల్లించకుంటే ఆత్మహత్యలే శరణ్యం: ఆర్.డబ్ల్యూ.ఎస్ కాంట్రాక్టర్ల ఆందోళన



**విజయవాడ ధర్నా చౌక్‌లో నిరసన.. రూ. 1050 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్**




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ పెండింగ్ బిల్లుల విడుదల కోసం నవ్యాంధ్ర ఆర్.డబ్ల్యూ.ఎస్, జేజేఎం, కాంట్రాక్టర్లు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలను ప్రదర్శిస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి తమకు సుమారు రూ. 1050 కోట్ల మేర బిల్లులు రావాల్సి ఉందని అధికారులు రేపు మాపు అంటూ తాత్సారం చేస్తు న్నారని వారు మండిపడ్డారు. వివక్ష చూపుతున్నారు:ఈ సందర్భంగా కాంట్రా క్టర్లు మాట్లాడుతూ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు, పెద్ద కంపెనీలకు మాత్రమే బిల్లులు చెల్లిస్తూ తమ పట్ల వివక్ష చూపుతోందని ఆరోపిం చారు. మార్చి 31వ తేదీ నాటికి పెండింగ్ బిల్లులు ఇస్తామని చెప్పి మాట తప్పారని వాపోయారు. ఒకవైపు పాత బకాయిలు చెల్లించకుండానే, మరోవైపు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు తమపై ఒత్తిడి తీసుకువస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మా డిమాండ్లు ఇవే: పెండింగ్ బిల్లులను తక్షణమే ఎఫ్.ఐ.ఎఫ్.ఓ' విధానంలో చెల్లించాలి మార్చి 31వ తేదీ వరకు ఉన్న బకాయిలన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలి పెండింగ్ పనుల విషయంలో అధికారులు ఇస్తున్న ఒత్తిడిని ఆపాలి ఆత్మహత్యలే శరణ్యం:బిల్లుల చెల్లింపు విష యంలో ప్రభుత్వం తమకు చుక్కలు చూపిస్తోందని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమను తక్షణమే ఆదుకోవాలని వారు కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో మూకుమ్మడిగా ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప తమకు మరో మార్గం లేదని కాంట్రాక్టర్లు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.



# చెడు అలవాట్లకు దూరంగా ఉండటానికి క్రీడలు దోహదపడతాయి

అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి చెడు అలవాట్లకు దూరంగా ఉండడానికి క్రీడలు దోహదపడతాయని చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు అన్నారు.మోపిదేవి మండల పరిధిలోని పెదకళ్ళేపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి ఆహ్లాదకర వాతావరణంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు సోమవారం సాయంత్రంతో ముగిశా యి. క్రికెట్ పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ ఈశ్వరరావు హాజరయ్యారు. సోమవారం సాయంత్రం ఉత్కం ఠ భరి తంగా ఫైనల్ మ్యాచ్ జరిగింది. శ్రీ తుంగపల్లెమ్మ తల్లి జట్టుకు అలాగే పెదకళ్ళేపల్లి హోమ్ జట్టుకు హోరా హోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో శ్రీ తుంగపల్లెమ్మ తల్లి జట్టు విజయకేతనం ఎగురవేసింది.మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న శ్రీ తుంగపల్లెమ్మ తల్లి జట్టుకు ట్రోఫీతో పాటు 25 వేల నగదు బహుమతిని కెప్టెన్ బచ్చు ప్రశాంత్ ఆధ్వ ర్యంలోని జట్టు సభ్యులకు సిఐ ఈశ్వరరావు అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన పెదకళ్లేపల్లి హోమ్ జట్టుకు ట్రోఫీతో పాటు 15 వేల నగదు బహుమతిని కెప్టెన్ అనుముకొండ చిన్న ఆధ్వర్యం లోని జట్టు సభ్యులకు ఎస్సై పామర్తి గౌతమ్ కుమార్ అందజేశారు. మాజేరు జట్టు, వేకనూరు జట్టులు సంయుక్తంగా మూడవ స్థానంలో నిలవగా, రెండు జట్టులకు కలిపి పది వేల నగదును అందించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అనుముకొండ చిన్న, తోట హర్షలు కైవసం చేసుకున్నారు. తోట సంతోష్, అరజా రాములు బెస్ట్ బౌలర్లుగా గెలిచారు. అనుముకొండ గోపి, స్వామిలు బెస్ట్ బ్యాట్స్ మెన్ లుగా నిలిచారు.టోర్లమెంటులో మొదటి జట్టుకు అందించిన 25వేల నగదు బహుమతిని జనసేన పార్టీ సీనియర్ నేత గోళ్ళ శ్రీనివాసరావు, గ్రామానికి చెంది హైదరాబాదులో స్థిరపడిన సోమిశెట్టి ప్రసాద్ లు అందజేశారు. చోడగం రాధాకృష్ణ ( నాని ), దివి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరకనపల్లి నరేష్ లు సంయుక్తంగా 15 వేల నగదును ద్వితీయ బహుమతి కింద అందించారు. ప్రముఖులు తోట కృష్ణాంజనేయులు, అరజ నాగేశ్వరరావులు పదివేల నగదు బహుమతిని స్పాన్సర్ చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులు అందజేయడానికి మాజీ సర్పంచ్ అరజా వెంకట సుబ్బారావు 20వేల నగదును అందజేశారు. స్నేహ సొసైటీ నిర్వాహకులు గంధం పద్మజానాయుడు, గంధం వీరాంజనేయులు దంపతులు ఐదువేల నగదు అలాగే ఎంపీటీసీ సభ్యురాలు అరజా ఆశాదేవి 5 వేలు, నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపాటి దుర్గా నాగేశ్వరరావు ఐదువేల నగదును పోటీల నిర్వహణ నిమిత్తం అందజేశారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అరజా రాధిక, అరజా నరేంద్ర, పంచాయతీ పాలకవర్గ మాజీ సభ్యులు అనుమకొండ వాసు, గండు తాండవ కృష్ణ, కోళ్ల నరేష్ లతోపాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, గ్రామస్తులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## అత్యధిక సభ్యత్వాల నమోదు అభినందనీయం

**సాధకులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘన సన్మానం**



కోడూరు ప్రజాభూమి ప్రతినిధి అత్యధిక జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వాలు చేసిన సాధకులు అభినందనీయులు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మంగళవారం కోడూరులో అత్యధికంగా 1,501 జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వాలు నమోదు చేసిన పార్టీ సాధక్ బచ్చు వెంకటేష్, అత్యధికంగా 1,237 ఉద్యమి సభ్యత్వాలు నమోదు చేసిన జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు కోట రాంబాబులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్వయంగా వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి అత్యధిక ఉద్యమి సభ్యత్వాలు కీలకంగా గెలుస్తాయన్నారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అవనిగడ్డ నియోజకవర్గాన్ని జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వాల నమోదులో అత్యున్నత స్థానంలో నిలిపిన సాధకులను అభినందించారు.కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సిద్ధినేని అశోక్ నాయుడు, కాగిత రామారావు, జరుగు పోతురాజు, బచ్చు పూర్ణచంద్ర రావు, అప్పికట్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సులకు ఘన సన్మానం



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న నర్సులను స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సులందరికీ ఫౌండేషన్ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నిరంతర సేవలను కొనియా డారు. సేవే లక్ష్యం ఒక డాక్టర్ ప్రాణాన్ని కాపాడితే, ఆ ప్రాణాన్ని కంటికి రెప్పలా కాపాడు తూ రోగి పూర్తిస్థాయిలో కోలుకునేలా చేయడంలో నర్సుల పాత్ర ఎంతో కీలకమైనదని ప్రతినిధులు పేర్కొన్నారు. అహర్నిశలు శ్రమించే నర్సులు తెల్లని దుస్తులు ధరించిన దేవదూతలు అని, కరుణ, ఓర్పు మరియు అంకితభావానికి వారు మారుపేరు అని ఫౌండేషన్ ప్రశంసించింది.కృతజ్ఞతాభివందనం రోగి ప్రాణమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రతి నర్సుకూ స్ఫూర్తి ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ నీలపాల ఫణి కుమార్ గారితో పాటుకొడాలి మణి బాబుఐనాల సుధాకర్‌కె. స్వర్ణలతటి. మాణిక్యాలరావుగొర్రెపర్తి భాను పాల్గొన్నారునర్సుల సేవలను గుర్తించి, వారిని సన్మానించడం పట్ల ఆసుపత్రి సిబ్బంది మరియు రోగుల బంధువులు స్ఫూర్తి ఫౌండేషన్ వారిపై హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**మచిలీపట్నంలో రూ. 1.31 కోట్లతో 20 ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు**
**మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి చొరవతో నిధుల మంజూరు**
**రెండో విడతలో గెయిల్ ఇండియా సి.ఎస్.ఆర్ నిధులతో పనులు**
**మున్సిపల్ పార్కులో పనులను పరిశీలించిన టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం నగర ప్రజలు స్వచ్ఛమైన గాలిలో వ్యాయామం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరిల సహకారంతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో రూ. 1,31,60,000 అంచనా వ్యయంతో 20 ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం 45వ డివిజన్ సిడింబి అగ్రహారంలోని శ్రీ రాయపాటి శ్రీరాములు మెమోరియల్ మున్సిపల్ పార్కులో జరుగుతున్న పనులను టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఒక్కో జిమ్‌కు 6.58 లక్షల గొర్రెపాటి గోపీచంద్‌ఈ సందర్భంగా గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ, నగరవాసుల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.మొదటి విడత ఇప్పటికే నగరంలో 10 ఓపెన్ జిమ్‌లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం.రెండో విడత గెయిల్ (GAIL) ఇండియా వారి సి.ఎస్.ఆర్ (CSR) నిధులతో మరో 10 జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నాం.ఒక్కొక్క ఓపెన్ జిమ్ విలువ సుమారు రూ. 6.58 లక్షలని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు.శరీర దారుఢ్యానికి ఓపెన్ జిమ్ మేలు కమిషనర్ బాపిరాజునగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.వి.వి.ఎస్. బాపిరాజు మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో వ్యాయామం చేయడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. అన్ని వయసుల వారు ఈ జిమ్‌లను ఉపయోగించుకోవచ్చని, ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు ఇక్కడ వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.పాల్గొన్న ముఖ్యులు:ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుబియా నాయక్, ప్రముఖ ఇంజనీర్ ఆర్.వి.ఎస్. మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పొక్కునూరు గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో మగ పిల్లలకు ఫోక్సో చట్టం పై అవగాహన

ప్రజా భూమి నందిగామ :



చందర్లపాడు మండలం పోక్కునూరు గ్రామంలో పోక్సో యాక్ట్ 2012 అవగాహన కార్యక్రమం నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పోక్సో యాక్ట్ గురించి వివరిస్తూ పదేనిమీ సంవత్సరాలలోపు బాల బాలికలను పిల్లలుగా పరిగణిస్తారు ఈ చట్టం పిల్లలను లైంగిక దాడుల నుండి రక్షిస్తుంది నేరస్తులకు కఠిన శిక్ష విధిస్తుంది బాధ్యత పిల్లలకు న్యాయభద్రత అందిస్తుంది ఫోక్స్ యాక్ట్ లో నేరాలు లైంగిక వేధింపులు లైంగిక దాడి ఆస్లీల వీడియోలు ఈ చట్టంలో శిక్షలు రెండు సంవత్సరాలు నుండి జీవిత ఖైదీ వరకు మరియు లక్ష జరిమానా కూడా విధించవచ్చు కఠిన శిక్షలు ఉంటాయి. ఫిర్యాదు చేయడానికి దగ్గరలోని పోలీస్ స్టేషన్ కానీ 1098( చైల్డ్ హెల్ప్ లైన్ ) కి కాల్ చేయవచ్చు స్కూల్ టీచర్స్ కానీ పెద్దలకు కానీ చెప్పి పిల్లల భద్రత మన అందరి బాధ్యత అని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందిగామ సిడిపిఓ పి శ్రీలత ఐసీడీస్ దుర్గ రాణి అంగన్వాడి వర్కర్ శిరీష మరియు కిషోరి బాలురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 

బుధవారం 13, మే 2026

## ఉచితంగా ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్.




ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు.

ఏపీలో విద్యార్థుల కోసం ఉచిత ఆధార్ బయోమెట్రిక్ అప్డేడేట్ క్యాంపులను ప్రభుత్వం నిర్వహిస్తోంది. అంగన్వాడీ కేంద్రాలు, స్వర్ణ గ్రామాలు, వార్డుల్లో 12 నుంచి ఈ నెల 15 వరకు, తిరిగి 19 నుంచి 22వ తేదీల మధ్య ఈ ఆధార్ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. రాష్ట్రంలో సుమారు 11.99 లక్షల మంది విద్యార్థులు తమ ఆధార్ను అప్డేట్ చేసుకోవాల్సి ఉందని అధికారులు గుర్తించారు. విద్యార్థులు ఈ ఉచిత సేవలు వినియోగించుకోవాలి.

## 50 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌కు శ్రీకారం

–ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ఆరోగ్యకర వాతావరణం కోసం ఏలూరు నగరంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని 50 డివిజన్లలో 50 రోజుల పాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మంగళవారం 19వ డివిజన్ హనుమాన్ నగర్, ఎన్టీఆర్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి పనులను స్వయంగా పరిశీలించారు.డ్రైన్‌ల పూడికతీత, పిచ్చిమొక్కల తొలగింపు, సెప్టిక్ ట్యాంక్ డెలివరీ పైపులకు మస్కిటో నెట్‌లు అమర్చడం వంటి పనులు చేపడుతున్నామని తెలిపారు. వర్షాల సమయంలో నీరు నిల్వ కాకుండా, దోమల వ్యాప్తి నివారించడమే లక్ష్యమన్నారు. ప్రజలు కూడా డ్రైన్‌లపై ఏర్పాటు చేసిన రాళ్లను తొలగించేందుకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో నగర కమిషనర్ ఎ భాను ప్రతాప్, క్లస్టర్ ఇంచార్జ్ పైడి.వెంకటరావు,,పైడి పార్వతి వారితో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్‌పై కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి

విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం

ఎన్‌టీఏను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో పేపర్ లీకేజ్ ఘటన తీవ్ర ఆందోళన కలిగిం చిందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు డి. శివకుమార్ డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో నెలలుగా కష్టపడి సిద్ధమై పరీక్షలు రాస్తే, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో పేపర్ లీక్ కావడం దురదృష్టకరమన్నారు.పరీక్షల రద్దుతో విద్యార్థుల సమయం, శ్రమ వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా నీట్ పరీక్షల్లో లీకేజీలు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ఎన్‌టీఏ ఆధ్వర్యంలో పరీక్షల నిర్వ హణపై విశ్వాసం దెబ్బ తిందని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధంగా వ్యవహరి స్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్‌టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## రాజుపేట కాలనీలో ఘనంగా ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.



మండలంలోని రాజుపేట కాలనీలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పురోహితులు సతీష్ కుమార్ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఉదయం నుం చే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రధాన వీధులలో స్వామివారి ఊరేగింపు భక్తుల జై శ్రీరామ్ నినాదాల మధ్య వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవంచనియాలు తావు లేకుండా విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులువి, గ్రామ పెద్దలువి భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి పేరుతో వంచన ఆరోపణలతో వాడపల్లి దేవస్థాన తాత్కాలిక ఉద్యోగి విధుల నుండి తొలగింపు

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.



డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలోని శ్రీ వేంక టేశ్వర స్వామి వారి దేవస్థానంలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్న పి. భుజంగ రావుపై "పెళ్లి పేరుతో వంచన" ఆరోపణల నేపథ్యంలో దేవస్థాన అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. వార్తా పత్రికలలో వచ్చిన కథనాలు, అలాగే భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) చట్టంలోని 69, 115(2), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు కావడంతో, సంబంధిత ఉద్యోగిని విధుల నుండి తాత్కాలికంగా తొలగిస్తూ (కెప్ట్ అవుట్ ఆఫ్ డ్యూటీ) డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంబంధిత ఉద్యోగి పి. భుజంగరావు 7 రోజుల లోపు తన సంజాయిషీని కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఘట నపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించేందుకు దేవస్థానం పర్యవేక్షకులు పి.వి.ఎస్.ఎన్. శక్తిరాజు ను విచారణాధికారిగా నియమిస్తూ కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానం పరిపాలనలో పారదర్శకత, భక్తుల విశ్వాస పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దేవస్థాన వర్గాలు పేర్కొన్నాయి.

# పోలవరం జిల్లా అభివృద్ధికి సహకరించండి

కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలిసిన రంప ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి

ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం



పోలవరం జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ ను ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి కోరారు. రంప చోడవరం కలెక్టర్ దినేష్ కుమార్ ను ఆయన కార్యాలయంలో ఆమె మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె పలు కీలక విషయాలు కలెక్టర్ తో చర్చించారు. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా కుల ధృవీకరణ పత్రాలు అందేలా చేయాలని కోరారు. పూర్వపు జిల్లా పేరుతో కుల ధృవీకరణ పత్రాలు ఉండటంతో మరియు అన్ని గిరిజన తెగల విద్యార్థులు విద్యాభ్యాసం రీత్యా రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. మౌలిక సదుపాయాలు కల్పనలో అభివృద్ధికి సహాయ చర్యలు అందించాలని కోరారు. అలాగే అడ్డతీగల మండలం డొక్కపాలెం నుండి కోవెలపాలెం వరకూ 4.5 కిలోమీటర్ల మేర బీటీ రహదారి నిర్మాణం కొరకు రూ; 2.70/–లక్షలు దుచ్చర్తి కొత్తూరు నుండి బందమామిళ్ళు గ్రామం వరకు 13.10 కిలోమీటర్ల మేర రూ; 786/– లక్షలు రాజవొమ్మంగి మండలం అనంతగిరి నుండి రాజవొమ్మంగి వరకు 14 కిలోమీటర్ల మేర రూ; 840 /– లక్షలు మేరకు బీటీ రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు అందించారు. గతంలో కూడా చాలా చోట్ల రహదారులు నిర్మాణాలు అసంపూర్తిగా గుత్తేదారులు వదిలేశారని సంబంధిత అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ లేకుండా నిధులు విడుదల చేసారని ఆయా రహదారుల నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆమె వెంట కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు దోపిడీకి గురికాబడ్డారు

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం



ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు దోపిడీకి గురికాబడ్డారని ఇకనైనా మేలుకొని గిరిజన చట్టాలు గిరిజన హక్కులు కు సాధించుకొనుటకు ఏకం అవ్వాలని, గిరిజన సంఘం సీనియర్ నాయకులు సున్నం రాజులు అన్నారు. ఆదివాసిగిరిజన సంఘం ఆధ్వర్యంలో తోడం రాజు అధ్యక్షతన మంగళవారం చొక్కనపల్లి గ్రామంలో ఈ నెల24, 25, 26, రంపచోడవరంలో జరగబోయే ఆదివాసి గిరిజన రేలా ఉత్సవాలు ప్రచార సమావేశను నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం సీనియర్ నాయకులు సున్నం రాజులు మాట్లాడుతూ ఈ నెల24, 25,26, రంపచోడవరంలో జరగబోయే ఆదివాసి గిరిజన రేలా ఉత్సవాలు జరుగుతున్నవి ఆదివాసి గిరిజనుల సంప్రదాయాలు వారి వారి జీవనశైలిని గుర్తుచేసే విధంగా ఈ ఉత్సవాలు జరుగుతున్నాయని కావున ఈ ప్రాంతంలోని ఆదివాసి గిరిజనులు అంతా ఆ రేలా ఉత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సోయం చినబాబు, చిన్న మట్టపల్లి ఎంపిటిసి పూణెం ప్రదీప్ కుమార్, కారం సుందరయ్య, మొట్టుం గంగరాజు, స్థానిక నాయకులు గొందిదారయ్య, ఎక్స్ సర్పంచులు పులి ధర్మరాజు, పులి సీతమ్మ, సోడి బుబమా, ఆత్మకూరి కాంతారావు, పూసం రవి వర్మ,, పిసా కమిటీ, కారం రాజులు, వనం రామకృష్ణ, తొడం సీతారాములు, కెచ్చలభూపతి రెడ్డి, మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈగల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వేగవరంలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా




రాష్ట్ర ఉన్నత అధికారులు, ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, దెందులూరు మండలం వేగవరం గ్రామంలో ఉపాధి హామీ పనుల నిమిత్తం హాజరైన దాదాపు 300 మంది ప్రజలకు ఈగల్ డిపార్ట్మెంట్ ఏలూరు వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత మరియు విద్యార్థులు ఆసక్తి మరియు స్నేహితుల ప్రభావం ద్వారా ఎలా బానిసలుగా మారుతున్నారో తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గుర్తించే విధానం, మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన లక్షణాల గురించి అవగాహన కల్పించారు.పిల్లలను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడంలో తల్లిదండ్రుల పాత్ర మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా తెలియపరిచారు.మాదకద్రవ్యాలకు సంబంధించిన ఏవైనా సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ డిపార్ట్మెంట్ ఆర్ఎస్ఐ బి. ఉదయభాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్దేశించిన సమయంలోగా ఇండ్ల గణనను పూర్తిచేయాలి.

ఏలూరులో ఇంటింటికీ వెళ్లి ఇండ్ల గణనను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా



జిల్లాలో జనగణనలో భాగంగా చేపట్టిన ఇండ్ల గణనను ఈనెల 30వ తేదీలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సిబ్బందిని ఆదేశించారు. స్థానిక 39వ డివిజన్ లోని ఏటిగట్టు వద్ద నగరపాలక సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చేస్తున్న ఇండ్లగణనను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివరాలు అందిస్తున్న ప్రజలతో కలెక్టం మాట్లాడారు. గణన చేస్తున్న సిబ్బంది వివరాలను అడుగుతున్న తీరు, సిబ్బంది హెచ్ ఎల్ బి యాప్ లో వివరాలను నమోదు చేస్తున్న తీరుని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఇండ్లగణనను ఈనెల 30వ తేదీలోగా పూర్తిచేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, అందుకు అనుగుణంగా ఇండ్లగణనను వేగవంతం చేయాలన్నారు. గణన సిబ్బందికి రోజూ వారీ నిర్దేశించిన లక్ష్యాల మేర, ఏ రోజు లక్ష్యాన్ని అదేరోజు పూర్తి చేయాలన్నారు. ఇండ్లగణన చేసే సిబ్బంది ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, అవసరమైన మేరకే వివరాలను తెలుసుకుని యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, తహసీల్దార్ గాయత్రి, గణన సిబ్బంది ప్రభృతులు పాల్గొన్నారు.

## ఏలూరులో ఇంటర్, ఎస్సెస్సీ రెమెడీయల్ తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

రెమిడీయల్ తరగతులకు హాజరుకాని విద్యార్థులకు ఫోన్ చేసి వారి తల్లితండ్రులతో మాట్లాడిన కలెక్టర్.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.



జిల్లాలో ఎస్సెస్సీ, ఇంటర్మీడియేట్ పరీక్షలలో ఫెయిల్ ఐన విద్యార్థులకు ప్రత్యేకంగా రెమెడీయల్ తరగతులు నిర్వహించి ఉతీర్ణుల య్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కొత్తదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోను, 12 పంపుల సెంటర్ వద్ద గల గాంధీ నగర్ నగరపాలక సంస్థ హై స్కూల్ లో నిర్వహిస్తున్న రెమెడీయల్ తరగతులను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతులకు హాజరుకాని విద్యార్థులకు ఫోన్ చేసి వారి తల్లితండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. రెమెడీయల్ తరగతులకు విద్యార్థులు రాకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్, ఎస్సెస్సీ లో ఫెయిల్ ఐన విద్యార్థులకు ప్రత్యేకంగా రెమెడీ యల్ నిర్వహించి వారిని సప్లిమెంటరీ పరీక్షల లో ఉతీర్ణులు అయ్యేలా ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషి చేస్తున్నారని, తమ పిల్లలను రెమెడీయల్ క్లాసులకు తప్పనిసరిగా పంపించాలని తల్లితండ్రులను కలెక్టర్ ఫోన్ ద్వారా కోరారు. విద్యార్థులకు బోదిస్తున్న టెక్స్ట్ బుక్స్ పరిశీలించి, ఉపాధ్యాయులను బోధన తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 3488 మంది, రెండవ సంవత్సరం పరీక్షలలో 2768 మంది మొత్తం 6256 మం ది ఫెయిల్ అయ్యారని, అదేవిధంగా 10వ తరగతిలో 3654 మంది ఫెయిల్ అయ్యాం్నారు. ఏ ఏ సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యారో తెలుసుకుని, వారికి ఆ సబ్జెక్టులను పూర్తిగా అర్థమయ్యేలా రెమెడీయల్ తరగతులలో బోధన చేయాలన్నారు. ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 21వ తేదీ నుండి, 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 29వ తేదీ నుండి ప్రారంభమవుతాయన్నారు. రెమెడీయల్ తరగతులకు విద్యార్థులు అందరూ హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, హాజరుకాని విద్యార్థుల కు, వారి తల్లితండ్రులకు ఫోన్ చేసి తప్పనిస రిగా తరగతులకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ శాఖ ఆర్ఐఓ యోహాన్, ఒకేషనల్ విద్యా శాఖాధికారి టి. శేఖర్ బాబు, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ గాయత్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

# నియంతృప్త ధోరణిలో రొయ్యల మేత ధరలు పెంచితే సహించేది లేదు

- ధరలు పెంచిన ఫీడ్ కంపెనీ మేతలను కొనుగోలు చేయకుండా బహిష్కరిస్తాం
- జై భరత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



నియంత్రుప్త ధోరణిలో రొయ్యల కంపెనీల యాజమాన్యం మేత ధరలను ఇష్టానుసారంగా పెంచివేస్తే సహించేది లేదని, ఆ కంపెనీల మేతలనువినియోగించకుండా రైతులంతో సమైక్యంగా బహిష్కరిస్తామని జై భారత్ క్షీరారామ అక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంగళవారం ఏర్పాటు చేసిన ఆక్వారైతుల అత్యవసర సంఘ సమావేశంలో గాంధీ భగవాన్ రాజు మాట్లాడారు. రొయ్యల మేతధరలు పెంచుకుంటామని అప్పుడా, ప్రభుత్వానికి దరఖాస్తు చేసి వారి నుంచి అనుమతులు రాకుండానే దొడ్డిదారున కిలోకి రు.8 నుంచి 10 రూపాయలు వరకు రాత్రికి రాత్రి పెంచేయడం ఫీడ్ కంపెనీల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని గాంధీ భగవాన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. 13వ తేదీన జరిగేరాష్ట్రస్థాయి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. ఫీడ్ కంపెనీల వద్ద అవసరమైతే ధర్నాలు నిర్వహిస్తామని, పెంచిన ధరలు ఉపసంహరించే వరకు ఉద్యమాలు ఆపబోమని తెలిపారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు క్రాప్ హాలిడే నిర్ణయం కూడా తీసుకుంటామని గాంధీ భవన్ రాజు తెలిపారు. 13వ తేదీన పాలకొల్లు లో జరిగే రాష్ట్రస్థాయి సమావేశంలో ప్రతి ఆక్వా రైతుస్వచ్ఛందంగా వచ్చి పాల్గొని, సమైక్యంగా సమస్యలుపరిష్కరించడానికి, ముందుకు రావాలని గాంధీభగవాన్ రాజు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బోనం వెంకట నరసయ్య చినబాబు, చిలుకూరి బాలాజీ, బోనం వెంకట రంగయ్య నాయుడు, మేడిది జాన్ డేవిడ్ రజు, పలువురు సంఘ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రేలా ఉత్సవాలను జయప్రదం చేయండి

–మండల సిపిఎం



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

రంపచోడవరం లోగిరిజన సంఘం ఆధ్వర్యంలో జరగబోయే రేలా ఉత్సవాలను జయప్రదం చేయాలని గిరిజన సంఘం నాయకులు పాయం సీతారామయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని కొండాయి గూడెం గ్రామంలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ ఈ నెల రంపచోడవరం 24,25,26 తేదీలలో జరిగే రేలా ఉత్సవాలకు ప్రతి గిరిజనుడి రావాలని అన్నారు. ఆదివాసి గిరిజన సంప్రదాయం, సంస్కృతిలను కాపాడి భావి తరాలకు అందించడమే ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఆదివాసీ చట్టాలను కాపాడడానికి, అంతరించిపోతున్న గిరిజన ఆచారాలను పరిరక్షించే బాధ్యత అందరి మీద ఉందని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, పొద్దయ్య, రైతు సంఘం నాయకులు మేకల నాగేశ్వరావు, కర్నాటి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## మహిళల భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ఆగిరిపల్లి గ్రామంలో పోలీసు సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై జరిగే నేరాల నివారణ, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టం, నూతన క్రిమినల్ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలపై వేధింపులు, లైంగిక నేరాలపై చట్టపరమైన రక్షణలు, ఫిర్యాదు విధానం గురించి వివరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, ఏపీకే ఫైళ్లకు స్పందించవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో పోలీసు సహాయం కోసం డయల్ 112ను వినియోగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని చట్టాలు, భద్రతా చర్యలపై అవగాహన పొందారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్

- రాజమహేంద్రవరం రూరల్ మరియు నిడదవోలు నియోజకవర్గాల్లోని ఆంజనేయస్వామ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
- నిడదవోలు ప్రజల ఆశీస్సులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్న మంత్రి దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు/ రాజమహేంద్రవరం

ఆంజనేయ స్వామి ధైర్యానికి, అచంచలమైన భక్తికి మరియు నిస్వార్థ సేవకు ప్రతీక అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని బుర్రిలంక, కడియపులంక గ్రామాల్లో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాలను సందర్శించారు. అనంతరం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఖండవల్లి, ముక్కామల గ్రామాల్లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా కడియపులంక గ్రామంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. గత 2024 ఎన్నికల్లో తమ నాయకులు కందుల దుర్గేష్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే తులాభారం సమర్పిస్తానని మొక్కుకున్న జనసేన నాయకులు తోటసాని



దుర్గారావు కోరిక మేరకు నిలువెత్తు బెల్లంతో తులాభారం నిర్వహించి స్వామివారికి సమర్పించారు.

**భక్తులతో కలిసి జై హనుమాన్ నినాదాలు**

భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు మరియు కూటమి కార్యకర్తల మధ్య మంత్రి దుర్గేష్ 'జై హనుమాన్' అంటూ భక్తిపారవశ్యంతో



నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తన గెలుపు కోసం శ్రమించిన నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని" భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ బి రామకృష్ణ.



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలం చూచి రేవుల గూడెం సచివాలయంలో ఎస్ ఐ బి.రామకృష్ణ మాట్లాడుతూ రహదారి నియమాలు పాటిద్దాం ప్రాణాలు కాపాడుదాం సురక్షిత ప్రయాణం మనందరి బాధ్యత వేగం వద్దు ప్రాణం ముద్దు రహదారుల ప్రమాదాలు ప్రతి గంటకు రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. 70 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయి.ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, కారులో సీట్ బెల్ట్ తప్పనిసరిగా పాటించాలి ఇది 80 శాతం ప్రాణాలు కాపాడుతుంది.మద్యం సేవించి వాహనాలు నడపరాదు. చిన్నపిల్లలకి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రుల వాళ్ల పాలిట నేరస్తు లాగా మారవద్దని వారి జీవితం మీ చేతిలో ఉందని.అని ఈ మధ్యకాలంలో గంజాయి అలవాటు పడి యువకులు చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని వారిపై నిగా ఉంచామని తెలిపారు.

# వైద్య రంగంలో కీలకమైన పాత్ర నర్సులదే...

## సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు..

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని వైద్య రంగంలో కీలకమైన పాత్ర నర్సులదే మండలం కోతులగుట్ట సీ హెచ్ సీ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు అన్నారు.మంగళవారం నాడు కోతులగుట్ట సీ హెచ్ సీ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా వైద్య రంగంలోని నర్సు లకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఫ్లో రెన్స్ నైటీంగిల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఈమె సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం మే 12న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారని . వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకోవడం నిజంగా సంతోషమని తెలిపారు. ప్రతీ ఆసుపత్రి కి వచ్చే ప్రజల ఆరోగ్యరక్షణలో నర్సులు అందించే తోడ్పాటు వెల కట్టలేమని తెలిపారు. వారి సేవలకు మే 12న ప్రపంచ వ్యాప్తంగా ఈ అంతర్జాతీయ నర్సుల



దినోత్సవం జరుకోవడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీ హెచ్ సీ వైద్యులు డా. సీ తేజ, డా. ప్రజ్వల, హెడ్ నర్స్ బి బొజ్జి, రాజమణి, నరసమ్మ, అమరావతి, తులసి, తుష్టి జోగారావు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సత్యవాణి, జానీ, ప్రసాద్, దిలీప్, అంజిబాబు, కన్నమ్మ, సుమిత్ర, లక్ష్మి, భద్రమ్మ, అఖిల్, బాపిరాజు,భద్రకాళి పావని, తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం తాడిపూడి ఎస్సీ కాలనీ లో గల ఎంపీపీ స్కూల్ లోతట్టు ప్రాంతంగా మారడంతో వర్షాకాలంలో నీరు బయటకు పోయే మార్గం లేక పాఠశాలలోకి లోపలికి నీరు ప్రవేశించి విద్యార్థులు ఇబ్బందులు పడే వారు. అలాగే స్కూలు పైకప్పు పాడైపోయి పాఠశాల అంతా వర్షపు చినుకులతో విద్యార్థులు కూర్చుని చదువుకోవడానికి వీలులేని పరిస్థితి ఉండేది. ఈ విషయాన్ని తెలుసుకున్న సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) నియోజవర్గ శాసనసభ్యులు ముప్పడి వెంకటేశ్వర రావు కు సమస్యను వివరించి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల మరమ్మత్తులు పాఠశాల పై కప్పు, మరియు పాఠశాల ఆవరణ ఎత్తును పెంచేందుకు సుమారు 6 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సర్వశిక్షా అభియాన్ ఈఈ గురవయ్య పాఠశాలలను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొండబాబు, మరియు గ్రామస్తులు తదితరులు పాలొగొన్నారు తాళ్లపూడి మండలం తాడిపూడి ఎస్సీ కాలనీలో గల ఎంపీపీ స్కూల్ లోతట్టు ప్రాంతంగా మారడంతో వర్షాకాలంలో నీరు బయటకు పోయే మార్గం లేక పాఠశాలలోకి లోపలికి నీరు ప్రవేశించి విద్యార్థులు ఇబ్బందులు పడే వారు అలాగే స్కూలు పైకప్పు పాడైపోయి పాఠశాల అంతా వర్షపు చినుకులతో విద్యార్థులు కూర్చుని చదువుకోవడానికి వీలులేని పరిస్థితి ఉండేది ఈ విషయాన్ని తెలుసుకున్న సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు



(కొండబాబు) నియోజవర్గ శాసనసభ్యులు ముప్పడి వెంకటేశ్వర కు సమస్యను వివరించి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల మరమ్మత్తులు పాఠశాల పై కప్పు, మరియు పాఠశాల ఆవరణ ఎత్తును పెంచేందుకు సుమారు 6 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సర్వశిక్షా అభియాన్ ఈఈ గురవయ్య పాఠశాలను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొండబాబు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక

గన్నవరం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి ఆలయం, పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి విశేష అభిషేక పూజలతో పాటు పంచకుండాత్మక హనుమత్ కవచ హవనం, ప్రత్యేక యజ్ఞాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందుకూరి స్వర్ణ, వల్లభనేని సత్యనారాయణ, రమణమ్మ, గర్నెటీ రమేశ్, జయప్రద, ములిశెట్టి శ్రీను, బొల్లా నాగేష్, సరిత సత్యరాజు, తలగని రవికుమార్, జ్యోష్ణ, కరి సీతామహాలక్ష్మి, నలజాల భాస్కర్, రాధ, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో బినామీల ఆగడాలు అరికట్టాలి

-ఆదివాసీ సంక్షేమ పరిషత్..



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

గంగవరంలోఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ చట్టాలను నీరుగారుస్తూ, గిరిజనయేతరులకు కొమ్ము కాస్తున్న బినామీ వ్యవస్థపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గంగవరంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 1/70 చట్టం అమలులో ఉన్నా కొంతమంది ఆదివాసీలు బినామీలుగా మారి ఆదివాసీ భూములను నాన్ ట్రైబల్స్ వశం చేయడం దారుణమన్నారు. ఇది మన కంటిని మనమే పొడుచుకోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన కీలక హెచ్చరికలు చేశారు.శిక్షలు తప్పవు బినామీ లావాదేవీల (నిషేధ) సవరణ చట్టం-2016 ప్రకారం, బినామీలుగా ఉండటం తీవ్రమైన నేరమని, దీనివల్ల 7 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఏజెన్సీలో పెరుగుతున్న అక్రమ కట్టడాలు, భూ ఆక్రమణలపై ఇప్పటికే గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం (పిఐఎల్ 107/2026) దాఖలు చేశామని వెల్లడించారు. న్యాయం పోరాటం కొనసాగిస్తాం అని తెలియజేశారు.కబ్జాల తొలగింపు ఏజెన్సీలో ప్రధాన మండల కేంద్రలన్ని నాన్ ట్రైబల్స్ వ్యాపార సముదాయాలు మారిపోయాయి ప్రభుత్వ పోరంబోకు భూములు సైతం కబ్జాకు గురవుతున్నాయని, హైకోర్టు ఆదేశాలతో వీటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఆదివాసీలు ఇప్పటికైనా బినామీలుగా మారడం మానుకొని, ఏజెన్సీ హక్కుల రక్షణకు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, పరదా శివ రామక్రిష్ణ దొర, కోటం రాజన్న దొర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ పై ప్రభుత్వ కక్ష

- ఎం ఈ ఓ కు వినతి పత్రం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రవేట్ స్కూల్స్ ప్రమేయం లేకుండానే ఆయా స్కూల్స్ లో చదువు చున్న విద్యార్థులను డ్రాప్ బాక్స్ లో పెట్టి ఆపై వారికీ నేరుగా ప్రభుత్వ బడుల్లో ప్రవేశం కల్పించడం సరైన విధానం కాదని దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తాళ్లపూడి ప్రవేట్ స్కూల్స్ యాజమాన్యం సభ్యులు తాళ్లపూడి ఎం ఈ ఓ కు వినతి పత్రం అందచేశారు. దీనిపై ఎం ఈ ఓ 1 బాలమణి, ఎం ఈ ఓ 2 నెహ్రూజీ సానుకులంగా స్పందించి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.

# తేటగుంటలో అట్టహాసంగా యనమల రామకృష్ణుడు జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-తుని

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు జన్మదిన వేడుకలు తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయ ప్రముఖులు, తుని నియోజకవర్గ వర్తక వాణిజ్య రంగాల వారు మరియు కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చారు. కార్యకర్తలు, అభిమానుల సందడితో క్యాంప్ కార్యాలయం జనసంద్రంగా మారింది.తొలుత మాజీ హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో యనమల కేక్ కట్ చేశారు.

అనంతరం తన కుమార్తెలకు కేక్ తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్యే పేరాబత్తుల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ ఎన్ వర్మ, రాజా అశోక్ బాబు సహా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు యనమలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

మరోవైపు, తుని నియోజకవర్గవ్యాప్తంగా గ్రామగ్రామాన యనమల జన్మదిన వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. కూటమి శ్రేణులు కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు అన్నదానం, వస్త్రదానం వంటి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి తమ ప్రియతమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.



# మైనార్టీల సంక్షేమం అభివృద్ధియే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి ఫరూక్.
- మంత్రి నిమ్మలకు ఫరూక్, షరీఫ్ ల ప్రశంసల జల్లు.
- రూ.4.52 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.
- భారీగా కూటమి శ్రేణుల మోటార్ సైకిళ్ల ర్యాలీ.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ వర్గాల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ ఫరూక్ తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో రూ 2.59 కోట్లుతో బ్రిడ్జిలు, రోడ్డు పనులకు రాష్ట్ర మంత్రులు మహమ్మద్ ఫరూక్, నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎంఏ షరీఫ్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. పాలకొల్లు పట్టణ 27వ వార్డులో రూ 1.93 కోట్లతో కమ్యూనిటీ భవన ముస్లిం షాది ఖానా భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తంగా రూ 4.52 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిన్నూరు గ్రామం నుంచి పాలకొల్లు లోని ముస్లిం షాది ఖానా వరకు కూటమి పార్టీ శ్రేణులతో కలిసి మంత్రులు ఫరూక్, నిమ్మల, షరీఫ్ లు మోటార్ సైకిల్ నడుపుతూ భారీ ర్యాలీగా వచ్చారు. ఈ ఈ కార్యక్రమాలతో పార్టీ శ్రేణుల్లో సందడి, నూతన ఉత్సాహం చోటు చేసుకుంది. షాదీ ఖానా వద్ద జరిగిన బహిరంగ సభకు మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. ఫరూక్, షరీఫ్ లను గజమాలవేసి శాలువా కప్పి మంత్రి నిమ్మల ఘనంగా సన్మానించారు. సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మన ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతిని కేవలం హామీలతో కాదు, స్పష్టమైన కార్యాచరణతో ముందుకు తీసుకువెళ్తుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 3766 కోట్లు మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేయడం ద్వారా మా చిత్తశుద్ధిని నిరూపించామన్నారు. మైనార్టీ వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు లు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు అమలు జరిపారు అన్నారు. మంత్రి నిమ్మల గురించి ప్రస్తావిస్తూ ఓ బ్రాండ్ వంటి వారిని, ఏ కార్యక్రమం తలపెట్టిన వినూత్నంగా ఉంటుందని స్మశానంలో సైతం మంచం వేసుకొని పడుకుంటారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలకు వచ్చినప్పుడు మంత్రి నిమ్మల ప్రజలతో కలిసిన తీరు, మాట్లాడిన విధానాన్ని వివరిస్తూ పూర్తి పరిజ్ఞానం గల పొలిటిషన్ గా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారులు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ 1983 వరకు హైదరాబాద్ పాతబస్తీలో మత ఘర్షణలు ఉండేవని, ఆ తర్వాత ఆవిర్భవించిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో



మత ఘర్షణ లేకుండా ఎన్టీఆర్, చంద్రబాబులు కాపాడారన్నారు. మైనార్టీ వర్గీయులకు మేలు జరిగిందంటే టిడిపి ప్రభుత్వంలో మాత్రమేనన్నారు. తొలిగా 1985లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందన్నారు. మైనార్టీలకు ఎటువంటి మేలు చేయక పోగా దగా మోసం చేసింది మాత్రం వైసిపి ప్రభుత్వం లోనే అన్నారు. మైనార్టీ వర్గీల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించుకొచ్చారు. మంత్రి రామానాయుడు గురించి మాట్లాడుతూ మీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండడం నియోజకవర్గ ప్రజలకే కాదు రాష్ట్ర ప్రజలకు అదృష్టం అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై కష్టాలు, అవసరాలు తెలుసుకునే నిమ్మల రాజకీయాల్లో రాణించడం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఇటీవల యువనేత,మంత్రి నారా లోకేష్ సారధ్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రిగా, శాసనసభ్యునిగా, అన్ని విషయాల్లో నిమ్మలదే ఎప్పటికీ మొదటి స్థానం అని, ఆయన స్థానం కోసం పోటి పడకుండా రెండు నుంచి పోటీ పడాలని చెప్పారని గుర్తు చేశారు. నిమ్మల ఏ పనైనా అంకితభావంతో పూర్తి చేస్తారని, ఆయన ప్రజలు కార్యకర్తల మనసుల్లో నిలిచిపోతారన్నారు. పాలకొల్లులో వైసీపీకి అభ్యర్థి దొరకడమే కష్టమని, మరో 30 ఏళ్ల వరకు నిమ్మలదే స్థానమని షరీఫ్ తెలిపారు.

రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 6090 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించడం ద్వారా మైనార్టీల అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నామని అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీ వర్గాలకు సరైన సంక్షేమం, అభివృద్ధి జరగలేదని విమర్శించిన మంత్రి, ఆ సమయంలో జరిగిన ఘటనలు ముస్లిం వర్గీయులు ఇంకా మర్చిపోలేదన్నారు. మూడు రాజధానుల బిల్లు సమయంలో శాసన మండలిలో స్పీకర్ షరీఫ్ పై వైసీపీ సభ్యులు మూకమ్మడిగా దాడి చేయడం, ఓ మంత్రి గుండెలపై గుద్ది కులాన్ని సైతం దూషించి అరాచకం సృష్టించిన సంఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని గుర్తుచేశారు. ప్రస్తుతం ఇమామ్‌లకు నెలకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు చొప్పున 10 వేల మందికి రూ. 90 కోట్ల గౌరవ వేతనాలు అందిస్తున్నామని చెప్పారు. హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున 72 మందికి రూ. 72 లక్షలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.వక్ఫ్ బోర్డు, మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్‌లు, సభ్యులను నియమించడం ద్వారా మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించామని మంత్రి వివరించారు.విద్యా రంగంలో కూడా మైనార్టీలకు ప్రోత్సాహం అందిస్తూ ఇటీవల జరిగిన డిఏ స్సీ లో 1650 మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని తెలిపారు. అలాగే సెడం ద్వారా 2800 మందికి టెట్ కోచింగ్ అందించామని చెప్పారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా 4.38 లక్షల మందికి రూ. 3,511 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందిస్తుండగా, తల్లికి వందనం పథకం ద్వారా 92 వేల మందికి రూ. 127 కోట్లకు పైగా లబ్ధి చేకూర్చుతున్నామని వెల్లడించారు.ఇక 19,215 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద రూ. 263.95 కోట్లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాడు టిడిపి ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన ముస్లిం షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తిచేసేలా మంత్రి రామానాయుడు ప్రత్యేక నిధులు తీసుకురావడం అభినందనీయమన్నారు.

ఈ ఒక్కటే కాదు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు అహర్నిశలు అభివృద్ధి కోసం తపిస్తూ కోట్లాది రూపాయలు నిధులు తీసుకువచ్చేలా కష్టపడుతున్నారని, ఆయన పడే కష్టాన్ని వెలకట్టలేమని దేవుడిచ్చిన ఓపి క ఒక వరం వంటిదన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ది, నరసాపురం పార్ల మెంట్ టిడిపి మైనార్టీ విభాగ అధ్యక్షులు మహమ్మద్ జానీ, పట్టణ టిడిపి మైనార్టీ అధ్యక్షుడు షేక్ సిలార్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,మామిడి శెట్టి పెద్దిరాజు, ఎర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, బొప్పన హరి కిషోర్, ఇంటి శ్రీ రాముడు,రీయా, పీతల శ్రీనివాస్, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 13 మే 2026


## నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### -విద్యార్థి సంఘాల ధర్నా




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణ జూనియర్ కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, ఎన్.ఎస్.యూ.ఐ. జిల్లా ఉపాధ్యక్షులు భరత్ చంద్ర మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాల ప్రారంభం నుంచి ఒకే ఒక ఎంపీసీ గ్రూప్ పెట్టి ఈ గ్రూపులో తల్లిదండ్రులకు ఆకర్షణమైన పేర్లు పెట్టి ఒక్కొక్కదానికి ఒక్క ఫీజు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. జేఈఈ మెయిన్స్ రూ.45000, జెడ్ ఎఫ్ టి బి రూ.52,000, కోర్స్ పార్క్ రూ.65000 వంతున నిర్ణయించి తల్లిదండ్రుల దగ్గర నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, దీనికి తోడు ఇక్కడే పాఠ్య పుస్తకాలు, స్టడీ మెటీరియల్ తీసుకోవాలని నిబంధన పెట్టి రూ. 8000 నుంచి రూ.11,000 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రకంగా ఫీజులు వసూలు చేస్తూ కనీసం విద్యార్థులకు క్రీడా మైదానం, పిఈటి, సైకిల్ స్టాండ్ వంటివి విద్యార్థుల సంఖ్యకు సరిపడే మరుగుదొడ్లు కూడా లేవని పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్న నారాయణ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ కళాశాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా విద్య అధికారి కార్యాలయం ముందు అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు బద్రీ, నాగేంద్ర, శివ, అనుదీప్, చంద్ర, నయీమ్, వెంకీ, నాజీర్, కార్తీక్, లక్ష్మీపతి, పవన్, వినీత్, మహేష్, ధనుష్, తేజ, వలి, యశ్వంత్, అరవింద్, వరుణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ లో పరిశుభ్రతను కాపాడాలి

- సీసీ కెమెరాలు ఏర్పాటు
- నిరంతర పర్యవేక్షణకు సెక్యూరిటీ సిబ్బంది
- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని మార్కెట్ లో పరిశుభ్రతను కాపాడేందుకు వ్యాపారులు, కొనుగోలుదారులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ ను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా నియమితులైన సెక్యూరిటీ గార్డులకు పలు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, మార్కెట్ సముదాయంలో రైతులు, వ్యాపారులు, వినియోగదారులు సురక్షిత వాతావరణంలో వ్యాపార కార్యకలాపాలను కొనసాగించేందుకు నలుగురు సెక్యూరిటీ గార్డులను నియమించడం జరిగిందన్నారు. మార్కెట్ పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాల నివారణకు, రాత్రి వేళల్లో భద్రతకు సెక్యూరిటీ గార్డులు ఎంతో దోహదపడతారన్నారు. దీనికి తోడు మార్కెట్ లో నిరంతర పర్యవేక్షణకు 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిసి కెమెరాల ద్వారా మార్కెట్ కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. మార్కెట్ లో పరిశుభ్రత పాటించి వ్యాపారులు, వినియోగదారులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. పరిశుభ్రతకు భంగం కలిగిస్తే వారిపై మున్సిపల్ చట్టం మేరకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పరిశుభ్రతకు మున్సిపాలిటీ తీసుకుంటున్న చర్యలకు వ్యాపారులు, వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## అక్రమాలపై లోకాయుక్త దృష్టి

### -అభివృద్ధి పనులు, పదోన్నతులు, ఉద్యోగాల భర్తీపై సమగ్ర విచారణ

### -ప్రతి రికార్డును పరిశీలించి నివేదిక సమర్పిస్తాం

### -రీజినల్ డైరెక్టర్ నాగరాజు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘంలో జరిగిన అభివృద్ధి పనులు, ఉద్యోగుల పదోన్నతులు, ఆప్కాస్ విధానంలో నియామకాలు తదితర అంశాలపై వచ్చిన ఆరోపణలు లోకాయుక్త దృష్టికి చేరాయి. ఈ వ్యవహారంపై అనంతపురానికి చెందిన న్యాయవాది గోవిందరాజులు లోకాయుక్త న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో కేసు ప్రాధాన్యత సంతరించుకుంది. ఫిర్యాదును పరిశీలించిన లోకాయుక్త న్యాయస్థానం, మున్సిపల్ పరిపాలనలో జరిగిన వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని మున్సిపల్ శాఖ రీజినల్ డైరెక్టర్ నాగరాజును ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంగళవారం నాగరాజు హిందూపురం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని పలు విభాగాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా అభివృద్ధి పనుల అంచనాలు, టెండర్ ప్రక్రియలు, బిల్లుల చెల్లింపులు, ఉద్యోగుల పదోన్నతుల విధానం, ఆప్కాస్ ద్వారా జరిగిన నియామకాల నిబంధనలు తదితర అంశాలపై అధికారులు సిద్ధం చేసిన ఫైళ్లను ఆయన పరిశీలించినట్లు సమాచారం. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై వివరాలు సేకరించారు. అలాగే, వివిధ శాఖల అధికారులను పిలిపించి సంబంధిత రికార్డులపై స్పష్టత తీసుకున్నట్లు తెలిసింది. లోకాయుక్త ఆదేశాల నేపథ్యంలో ప్రతి అంశాన్ని నిష్పక్షపాతంగా పరిశీలిస్తున్నామని, అవసరమైతే మరిన్ని పత్రాలను కూడా సేకరిస్తామని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ,లోకాయుక్త న్యాయస్థానం ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని ప్రతి రికార్డును సమగ్రంగా పరిశీలిస్తున్నాం. సంబంధిత అంశాలపై పూర్తి స్థాయి నివేదికను సిద్ధం చేసి త్వరలో లోకాయుక్తకు అందజేస్తామని తెలిపారు. హిందూపురం మున్సిపాలిటీలో జరిగిన వ్యవహారాలపై లోకాయుక్త స్థాయిలో విచారణ ప్రారంభం కావడం స్థానిక రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇక నివేదికలో ఎలాంటి అంశాలు వెలుగులోకి వస్తాయన్నదానిపై ఆసక్తి నెలకొంది.

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు పారదర్శక విధానం

### - : డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్)





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బి సి) రిజర్వేషన్లను శాస్త్రీయంగా చట్టబద్ధంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ కట్టుబడి ఉందని డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్) పేర్కొన్నారు. అనంతపురము జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లపై అధ్యయనం మరియు వినతుల స్వీకరణపై సిపిఓ, డిపిఓ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో బి.సి.ల రిజర్వేషన్ల పై అధ్యయనం కొరకు ఏర్పాటు చేయబడిన డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బి సి) కేటాయించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడం కోసం జిల్లాల పర్యటన చేపట్టామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ పర్యటిస్తూ వినతులను స్వీకరించడం జరుగుతోందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే ఈ కమిషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న జనాభా గణాంకాలు, గత ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం, ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నట్లు వెల్లడించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనాభా లెక్కలు స్పష్టంగా ఉన్నప్పటికీ, వెనుకబడిన తరగతుల విషయంలో క్షేత్రస్థాయి గణాంకాలు, వారి సామాజిక స్థితిగతులపై స్పష్టత అవసరమన్నారు. అధికారుల నుంచి అందుకున్న నివేదికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. రిజర్వేషన్ల ప్రక్రియలో ప్రజల, బీసీ సంఘాల, వివిధ రాజకీయ పక్షాల అభిప్రాయాలు అత్యంత కీలకమన్నారు. వివిధ జిల్లాల్లో బహిరంగ విచారణ ద్వారా అభ్యర్థనలు, సూచనలను నేరుగా స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, గణాంకాలు, వెనుకబాటుతనం ఆధారంగానే నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 7,62,462 గృహాలు ఉండగా, అందులో 99.47 శాతం యుఎఫ్ఎస్ (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) సర్వే పూర్తయిందని జిఎస్డబ్ల్యుఎస్ అధికారి తెలిపారు. ఈ సర్వే సంక్షేమ పథకాల కోసం ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుతం దీని ద్వారా వెనుకబడిన తరగతుల జనాభా మరియు వారి సామాజిక-ఆర్థిక స్థితిగతుల డేటాను కూడా సేకరిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు రెండు మూడు రోజుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి డేటా వివరాలను అందజేయాలన్నారు. ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితా తయారీకి వీలుగా, సచివాలయాల పరిధిలోని వార్డులను ఎలక్టోరల్ వార్డులతో మ్యాపింగ్ చేసే ప్రక్రియ కొనసాగుతోందని, ఈ మ్యాపింగ్ యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని మున్సిపల్ కమిషనర్లను కమిషన్ ఆదేశించింది. గత స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల వివరాలను మరియు ప్రస్తుత రిజర్వేషన్ల అమలును కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన రిపోర్టును వివరించారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధుల నుంచి డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ వినతి పత్రాలను స్వీకరించారు. తదనంతరం డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ కి శాలువా కప్పి నంది విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిపిఓ నాగరాజునాయుడు, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ నాసరరెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు కేంద్రంగా రెండు కీలక రైల్వే సేవలను ఘనంగా ప్రారంభించిన ఎంపీ అంబికా

- అనంతపురం జిల్లా రైల్వే అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం -ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ప్రారంభమైన గుంతకల్లు
- మార్కాపూర్ రోడ్ పాసింజర్ రైలు తిరుమల ఎక్స్‌ప్రెస్ విస్తరణ సేవలు
- అనంతపురం జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన కేంద్ర రైల్వే శాఖకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు
- ఈ రైల్వే సేవల సాధనలో సహకరించిన నంద్యాల ఎంపీ శ్రీమతి బైరెడ్డి శబరికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రెండు కీలక రైల్వే సేవలకు మంగళవారం గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఘనంగా శ్రీకారం చుట్టబడింది. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషి ఫలితంగా మంజూరైన గుంతకల్లు -- మార్కాపూర్ రోడ్ నూతన రోజువారీ పాసింజర్ రైలు (నెం. 57407/57408) తిరుమల ఎక్స్‌ప్రెస్ (18521/18522) సేవల విస్తరణను ఎంపీ అంబిక జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గుంతకల్లు రైల్వే స్టేషన్ ప్రాంగణం ప్రజల సందడితో కళకళలాడింది. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అనంతపురం జిల్లా ప్రజల ప్రయాణ సౌకర్యాల మెరుగుదల కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని తెలిపారు. గుంతకల్లు -- మార్కాపూర్ రోడ్ రైలు సేవ సాధారణ ప్రజలకు, ముఖ్యంగా నంద్యాల, మార్కాపూర్ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే తిరుమల ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు వరకు విస్తరణతో ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ఈ సేవల మంజూరుకు సహకరించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ కి, కేంద్ర సహాయ మంత్రి సోమన్నకి, రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ కి ఎంపీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రయాణికులందరూ ఈ నూతన రైలు సేవలను వినియోగించుకొని సౌకర్యవంతమైన ప్రయాణాన్ని పొందాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం శివ ప్రసాద్, సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డీఓఎం ఎం. శ్రావణ్, సీనియర్ డీఎస్‌టీఈ చంద్రశేఖర్, లేబర్ అండ్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వెంకట శివుడు, కూటమి నాయకులు నారాయణ స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హిమబిందు, బీజేపీ నాయకులు రామాంజనేయులు, శ్రీమతి విజయలక్ష్మి, సిపిఐ జిల్లా నాయకులు జగదీష్, ఆరెకటిక ఛైర్మన్ హరికృష్ణ, జిల్లా హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, ముష్టి భాస్కర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జి జగదీష్, జనసేన నాయకులు మణికంఠ, పూల రమణ, డీఆర్‌సీ మెంబర్ శివప్రసాద్, యాదవ డైరెక్టర్ మస్తాన్, హ్యూమన్ రైట్స్ నాయకులు అఖిల్ నాయుడు, శ్రీనాథ్ గౌడ్, పవన్, హరి, టిడిపి నాయకులు నౌషద్ ఆలీ, మూల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

### -స్వచ్ఛ సర్వేక్షన్ లో ర్యాంకులే లక్ష్యంగా ముందుకు వెళ్తాం -పురపాలక శాఖ రీజనల్ డైరెక్టర్ నాగరాజు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పైన ప్రత్యేక దృష్టి సారించినట్లు పురపాలక శాఖ రీజనల్ డైరెక్టర్ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం హిందూపురం పురపాలక సంఘాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న పనులు, వ్యర్థ నీటిని శుభ్రం చేయడం కోసం ఏర్పాటు చేస్తున్న ఎస్టిపి పనులు ఎక్కడి వరకు వచ్చాయి, ఇతర పనుల పైన కమిషనర్ మల్లికార్జునతో ఆయన ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణపై తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా కమిషనర్ తో చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తన రీజనల్ పరిధిలో ఉన్న అన్ని పురపాలక సంఘాల్లోనూ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ప్రజా సౌకర్యాలు నిమిత్తం పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎక్కడైనా పురపాలక సంఘాల్లో తక్కువ సంఖ్యలో ఉన్న కార్మికులను పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా పురపాలక సంఘాల కమిషనర్లకు తెలిపినట్లు వివరించారు. కార్మికులు మృతి చెందిన స్థానాల్లో, విశ్రాంతి పొందిన కార్మికుల స్థానాల్లో ఆయా జిల్లా కలెక్టర్ ల అనుమతితో ఆప్కాస్ విధానంలో కార్మికులను భర్తీ చేయాలని కమిషనర్లకు సూచించామన్నారు. అదేవిధంగా పురపాలక సంఘాలు అభివృద్ధిలో పయనించాలంటే పట్టణ పరిధిలో ఉన్న ప్రజలందరూ వారు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించాలన్నారు. అప్పుడే పట్టణ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.పి.వి.వ్యాక్సిన్ ను ప్రోత్సహించాలి

### -తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలి

### -పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిరణ్మయి రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల అవగాహన పెంచుకోవడంతో పాటు ప్రోత్సహించాలని హిందూపురం పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారి కిరణ్మయిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ, ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన హెచ్.పి.వి. వాక్సిన్ ను ప్రధానమంత్రి జాతీయ కార్యక్రమంగా ప్రారంభించడం జరిగిందన్నారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిరోధించే ఉచిత హెచ్.పి.వి. టీకాను ప్రజలందరూ తమ 14ఏళ్ళ పైబడి15 సంవత్సరాల లోపు బాలికలకు తప్పనిసరిగా వేయించాలని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ద్వారా సంభవించే మరణాల్లో 25శాతం మనదేశంలోనే జరుగుతున్నాయని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా జరిగే మరణాల్లో ఐదారు మహిళల్లో ఒకరు భారతీయులని, సంవత్సరానికి సుమారు 50 వేల మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. హెచ్.పి.వి వ్యాక్సిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తోపాటు ఇతర గొంతు క్యాన్సర్లు, జననేంద్రియ సమస్యలను నివారించడంలో కూడా తోడ్పడుతుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితమని, బయటి మార్కెట్ లో దీని ధర సుమారు రూ.4 వేల వరకు ఉంటుందని ఆమె చెప్పారు. ముఖ్యంగా పట్టణ పరిధిలోని రహమత్ పురం, సిపిఐ కాలనీ, సడ్లపల్లి వార్డులలో అవగాహన లేకపోవడం వల్ల పురోగతి తక్కువగా ఉందన్నారు. ఆయా ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఆడ పిల్లలకు సంబంధిత వ్యాక్సిన్ వేయించేందుకు చొరవ చూపాలన్నారు. తల్లిదండ్రులు అపోహలు విడనాడి తమ 14 ఏళ్ల వయసు ఉన్న బాలికలందరికి విధిగా, భాధ్యతగా వ్యాక్సిన్ వేయించి వారి ఆరోగ్యానికి దోహదపడాలన్నారు. పూర్తి వివరాల కోసం తల్లిదండ్రులు ఆరోగ్య కేంద్రాలలో లేదా క్షేత్రస్థాయి సిబ్బంది ఆశా, ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించవచ్చని డాక్టర్ కిరణ్మయిరెడ్డి వివరించారు.

## జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తిన హిందూపురం

### -అట్టహాసంగా హనుమాన్ శోభాయాత్ర

### -తరలివచ్చిన భక్తులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా హిందూపురం పట్టణం జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగింది. మంగళవారం వేడుకల్లో భాగంగా హిందూ సురక్షా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర ఎంతో అట్టహాసంగా సాగింది. స్థానిక సూగూరు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హిందూపురం డి.ఎస్.పి మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, హిందూ సురక్షా సమితి ప్రతినిధులు జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. అక్కడి నుండి ప్రారంభమైన ద్విచక్ర వాహనాల శోభాయాత్ర పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. బెంగళూరు రోడ్డు, పాత చెక్ పోస్టు, మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, సద్భావన సర్కిల్, గుర్నాథ్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా మేళాపురం సర్కిల్ లో ఉన్న తెలుగు తల్లి విగ్రహం వరకు కొనసాగింది. అక్కడి నుండి చౌడేశ్వరి కాలనీలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయం వరకు శోభాయాత్రను నిర్వాహకులు నిర్వాహకులు కొనసాగించారు. శోభాయాత్రలో భక్తులు జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శోభాయాత్రతో యువకులు కాషాయం జెండాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హిందూ సురక్షా సమితి ప్రతినిధులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన యువకులు వేలాది మంది పాల్గొన్నారు. కాగా శోభాయాత్ర సందర్భంగా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా హనుమాన్ జయంతి సందర్భంగా మాజీ ఆగ్రోస్ నవీన్ నిశ్చల్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున ప్రసాద వినియోగం చేశారు.



# జిల్లాలో "రైతు పండుగ"ను విజయవంతం చేయాలి..! - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## - వ్యవసాయ అనుబంధ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి,కడప:

రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, ఉద్యానవన పంటలలో నూతన ఆవిష్కరణలు, మార్కెట్ అవకాశాలను ఒకే వేదికపై పరిచయం చేసే "రైతు పండుగ - అగ్రి ఇన్నోవేషన్ అండ్ హార్టికల్చర్ ఎక్స్‌పో 2026"ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. ఈ నెల 22-24వ తేదీ వరకు కడపలో.. నిర్వహించనున్న "రైతు పండుగ -- అగ్రి ఇన్నోవేషన్ అండ్ హార్టికల్చర్ ఎక్స్‌పో 2026" నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ. నిధీ మీనా, కేఎంసీ కమిషనర్ హెచ్.ఎస్. భావనలతో కలిసి.. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మే 22 నుండి 24 వరకు మూడు రోజులపాటు కడపలోని మేడా కన్వెన్షన్ సెంటర్‌లో ఈ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, స్టార్టప్ సంస్థలు, వ్యాపార వేత్తలు పాల్గొనే ఈ కార్యక్రమం రాష్ట్రంలోనే అతిపెద్ద అగ్రి - హార్టికల్చర్ ఎక్స్‌పోగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరువ చేయడమే లక్ష్యంగా ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ, స్మార్ట్ ఇరిగేషన్, ప్రెసిషన్ ఫార్మింగ్, డ్రైల్యాండ్ అగ్రికల్చర్ టెక్నాలజీస్, సహజ వ్యవసాయం, సమగ్ర వ్యవసాయ విధానాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే ఉద్యానవన పంటల ఉత్పత్తి, విలువ ఆధారిత ఉత్పత్తులు, సిట్రస్ పంటలు, పసుపు, ఔషధ పంటలు, బయో ఫర్టిలైజర్స్, రక్షిత సాగు, ఫుడ్ ప్రాసెసింగ్, మష్రూమ్ సాగు, తేనెటీగల పెంపకం వంటి అంశాలపై నిపుణుల మార్గదర్శనం అందించనున్నట్లు వివరించారు. మూడో రోజు స్టార్టప్‌లు, సాంకేతిక ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ ఆర్థిక ప్రణాళికలు, పశుసంవర్ధక రంగంలో టెక్నాలజీ వినియోగం, కోళ్ల పెంపకం, సెరికల్చర్ తదితర అంశాలపై ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు మార్కెట్ లింకేజీలు కల్పించేందుకు కొనుగోలుదారులు, డీలర్లు, ఎఫ్‌పీఓలు, వ్యవసాయ ఆధారిత సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఎక్స్‌పోలో భాగంగా డ్రోన్ స్ప్రేయింగ్, స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్స్, ప్రెసిషన్ ఫార్మింగ్



టూల్స్, వ్యవసాయ యంత్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, హార్టికల్చర్ ఉత్పత్తులు, సహజ వ్యవసాయ నమూనాలు, అగ్రి స్టార్టప్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. యువ రైతులు, మహిళా సంఘాలు, వ్యవసాయ విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ ఎక్స్‌పోకు 7,500 మందికి పైగా రైతులు, 100కు పైగా ఎగ్జిబిటర్లు, 250కు పైగా బయ్యర్లు హాజరు కానున్నారని, అలాగే.. డీలర్లు, 25కు పైగా నిపుణుల సెషన్లు ఉంటాయన్నారు. మొత్తం 83 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని, అగ్రి ఇన్నోవేషన్ హ్యాకథాన్‌కు రూ.1 లక్షకు పైగా బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి వచ్చే రైతులకు తాగునీరు, పార్కింగ్, రవాణా, భద్రత, వైద్య సేవలు, విద్యుత్, పరిశుభ్రత తదితర సౌకర్యాలు సమగ్రంగా కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశిస్తూ.. ఈ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, స్టెప్ సీఈఓ జోయల్ విజయకుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, అదనపు డిఏవో అశోక్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, ఎల్డిఎం జనార్దనం, నాబార్డు డిడిఎం విజయ్ విహారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు

# నీట్ పరీక్షల నిర్వహణలో ఘోర వైఫల్యం -- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

### -కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏ వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - కాంగ్రెస్పార్టీజిల్లాఅధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి



ప్రజా భూమి, కడప సిటీ:

రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన నీట్ యూజీ--2026 ప్రశ్నపత్రం లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం డీసీసీ కార్యాలయం, కడప నుండి విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, జాతీయ స్థాయి అత్యంత కీలకమైన పరీక్ష అయిన నీట్‌లో ప్రశ్నపత్రం లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. పరీక్షకు దాదాపు 42 గంటల ముందే వాట్సాప్ ద్వారా ప్రశ్నలు చలామణి కావడం, కోచింగ్ మాఫియాలు వేలాది రూపాయలు వసూలు చేసి విద్యార్థులకు విక్రయించడం అత్యంతదురదృష్టకరమన్నారు.రాజస్థాన్ఎస్ఓజీదర్యాప్తులో పలు సంచలన విషయాలు వెలుగులోకి రావడం ఆందోళనకరమని, కేరళకు చెందిన ఒక మెడికల్ విద్యార్థి ద్వారా ఈ మెటీరియల్ పంపిణీ అయినట్లు వెలుగులోకి రావడం పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. ప్రశ్నల సరళి, ఆప్షన్ ఆర్డర్ కూడా ఒకే విధంగా ఉండటంతో ఈ వ్యవహారం చాలా తీవ్రమైనదని పేర్కొన్నారు.దేశంలోని లక్షలాది పేద, మధ్యతరగతి విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదువుకుని పరీక్షలు రాస్తుంటే, కొందరు కోచింగ్ మాఫియాలు, మధ్యవర్తులు డబ్బు కోసం వారి భవిష్యత్తుతో ఆటలాడటం అమానుషమన్నారు. నీట్ పరీక్ష ఇప్పుడు పరీక్షలా కాకుండా "వేలం"గా మారిందన్న కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు దేశ యువత ఆవేదనను ప్రతిబింబిస్తున్నాయని విజయ జ్యోతి పేర్కొన్నారు. ఎన్‌టీఏ వెంటనే పూర్తి స్థాయి పారదర్శక దర్యాప్తు జరిపి, ఈ లీకేజీ వెనుక ఉన్న ముఠాలను బయటపెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన భద్రతా చర్యలు చేపట్టాలనికోరారు.ఈఘటనపై కేంద్ర ప్రభుత్వం మౌనం వీడి దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని ఎన్.డి. విజయ జ్యోతి అన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

### -ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకండి

### -హిందూ,ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించిన సీఐ శ్రీరామ్



ప్రజాభూమి,పులివెందుల

హనుమాన్ శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించాలని, హనుమాన్ శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకూడదని, హిందూ ముస్లిం కలసి మెలసి ఉండాలని సిఐ శ్రీరామ్ అన్నారు. మంగళవారం అర్బన్ పోలీస్ స్టేషన్లో హిందూ ముస్లిం సోదరుల తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండుగగా జరుపుకోవాలని అన్నారు. డీజే లు డాన్సులు నిర్వహించకుండా శాంతియుతంగా జరుపుకోవాలని వారికి తెలిపా రు. పులివెందుల పట్టణంలో హిందువులు ముస్లిం లు అన్నదమ్ముల వలె కలసిమెలసి ఉన్నారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు, అక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు, హిందూ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

### ఆంజనేయ స్వామినిదర్శించుకున్న భూమిరెడ్డి ఉమాదేవి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపు రం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర హనుమాన్ జయంతిని పురస్కరించుకుని, తెలుగు దేశం పార్టీ యువ నాయకులు పోతుల జ్ఞానేశ్వర్ నాయుడు ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి, భూమిరెడ్డి ఉమాదేవి గ్రామానికి వెళ్లి అంజనీపుత్రు డిని దర్శించుకున్నారు.అనంతరం ఆమె స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదా లు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ బలం, బుద్ధి, విద్యను ప్రసాదించే ఆ హనుమంతుని కృపాకటాక్షాలు పులివెందుల నియోజకవర్గం ప్రజలు, వెంకటాపురం గ్రామ ప్రజలందరిపై ఉండాలని మనసారా కోరుకున్నట్లు ఆమె తెలిపారు.రామభక్తుడైన హనుమంతుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

## హనుమాన్ జయంతి శోభాయాత్ర సూపర్ సక్సెస్

### ప్రతి హిందువు ధర్మం కోసం పనిచేయాలి ధర్మ రక్షణ

### - దేశ రక్షణ కృష్ణమాచార్య స్వామీజీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

హనుమాన్ జయంతి సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మల్కత్వ వరకు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు పెద్ద ఎత్తున 108 మంది మహిళల కళాశాలతో హిందూ బంధువులతో కార్యకర్తలతో కోలాటాలు కులుకు భజనల తో ఆద్యంతం తీవ్రమైన ఎండను కూడా లెక్కచేయకుండా ఉత్సాహభరితంగా శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం అభయాంజనేయ స్వామి గుడిలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామికి ఇష్టమైన లక్ష తమలపాకులతో అభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం కృష్ణమాచార్య స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనం అద్భుతంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ప్రతి హిందువు హనుమంతుని స్ఫూర్తితో పనిచేయాలని అన్నారు. హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామరక్ష అన్నారు. సనాతన ధర్మ ఆచరణే దేశానికి శ్రీరామరక్షణం హిందువులందరూ కలిసిమెలిసి భారత దేశాన్ని ప్రపంచంలో జగద్గురు స్థానంలో నిలబెట్టడమే ధ్యేయంగా హనుమంతునిస్ఫూర్తితో పని చేయాలని అన్నారు.



## కాశినాయన మండలంలో దేవాలయాల అభివృద్ధికి మంత్రి ఆనం హామీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కాశినాయన మండలంలోని పలు గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయ ణ రెడ్డిని టీడీపీ నేతలు కోరారు. బద్వేల్‌కు విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డితో కలిసి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాశినాయన మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాశినాయన మండలంలోని ప్రతి గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండల టీడీపీ నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో ఉండాలి

### -పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పాత మార్కెట్, పడమ టి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఆంజనేయస్వామిని మంగళవారం దర్శించుకున్నా రు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందుగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ఆంజనేయస్వామి కండువాలను వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సుల తో ప్రజల సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. ఆంజనేయస్వామిని తలుచుకుంటే మనోధైర్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంగనపల్లి మురళి, హరి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవటంలో ఘనంగా పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, సిద్ధవటం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా సిద్ధవటం మండలంలో టీడీపి నాయకులు సంబరాలు నిర్వహించారు. స్థానిక పరమాత్మ సేవ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నప్రసాద వితరణ చేసి, పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యదర్శి కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించి చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాలకు సముచిత గౌరవం కల్పించారని కొనియాడారు. పల్లా శ్రీనివాసరావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగముని రెడ్డి, చలమయ్య, గంజి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భాకరాపేటలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేటలో వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారి మూల విరాట్‌కు అర్చకులు మధుసూదన్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, కుంకుమార్చన, ఆకు పూజ వంటి విశేష పూజలు నిర్వహించారు. భక్తుల కోర్కెలు తీర్చే దైవం హనుమంతుడని, మంగళవారం రోజున జయంతి రావడం శుభసూచకమని అర్చకులు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తజనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అతికారి క్రిష్ణ



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని లింగంపల్లి గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో ఆయనను సత్కరించారు. రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి వీరాంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని అతికారి కృష్ణ ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంజనేయ భక్తుడని, ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమంలో స్వామి ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. ఆలయం నుంచి పెన్నా నదికి వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేయగా, అధికారులతో మాట్లాడి రహదారి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన కూటమి పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షులు జయకృష్ణ, ఆలయ చైర్మన్ సింగంశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ మాజీ పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, జనసేన సీనియర్ నేత అతికారి చిన్న వెంకటయ్య, పసుపులేటి గంగయ్య, విజయ్, నిమ్మకాయల జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కుల్లాయప్ప స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు దివ్యాంగులకు గృహోపకరణాల పంపిణీ

### మంచి మనసున్న మానవతామూర్తి డాక్టర్ కుల్లాయప్ప

### వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం పూలంగళ్ళ సర్కిల్ సమీపం లో కొన్నిదశాబ్దాలపాటు వైద్యశాలను ఏర్పాటు చేసి, ఆర్ఎంపీ డాక్టర్ గా ఎంతోమంది నిరుపేదల కు ఉచిత వైద్యసేవలశీదించిన, మంచిమనసున్న మానవతామూర్తిగా ఈప్రాంత ప్రజల ఆదరాభిమా నాలు చూరగొన్న డాక్టర్ ఏరూరు కుల్లాయప్ప చిర స్మరణీయుడని,ఆయన స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు దివ్యాంగులకు చేయూతనందించడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు. దివంగత ప్రముఖ వైద్యులు డాక్టర్ కుల్లాయప్ప ఐదవ వర్ధంతిని పురస్కరించుకుని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూ నిటీ భవనంలో ఏర్పాటుచేసిన సంస్మరణ కార్యక్ర మానికి వారి కుటుంబసభ్యులు ఏరూరు సంజయ్, సాయి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివా ళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులు దివ్యాంగు లకు గృహోపకరణాలు, కుట్టు శిక్షణాకేంద్రానికి ఆర్థిక సాయం అందించారు. తదనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో వికలాంగు ల నెట్ వర్క్ అధ్యక్షు లు రఘునాథరెడ్డి, డాక్టర్ కుల్లాయప్ప మనవళ్లు ఏరూరు సంజయ్, సాయి, టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి,సంఘ కార్యవ ర్గసభ్యులు శివాజీ రాజారెడ్డి, శేషాద్రిరెడ్డి, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 13 మే 2026

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి-: జిల్లా కలెక్టర్ డా., ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,




రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారులు, అగ్రికల్చర్ అధికారులు, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మిడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి, అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రో, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు.



అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ, రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, శ్రీ సిటీ లీగల్ అడ్వైజర్ సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, చంద్రశేఖర్, భార్గవి, శివప్రసాద్, భూసేకరణ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని క్లోరినేషన్ తేదీ

## ప్రజల ఆరోగ్యంతో నిర్లక్ష్యమా



ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల వద్ద క్లోరినేషన్ తేదీలు నమోదు చేయకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. గ్రామాల్లో సరఫరా చేస్తున్న తాగునీటికి క్రమం తప్పకుండా క్లోరినేషన్ నిర్వహిస్తున్నారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా తాగునీటి ట్యాంకుల వద్ద క్లోరినేషన్ చేసిన తేదీ, సమయం, సిబ్బంది వివరాలను నమోదు చేయాల్సి ఉండగా కొన్ని చోట్ల ఆ వివరాలు కనిపించకపోవడం గమనార్హం. దీంతో ప్రజలు కలుషిత నీటి వల్ల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తాగునీటి శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, క్లోరినేషన్ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పాంచాలినగర్ లో' నీళ్ల కొళాయి లీకేజీ ' తక్షణమే మరమ్మత్తు చేయాలి,సిపిఎం పార్టీ!



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

లీకేజ్ రిపేర్ చేయమంటే? "కుళాయి బంద్" చేస్తారా.. సారు సిపిఎం పార్టీ నేత హరినాద్ రెడ్డి! రేణిగుంట పంచాయతీ పాంచాలి నగర్ ఐదవ వీధిలో 'నీళ్ల కొళాయి లీకేజీ' తక్షణమే మరమ్మత్తు చేసి ప్రజల సౌకర్యార్థనిమిత్తం నీళ్లు వచ్చే విధంగా పబ్లిక్ కులాయి రిపేర్ చేయాలని రేణిగుంట సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్



మంగళవారం నాడు పత్రిక ప్రకటన ద్వారా రేణిగుంట పంచాయతీ కార్యదర్శిని డిమాండ్ చేశారు. ఈ సమస్య పైన 1100 నెంబర్ కు మే 9వ తేదీన కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో 30 రోజుల్లో గ్రామపంచాయతీ అధికారులు వచ్చి సమస్య పరిష్కరించడం జరుగుతుందని కాల్ సెంటర్ విభాగం తెలియపరచడం దుర్మార్గమని, అత్యవసర సేవల్లో 24 గంటల పబ్లిక్ కులాయి కూడా ఒకటని.. అన్ని విధాల పన్నులు చెల్లించే ప్రజలకు నీళ్ల సౌకర్యం కల్పించడం రేణిగుంట గ్రామపంచాయతీ అధికారుల బాధ్యత అని గుర్తు చేశారు. లీకేజ్ అరికట్టడం అంటే? ఈరోజు పంచాయతీ వాటర్ సిబ్బందిని, పంపించి కుళాయి బంద్ చేయడం కాదని తక్షణమే కుళాయి రిపేర్ చేసి నీళ్లు వచ్చే విధంగా పంచాయతీ అధికారులుచర్యలు తీసుకోవాలని స్థానిక నివాసప్రజలు కోరుతున్నారని తెలిపారు.

# తుమ్మలగుంటలో వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

## -పట్టువస్త్రాలు సమర్పించిన చెవిరెడ్డి కుటుంబం



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజినేయ స్వామి ఆలయంలో హను మాన్ జయంతి వేడుకలు మంగళ వారం వైభవంగా నిర్వహించారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి వేడుకలకు వస్త్ర సమర్పణ చేయడం ఆనవాయితీ. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో చెవిరెడ్డితో పాటు ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పాల్గొన్నారు.

# జపాలి తీర్థంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు



ప్రజా భూమి ప్రతినిధి, తిరుమల

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు ఉదయం తిరుమల శేషాచల అడవుల్లో కొలువై ఉన్న అత్యంత పురాతనమైన, మహిమాన్వితమైన శ్రీ జపాలి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించారు.లి ఈ కార్యక్రమంలో



తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న చైర్మన్ కి హథీరాంజీ మఠం మహంత్ శ్రీ అర్జున్ దాస్ జీ మరియు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.లి ఆలయ అర్చకులు శ్రీ శివనారాయణ, శ్రీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో చైర్మన్కి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం అర్చకులు వేద మంత్రోచ్ఛారణల తో చైర్మన్ గారికి ఆశీర్వచనం పలికి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.లి ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:హనుమత్ జన్మస్థల మైన అంజనాద్రి పై వెలసిన జపాలి దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. హనుమంతుడిని హనుమాన్



జయంతి వేళ భక్తులందరికీ ఆ హనుమంతుడి ఆశీస్సులు లభించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చైర్మన్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, హథీరాంజీ మఠం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుకు రైతాంగం సమాయత్తం గ్రామాల్లో వ్యవసాయ పనులు జోరుగా



ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడుకండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలో రానున్న ఖరీఫ్ సీజన్ను దృష్టిలో పెట్టుకుని రైతాంగం వ్యవసాయ పనుల్లో నిమగ్నమైంది. ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు పొలాలను దున్నించి సాగుకు సిద్ధం చేస్తున్నారు ముఖ్యంగా మండలంలోని తలారివెట్టు, వెస్ట్ వరత్తూరు, నేర్నికండ్రిగ తదితర పరిసర ప్రాంతాల్లో వరి నాట్లు జోరుగా సాగుతున్నాయి. పొలాల్లో రైతులు, కూలీలు కలిసి నాట్ల పనులు నిర్వహిస్తూ కనిపిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ట్రాక్టర్లతో దున్నకం పనులు వేగంగా కొనసాగుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు విత్తనాలు ఎరువులు పురుగుమందులను సేకరిస్తున్నారు. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలనే వినియోగించాలని సూచిస్తున్నారు. అలాగే నేల పరీక్షలు చేయించుకుని అవసరమైన మేరకే ఎరువులు వాడాలని, వర్షాల పరిస్థితిని బట్టి పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు.మరోవైపు ఖరీఫ్ పనులు ప్రారంభం కావడంతో గ్రామాల్లో వ్యవసాయ సందడి నెలకొంది. ఉదయం నుంచే రైతులు పొలాల్లో పనులు ప్రారంభించి సాయంత్రం వరకు నిమగ్నమవుతున్నారు. ఖరీఫ్ సీజన్ విజయవంతమై రైతులకు మంచి లాభాలు రావాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

## ఘనంగా కలశపూజ హోమాలు పూర్ణాహుతి

## తమలపాకులతో ప్రత్యేక అలంకరణ



ప్రజాభూమి ప్రతినిధి, వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలోని శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరాలయంలో హనుమజ్జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేదపండితులు మధుసూదనశర్మ, మోహనాచార్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ముందుగా ప్రత్యేక కలశపూజ నిర్వహించారు. అనంతరం లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ శాంతి హోమం, లక్ష్మీనారాయణ హోమం, ఆంజనేయ హోమాలను వేదమంత్రోచ్చారణల నడుమ వైభవంగా నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. తరువాత హనుమంతునికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, పవిత్ర కలశజలాలతో మహాభిషేకం నిర్వహించారు. ఆంజనేయ అష్టోత్తర శతనామావళితో పుష్పార్చన చేసి, స్వామివారికి ప్రీతికరమైన తమలపాకులు, పరిమళ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమోగింది. అనంతరం స్వామివారికి వివిధ రకాల అన్నప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మప్రియ దామోదర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బొప్పన పద్మావతి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తోకగుట్ట గంగమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో పూజలు పొంగళ్ళు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తోక గుట్టలో వెలసిన గ్రామదేవత తోకగుట్ట గంగమ్మకు వైభవోపేతంగా ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు ముందుగా గ్రామస్తులు ప్రతి ఇంటికి ఒక పొంగళ్ళు చొప్పున మహిళలు ఊరేగింపుగా



అమ్మవారి దేవాలయం చేరుకుని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగళ్ళు పెట్టారు అనంతరం అమ్మవారికి పసుపు కుంకుమ పూలతో విశేషంగా అలరించి అంబలి నైవేద్యం బలి నివేదనలతో తమ మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి యేటా తిరుపతి లోని తాతయ్య గుంట గంగమ్మ జాతర ను పురస్కరించుకుని మా గ్రామదేవత తోకగుట్ట గంగమ్మతల్లికి మా గ్రామంలో అందరూ కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రెడ్డి, తంజావూరు మధు, మనోహర్ రెడ్డి, సింగ్ హరీష్, తంజావూరు సునీల్, పెనుగొండ రాజశేఖర్, పెనుగొండ వీరభద్ర, మనోహర్, తంజావూరు రవి, వెంకటేష్ నాడారు, మనోహర్ నాడారు, ధనశేఖర్ నాడారు, బాదూరు వంశీబాల, ఠాగూర్ మహేష్, మహిళలు నీలమ్మ, సునీత,మునెమ్మ ,లక్ష్మమ్మ, గీత ,కోటమ్మ,లత, నదియా, కావ్య, దివ్య, తేజ,రూప,కళ, మౌనిక తదితరులు పాల్గొన్నారు

# రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్‌లో గంజాయి వ్యతిరేక అవగాహన సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట (మంగళవారం)మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, తమబంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని తిరుపతి జిల్లా ఈగిల్ టీమ్ సీఐ జయచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో 'ఈగిల్' ఆధ్వర్యంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల




వినియోగం వల్ల కలిగే అనర్థాలపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జయచంద్ర మాట్లాడుతూ.. సమాజానికి శాపంగా మారిన గంజాయిని నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థులు, యువత సరదా కోసం అలవాటు చేసుకునే వ్యసనాలు వారి జీవితాలను చీకటిమయం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి రవాణా చేసినా, విక్రయించినా లేదా వినియోగించినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయిసాగు, రవాణా లేదా విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1907 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని,హామీ ఇచ్చారు.సమాజం నుండి గంజాయిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈగిల్ టీమ్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు మరియు స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. "డ్రగ్స్ వద్దు.. బ్రో" అంటూ రాసి ఉన్న ప్లకార్డులతో అవగాహన కల్పించారు.

# పదవ తరగతి ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

## రిమీడియల్ తరగతులను పరిశీలించిన ఎంఈఓ

## మునిసుబ్రహ్మణ్యం




ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ పరీక్షల్లో విఫలమైన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న రిమీడియల్ తరగతులను మండల విద్యాశాఖాధికారి ఏ. మునిసుబ్రహ్మణ్యం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు బోధన విధానం ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రత్యేక శిక్షణపై ఆరా తీశారు విద్యార్థులు నిరుత్సాహపడకుండా పట్టుదలతో చదివి రాబోయే సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని సూచించారు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధిస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని తెలిపారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వానర వనం లో హనుమాన్ జయంతి వేడుకలు

## శ్రీ ప్రతాప్ స్వామీజీ ప్రత్యేక పూజలు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం నేత్తకుప్పం గ్రామపంచాయతీ పరిధిలోని కట్ల కనుములో వెలిసి ఉన్న శ్రీ వానర వనము లో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విశేషమైన దక్షిణామూర్తి స్వామి, గణపతి స్వామివారికి పూజలు చేసి అనంతరం శ్రీ ప్రసన్నఆంజనేయస్వామివార్లకి అభిషేకము చేసి విశేషమైన తమలపాకుల మాలలతో అలంకరించి ధూప దీప



మహా ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.. తదుపరి ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ప్రజలు సుబిక్షంగా ఉండాలిఅని స్వామివారిని ప్రార్థించారు. భక్తులకు అన్నదాన, ప్రసాద వితరణ చేశారు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శశి విద్యాసంస్థల డైరెక్టర్ బి. కిరణ్ కుమార్ పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు -- విద్యార్థి-యువజన-ప్రజా సంఘాల జె.ఏ.సి హర్షం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




తిరుపతి వరదరాజనగర్‌లోని శశి విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన దళిత మహిళ జె. మంగారాణి పై జరిగిన కుల వివక్ష, మానసిక వేధింపుల ఘటనలో నిందితుడు డైరెక్టర్ బి. కిరణ్ కుమార్ పై ఎట్టకేలకు పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఐదు నెలలుగా జె. మంగారాణి ఒంటరి పోరాటం చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో, బాధితురాలు విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు, మహిళా సంఘాల జె.ఏ.సి నాయకులను ఆశ్రయించారు. జె.ఏ.సి ఆధ్వర్యంలో తిరుపతిలో నిరసనలు, అధికారులకు వినతులు, అంబేద్కర్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన అనంతరం ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. అలిపిరి పోలీస్ స్టేషన్‌లో నిన్న (11-05-2026) బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎఫ్.ఐ.ఆర్. నెం. 171/2026, సెక్షన్లు: దీఛీూ 108, దీఛీూ 3(2), ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జె.ఏ.సి నాయకులు మాట్లాడుతూ, “ఒక దళిత మహిళా ప్రిన్సిపాల్‌ను ‘తక్కువ కులం’ అని తిట్టి, ఉద్యోగం నుండి అర్థాంతరంగా తొలగించి ఆత్మహత్యకు పురికొల్పిన ఘటనలో డి.ఈ.ఓ, కలెక్టర్ పట్టించుకోకపోయినా, ప్రజా ఉద్యమం వల్లే పోలీసులు దిగివచ్చి కేసు నమోదు చేశారు” అని తెలిపారు. బాధితురాలు మంగారాణి స్పందన: “నాకు న్యాయం జరుగుతుందని నమ్మకం వచ్చింది. నన్ను నమ్మి నిలబడిన విద్యార్థి సంఘాలకు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్, రాయలసీమ ఓ.బీ.సీ విద్యార్థి సంక్షేమ సంఘం నాయకులు విజయ్ ఉత్తరాది, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి, మాజీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రావూరి ప్రసాద్, వై.ఎస్.ఆర్.సి.పి విద్యార్థి విభాగం నాయకులు ప్రేమ్ కుమార్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు అక్బర్, పవిత్ర, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ, నేషనల్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ సాగర్, సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి గండి కోట సుబ్రహ్మణ్యం, ఈతోడు నాగార్జున, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి హెచ్. లోకేష్, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సోము శేఖర్ ఆచారి, భారతీయ నిరుద్యోగుల పార్టీ అధ్యక్షులు పోతులూరి మాసుమ్ ఇండియా, అంబేద్కర్ భవన్ కన్స్ట్రక్షన్ కమిటీ సభ్యులు రమేష్ బాబు, గిరిజన విద్యార్థి సంఘాల నాయకులు బి. వినోద్ రాథోడ్, వెంకటేష్ నాయక్, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శశి కుమార్, ఎం.ఎల్.ఎస్.ఎ అధ్యక్షులు సుందర్ రాజు, నిఘా నేత్ర స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు హరి నాయక్, నవ సమాజ ఫెడరేషన్ నాయకులు బి. తేజ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. త్వరితగతిన బాధిత దళిత మహిళ ప్రిన్సిపాల్‌కు న్యాయం చేయాలని అధికారులను కోరారు. అలాగే ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి ఎస్.పి సుబ్బారాయుడు, డి.ఎస్.పి భక్తవత్సలం, అలిపిరి సి.ఐ రామ్ కిషోర్, అలిపిరి ఎస్.ఐ దుర్గా ప్రసాద్‌లకు విద్యార్థి, యువజన, మహిళా, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాయితీ పై రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ... ఏడిఏ రమేష్ రెడ్డి

### సబ్సిడీ పనిముట్లను సద్వినియోగం చేసుకోండి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్



సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ పథకం కింద రైతులకు రాయితీతో వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు శ్రీకాళహస్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యంత్ర పరికరాలు కావలసిన రైతులు తామే స్వయంగా ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవచ్చును లేదా సమీపంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి కానీ లేదా మండల వ్యవసాయ అధికారి వారిని సంప్రదించి ఈనెల 19 వ వరకు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. తదుపరి ఈ నెల 23 తేదీ నుండి 25 వ తేదీ వరకు జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ విధానంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఎంపికైన లబ్ధి దారులు గడువులోగా రైతు చెల్లించవలసిన నాన్ సబ్సిడీని సంబంధిత కంపెనీకి చెల్లించిన యెడల వెంటనే పనిముట్లను పంపిణీ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. యస్.సి, యస్.టి, సన్న, చిన్నకారు మహిళా రైతులకు 50% రాయితీ, మిగతా రైతులకు 40%రాయితీ కింద పనిముట్లను సరఫరా చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తు చెయ్యటానికి రైతులు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. 40 హెచ్.పి. లోపు ట్రాక్టర్లు, చిన్న ట్రాక్టర్లు, రొటావేటర్లు, నాగళ్ళు, మడకలు, లెవెలింగ్ బ్లేడ్స్ తో పాటు అన్ని రకాల స్ప్రేయర్లు, పవర్ వీడర్లు మరియు పవర్ టిల్లర్స్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. రైతు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, 1బి ఒరిజినల్,భూమి పాస్ బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ట్రాక్టర్ ఇంజిన్ ఆర్ సి , పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు 2, ఎస్సీ ఎస్టీ లకు మాత్రమే కుల ధృవీకరణ పత్రము తప్పనిసరిగా తీసుకెళ్లాలని తెలియజేశారు.

## బాలబాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



బాల బాలికలు ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని తిరుపతి జిల్లా సత్యవేడు ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం సత్తివేడు పట్టణంలోని యానాది కాలనీ అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ వికాసంపై బాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల అనేక వ్యాధులను దరిచేరకుండా చూసుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బలవర్ధకమైన వర్ధకమైన ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషక పదార్థాలు అందుతుందన్నారు. తద్వారా రక్తహీనతకు గురికాకుండా చూసుకోవచ్చు అన్నారు. బాలికలలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ప్రభుత్వం కిషోరి వికాసం కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నట్టు ఆమె గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రతి మంగళ శుక్రవారంలో అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాలికల సగటు వివాహ వయస్సును పెంచడం,లింగ సమానత్వం తీసుకురావడంతో పాటు వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం అన్నారు. అనంతరం ఋతుపారిశుభ్రత,పోస్కో యాక్ట్, బాల్యవివాహాలు,డ్రగ్స్,స్కిల్స్,సైబర్ నేరాలు తదితర అంశాలపై సూపర్వైజర్ చెంచులక్ష్మి వివరించారు. అంత మునుపు కిషోర్ వికాసంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశ వర్కర్లు కిషోరి బాలబాలికలు పాల్గొన్నారు.

## శ్రీఅభయఆంజనేయస్వామి ఆలయంలో వైభవ్వేతంగా హనుమజ్జయంతి వేడుకలు.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలోని శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయంలో వైభవ్వేతంగా హనుమ జయంతి వేడుకలు నిర్వహించారు. మంగళవారం హనుమ జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగింది. ఆలయ ధర్మకర్త శ్రీదేవినాగభూషణం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా తొలత కలస పూజ,హోమం,పూర్ణాహుతి జరిపించారు. అనంతరం మూలవిరాట్ ఆంజనేయ స్వామికి వివిధ పంచామృతశీ,సుగంధ ద్రవ్యాలు,పవిత్ర కలశజలాలతో అభిషేకం చేశారు. తదనంతరం ఆంజనేయ స్వామి వారికి తమలపాకులు మాల,వివిధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం వేదమంత్రోచరణాల మధ్య సింధూర అర్చన స్వామివారికి జరిపించారు. అంతకుమునుపు యధావిధిగా లక్ష్మీ గణపతి హోమం,నవగ్రహ శాంతి హోమం నిర్వహించారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో ఉదయం నుంచి వందలాదిమంది భక్తులు శ్రీఅభయఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి తమలపాకుల మాలలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## జాపాలి హనుమాన్ కు టీటీడీ పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల



హనుమజ్జయంతి సందర్భంగా తిరుమలలోని జాపాలి శ్రీ ఆంజనేయ స్వామి వారికి టీటీడీ తరపున ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి మంగళవారం ఉదయం పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న



ఈవో, అదనపు ఈవోలకు అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు సింధూర వస్త్రంతో ఈవో, అదనపు ఈవోలను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ హనుమజ్జయంతి రోజున జాపాలి హనుమాన్ కు టీటీడీ తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తిరుమలలో హనుమజ్జయంతి వేడుకలు జరుగుతున్నాయని, భక్తులందరూ సంతోషంగా దర్శనాలు చేసుకుంటున్నారని చెప్పారు. భక్తులందరికీ హనుమంతుని అనుగ్రహం కలగాలని ప్రార్థించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు టీటీడీ ఈఓ మరియు అదనపు ఈఓ లు తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీ బేడీ ఆంజనేయ స్వామి వారి మూలమూర్తికి జరిగిన ప్రత్యేక అభిషేకంలో కూడా పాల్గొన్నారు.

## 34 వేల ఎకరాలుకు రబీ సాగునీరు, తాగునీరు విడుదల చేసిన కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి బాలయ్య పల్లి.



బాలాయపల్లి మండలము, ఊట్లపల్లి వద్ద తెలుగుగంగ 5వ బ్రాంచి కాలువ ఆయకట్టు ద్వారా రబీ (రెండవ పంట) సాగుకు మరియు తాగునీటి అవసరాల నిమిత్తం వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ.మరియు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ఈరోజు లాంఛనంగా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా



కాలువ వద్ద వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి కార్యక్రమాన్ని వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ.మాట్లాడుతూ, సుమారు 34,000 ఎకరాల ఆయకట్టుకు రబీ పంట కోసం సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. కేవలం సాగునీరు మాత్రమే కాకుండా తిరుపతి, తిరుమల, శ్రీకాళహస్తి, నాయుడుపేట తదితర ప్రాంతాలకు తాగునీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్నందున, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకుంటూ, అవసరమైన ప్రతి ప్రాంతానికి ప్రణాళికాబద్ధంగా నీరు అందేలా వాటర్ మేనేజ్‌మెంట్ చేస్తున్నామని అధికారులకు మరియు రైతులకు సూచించారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారక రామారావు.దార్శనికతతో, చెన్నైకి తాగునీరు అందించే ఉద్దేశ్యంతో ప్రారంభమైన బృహత్తర ప్రాజెక్టు “తెలుగుగంగ” అని ఆయన కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా చివరి ఆయకట్టు భూములకు కూడా నీరు



అందేలా అధికారులను ఆదేశించామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగా ప్రాజెక్టు అధికారులు, ఏఎంసీ చైర్మన్, మండల అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్లు, మండల నాయకులు, నీటి సంఘ సొసైటీ అధ్యక్షులు, ఊట్లపల్లి గ్రామ నాయకులు, రైతులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, మరియు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## శ్రీవారి మెట్టు వద్ద గాని- శ్రీనివాస మంగాపురంలో గాని దర్శన టోకన్లు ఏర్పాటు చేయాలి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీవారి మెట్టుమార్గంలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలనే ఆలోచన ప్రస్తుత టోకెన్ పంపిణీ విధానంతో నెరవేరడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వందల కిలోమీటర్లు కాలినడకన వచ్చే భక్తులకు కనీస గౌరవం దక్కడం లేదని, వారి శ్రమను గుర్తించడం లేదని విమర్శలు వస్తున్నాయి. గతంలో శ్రీవారి మెట్టు వద్ద పంపిణీ చేసిన టోకెన్లను ప్రస్తుతం తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్‌కు మార్చడం ప్రధాన సమస్యగా మారింది. వేలాది మంది భక్తులు వందల కిలోమీటర్లు నడిచి శ్రీవారి మెట్టుకు చేరుకున్న తర్వాత, టోకెన్ల కోసం అదనంగా 30 కిలోమీటర్లకు పైగా తిరుపతికి వెళ్లి తిరిగి శ్రీవారి మెట్టుకు రావాల్సి వస్తుంది. ఇది భక్తులకు శారీరక, మానసిక శ్రమను పెంచుతోంది.

### ఒక సమస్యను పరిష్కరించబోయి మరో సమస్య సృష్టి:

ఆటో డ్రైవర్ల అధిక వసూళ్లను అరికట్టడానికి టీటీడీ టోకెన్ పంపిణీ కేంద్రాన్ని మార్చింది. అయితే, ఇది పాత సమస్యను పరిష్కరించకుండా, కొత్తగా పెద్ద సమస్యను సృష్టించిందని భక్తులు మండిపడుతున్నారు. ఈ విషయంపై టీటీడీ కానీ, ఇతర అధికారులు కానీ స్పందించకపోవడం పట్ల భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### స్థానికులు, నడకదారి భక్తుల అభ్యంతరాలు:

టోకెన్లను తిరుపతికి మార్చడం పట్ల స్థానికులతో పాటు కాలినడకన వచ్చే భక్తులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్పుల వల్ల భక్తులకు, ముఖ్యంగా కాలినడకన వచ్చే వారికి తీవ్ర అసౌకర్యం కలుగుతోందని స్పష్టమవుతోంది. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం, దర్శన టోకెన్ల పంపిణీని శ్రీవారి మెట్టు వద్ద యథాస్థానంలో కానీ, లేదా శ్రీనివాస మంగాపురంలో కానీ నిర్వహిస్తే బాగుంటుంది అని భక్తులు, స్థానికులు కోరుకుంటున్నారు.

## తప్పిపోయిన ఇంటర్మీడియట్ విద్యార్థినీ గుర్తించిన తిరుచానూరు పోలీసులు

### గోవా రాష్ట్రంలోని వాస్కో ప్రాంతంలో బాలుడు సురక్షితంగా గుర్తింపు.

ప్రజా భూమి ప్రతినిధి,
తిరుపతి రూరల్




తిరుపతి జిల్లా ఎస్పీఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాలు,పర్యవేక్షణలో తిరుచానూరు పోలీసులు తప్పిపోయిన బాలుడి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టి సురక్షితంగా గుర్తించారు. వివరాలు; 11-03-2026 తేదీ సాయంత్రం సుమారు 7:00 గంటల సమయంలో గీతం జూనియర్ కాలేజ్‌లో ఫస్ట్ ఇయర్ చదువుతున్న సి. జస్వంత్ రెడ్డి (17 సంవత్సరాలు), తండ్రి దేవేంద్ర రెడ్డి, ఎవరికీ సమాచారం ఇవ్వకుండా కాలేజ్ నుండి వెళ్లిపోయాడు. ఈ విషయమై 12-03-2026 తేదీన కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రసాద్ తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., సూచనల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలు, వివిధ ప్రాంతాల సమాచారం ఆధారంగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో 12-05-2026 తేదీ ఉదయం బాలుడు గోవా రాష్ట్రంలోని వాస్కో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నట్లు గుర్తించారు. అనంతరం స్థానిక వాస్కో పోలీస్ స్టేషన్‌లో బాలుడిని హాజరు పరచి విచారించగా, ఫైనల్ పరీక్షలు సరిగా రాయకపోవడం వల్ల భయాందోళనకు గురై ఎవరికీ చెప్పకుండా కాలేజ్ నుండి వెళ్లిపోయినట్లు తెలిపాడు. ప్రస్తుతం బాలుడు సురక్షితంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., మాట్లాడుతూ, విద్యార్థులపై అధిక ఒత్తిడి తీసుకురాకుండా తల్లిదండ్రులు మరియు విద్యాసంస్థలు వారి మానసిక స్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ప్రోత్సహించాలని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులతో లేదా ఉపాధ్యాయులతో మాట్లాడేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేదించిన తిరుచానూరు పోలీసులను జిల్లా ఎస్పీ అభినందిస్తూ అదేవిధంగా పిల్లలు లేదా యువత కనిపించకుండా పోయిన ఘటనల్లో ఆలస్యం చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా జపాలి తీర్థంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు ఉదయం తిరుమల శేషాచల అడవుల్లో కొలువై ఉన్న అత్యంత పురాతనమైన, మహిమాన్వితమైన శ్రీ జపాలి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి



దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి. పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న చైర్మన్ కి హథీరాంజీ మఠం మహంత్ అర్జున్ దాస్ జీ మరియు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శివనారాయణ, వేణుగోపాల్ ఆధ్వర్యంలో చైర్మన్ కి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం అర్చకులు వేద మంత్రోచ్చారణల తో చైర్మన్ కి ఆశీర్వచనం పలికి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి. మాట్లాడుతూ:హనుమత్ జన్మస్థలమైన అంజనాద్రి పై వెలసిన జపాలి దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. హనుమంతుడిని హనుమాన్ జయంతి వేళ భక్తులందరికీ ఆ హనుమంతుడి ఆశీస్సులు లభించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, హథీరాంజీ మఠం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధి మా లక్ష్యం- మన్నెంపల్లి శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి



బీసీల అభివృద్ధి మా లక్ష్యం అని పట్టణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నెంపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు మంగళవారం బీసీ సమ్మేళన సమావేశాన్ని ఆయన అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా మన్నెంపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అడుగుజాడలో నడుస్తూ బీసీల అభివృద్ధికి దోహదపడతామని వారిని ఆర్థికంగా రాజకీయపరంగా చైతన్యం పరిచే విధంగా ముందు ముందు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పురుషోత్తం గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి వెంకట్ స్వామి యాదవ్ తన్నీరు బ్రహ్మయ్య నెల్లూరు గాంధీ బాలకృష్ణ గౌడ్ వెంకటస్వామి యాదవ్ వెంకట ముని తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి నిత్యాన్నదాన పథకానికి మదన్ మోహన్ రెడ్డి దంపతులు విరాళం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి



దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి దేవస్థానానికి హైదరాబాద్ వాస్తవ్యులు మదన్ మోహన్ రెడ్డి దంపతులు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన ముచే నిర్వహించబడుచున్న నిత్యాన్నదాన పథకానికి రూ.50,116/- లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ కి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వారికి అంతరాల దర్శనము, వేద ఆశీర్వచనము ఏర్పాటు చేయడమైనది. ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.1.03 కోట్లు విరాళం

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల



ముంబైకు చెందిన శ్రీ విజయ్ రమేష్ చంద్ర అనే భక్తుడు మంగళవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1.03 కోట్లు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా ఆత్మీయ బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలిపిన పొనగంటి భాస్కర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా ఆత్మీయ బంధుమిత్రులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ సందర్భంగా తిరుపతి గ్రామ దేవత తాతయ్యగుంట గంగమ్మ తల్లి, తాళ్ళపాక పెద్ద గంగమ్మ దేవత, శ్రీ అంకాళమ్మ తల్లి దర్శనం చేసుకుని అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యం నిండాలని ప్రార్థిస్తున్నట్లు బీజేపీ సీనియర్ నాయకుడు పొనగంటి భాస్కర్ తెలిపారు. తాతయ్యగుంట గంగమ్మ తల్లి దర్శనం ఏర్పాటు చేసి, గంగమ్మ తల్లి అభిషేకం చేసిన పసుపు, కుంకుమ అందజేసిన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు, బీజేపీ నాయకుడు చంద్రశేఖర్ రాయల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాళ్ళపాక పెద్ద గంగమ్మ తల్లి దర్శనం ఏర్పాటు చేసి ఘనంగా పూలమాలతో సత్కరించి, అమ్మవారి పసుపు, కుంకుమ, తీర్థ ప్రసాదాలు అందజేసిన తాళ్ళపాక పెద్ద గంగమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు సోము వేదవతి రాయల్‌కు అభినందనలు తెలిపారు.



శ్రీ అంకాళమ్మ దేవత దర్శనం ఏర్పాటు చేసి ఘనంగా కండువాతో సత్కరించి, అమ్మవారి పసుపు, కుంకుమ, టెంకాయ, పూలు, పండ్లు, తీర్థ ప్రసాదాలు అందజేసిన శ్రీ అంకాళమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కొండా రాజమోహన్ రాయల్, అలాగే అంకాళమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు, బీజేపీ దక్షిణ మండల అధ్యక్షుడు ఆర్. దస్తగిరి రెడ్డికి హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పొనగంటి భాస్కర్ పాల్గొన్నారు.

# పుదూరు విద్యుత్ ఉపకేంద్రంలో మద్యం సేవిస్తూ విధులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పుదూరు విద్యుత్ ఉపకేంద్రాన్ని కొంతమంది షిఫ్ట్ ఆపరేటర్లు, జూనియర్ లైన్మెన్‌లు మందుబాబుల నిలయంగా మార్చేశారని స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ఉపకేంద్రంలో మద్యం సేవిస్తూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని వినియోగదారులు విమర్శిస్తున్నారు. మద్యం సేవించి విధులు నిర్వహిస్తున్న కొంతమంది షిఫ్ట్ ఆపరేటర్లు వినియోగదారులతో దురుసుగా ప్రవర్తిస్తూ, "ఉద్యోగం ఏమైనా తీసేస్తారా..?" అంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పుదూరు విద్యుత్ ఉపకేంద్రంలో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లను ప్రశ్నించాలంటేనే అధికారులు భయపడుతున్న పరిస్థితి నెలకొన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. విద్యుత్ శాఖ అధికారుల పట్ల కొంతమంది షిఫ్ట్ ఆపరేటర్లు ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ కారణంగా మద్యం సేవిస్తూ విధులు నిర్వహిస్తున్న వారిపై శాఖాపరమైన




చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి రాత్రి వేళల్లో విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు మద్యం మత్తులో విధులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్ల వ్యవహార శైలితో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి, వినియోగదారులతో అసభ్య ప్రవర్తన కారణంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొంటున్నారు. నాయుడుపేట విద్యుత్ డివిజన్ పరిధిలోని పుదూరు విద్యుత్ ఉపకేంద్రం షిఫ్ట్ ఆపరేటర్ల వ్యవహారశైలిపై కనీస విచారణ కూడా చేపట్టకపోవడం శోచనీయమని ప్రజలు అంటున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఉపకేంద్రాలు మందుబాబుల అడ్డాలుగా మారుతున్నాయని విమర్శిస్తున్నారు. వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నప్పటికీ అధికారుల స్పందన అంతంత మాత్రమేనని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో మద్యం సేవిస్తూ వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఘటనపై వెంటనే శాఖాపరమైన విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖపై ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యవహరించాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# స్విమ్స్‌లో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహణ




ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో 116వ అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్విమ్స్ ఆవరణలోని శ్రీ పద్మావతి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరుకాగా, ముఖ్య అతిథిగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి



ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, 116వ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సుల సేవలను గుర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రోగి ఆస్పత్రికి వచ్చిన క్షణం నుంచి అత్యవసర పరిస్థితుల్లో రక్తం, గాయాలు చూసి భయపడకుండా కుటుంబ సభ్యులకంటే మిన్నగా ప్రేమతో సేవలు అందించేవారు నర్సులేనని కొనియాడారు. రాత్రింబవళ్లు శ్రమిస్తూ రోగి కోలుకునే వరకు వెన్నంటే ఉండే వారి త్యాగం సాటిలేనిదని పేర్కొన్నారు. ఒకప్పుడు నర్సింగ్ విద్యకు పరిమిత అవకాశాలే ఉండేవని, ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధితో ఈ రంగం రూపురేఖలే మారిపోయాయని తెలిపారు. నర్సింగ్ అనేది కేవలం సేవ మాత్రమే కాకుండా అత్యున్నత గౌరవం, ఆర్థిక భరోసా కలిగిన వృత్తిగా ఎదిగిందన్నారు. ప్రస్తుతం ఒక్క డాక్టర్ ఉన్నచోట కనీసం 50 మంది నర్సుల అవసరం ఉంటోందని, దీనివల్ల నర్సింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు దేశ విదేశాల్లో అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు, ఆకర్షణీయమైన వేతనాలు లభిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మానవత్వంతో కూడిన సేవలను అందించాలని పిలుపునిచ్చారు. స్విమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ ఆరోగ్య సేవకులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చూపిన మార్గంలో స్విమ్స్ నర్సులు అందిస్తున్న సేవలు తిరుపతికి గర్వకారణమని పేర్కొన్నారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి. కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తమ నర్సులకు అవార్డులు ప్రదానం చేశారు. ముఖ్య, విశిష్ట అతిథులను స్విమ్స్ కళాశాల వైద్యులు, నర్సులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి. సుధారాణి, నర్సింగ్ సూపరింటెండెంట్ సి. సునీత, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు శిక్ష..!

- జరిమానా చెల్లించక పోవడంతో 7 రోజుల సాధారణ కారాగార శిక్ష విధింపు..

- రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సూచనలు..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాలు మరియు సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన బి. రమేష్ రెడ్డి అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో పట్టుబడగా, సంబంధిత కేసును తిరుపతి స్పెషల్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ క్లాస్ కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ అనంతరం నిందితుడికి మోటార్ వాహన చట్టంలోని సెక్షన్ 185(బి ) ప్రకారం జరిమానా విధించారు. అయితే విధించిన జరిమానాను చెల్లించకపోవడంతో కోర్టు నిందితుడికి 7 రోజుల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ వారెంట్ జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని తిరుపతి సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సేవల కోసం డయల్ 112 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# అంగన్వాడి కేంద్ర్రాలను పరిశీలించిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత భాయ్..!



ప్రజా భూమిప్రతినిధి, చంద్రగిరి:

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల లోని ఫకీర్ పేట,తలారిపల్లి అంగన్వాడి కేంద్రాలను మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వసంత భాయ్ పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పోషణ వాటికను పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తలకు బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని తెలియజేశారు.

# పల్లమాల అంగన్వాడీ కేంద్రానికి చేయూత



ప్రజా భూమి ప్రతినిధి చిల్లకూరు

గ్రామస్తులకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ. అంగన్వాడీ కేంద్రానికి విద్యా సామాగ్రి పంపిణీ. చిల్లకూరు మండలం పల్లమాల గ్రామానికి చెందిన గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన విద్యాసామాగ్రి మరియు వేసవికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా హోమియో మందులను మంగళవారం హనుమ జయంతిని పురస్కరించుకొని కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ నిర్వాహకులు పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని ఉపాధ్యాయిని మరియు సహాయకురాలు విజ్ఞప్తి మేరకు అంగన్వాడి కేంద్రానికి అవసరమైన చాపలు విద్యాసామాగ్రిని అందించడమే కాకుండా, ఆ కేంద్రంలో విద్యను అభ్యసించే చిన్నారులకు, గ్రామస్తులకు చికెన్ ఫాక్స్ మరియు ఇతర వేసవి కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు శోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా హోమియో మందులను అందరికీ పంపిణీ చేశారు. హనుమ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాన్ని స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, పల్లమాల అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయిని సహాయకురాలు గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు.

# తుమ్మలగుంటలో వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

## పట్టువస్త్రాలు సమర్పించిన చెవిరెడ్డి కుటుంబం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజినేయ స్వామి ఆలయంలో హను మాన్ జయంతి వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహిం చారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు సమర్పిం చారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి వేడుకలకు వస్త్ర సమర్పణ చేయడం ఆనవాయితీ. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో చెవిరెడ్డితో పాటు ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పాల్గొన్నారు.

# వన్నెకుల రాష్ట్ర డైరెక్టర్ చిన్నరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కాళహస్తి నియోజకవర్గ సీనియర్ నాయకులు, రాష్ట్ర వన్నెకులడైరెక్టర్, రేణిగుంట మండలం ఆర్.మల్లవరం నివాసి శ్రీ చిన్నారెడ్డిని మంగళవారంరోజు వారి నివాసంలో



పరామర్శించడం జరిగింది. చిన్నారెడ్డి ,పార్టీ కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన సేవలు ఎంతో విలువైనవి సుధీర్ రెడ్డి అన్నారు.. ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థించాను. వారికి అవసరమైన మెరుగైన వైద్య సహాయం విషయంలో నా వంతు పూర్తి సహకారం ఉం టుందని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి అండగా నిలవడమే నా బాధ్యతగా భావిస్తున్నాను అని కాలాస్త్రి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు.

# నీట్ పరీక్షా లీకేజ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

- ఎన్‌టిఏ ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు




ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో కష్టపడి సిద్ధమై రాసిన నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కావడం అత్యంత దురదృష్టకరమని ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని తీవ్రంగా విమర్శించారు. రెండు సంవత్సరాలు కష్టపడి చదివి, కోచింగ్ సెంటర్లకు వేలాది రూపాయలు ఖర్చు చేసి, కుటుంబాల ఆశలను భుజాన వేసుకొని విద్యార్థులు పరీక్షలకు హాజరైతే... చివరికి పేపర్ లీకేజ్ పేరుతో వారి ఆశలనునాశనం చేయడం అన్యాయమన్నారు. ఒక పరీక్ష కోసం విద్యార్థులు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వారి కష్టం వృథా అవుతోందనిఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లే మళ్లీ అదే పరిస్థితి వచ్చిందన్నారు. పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైన ఎన్‌టిఏ ఏజెన్సీ విద్యార్థుల నమ్మకాన్ని కోల్పోయిందని, వెంటనే ఆ సంస్థను రద్దు చేయాలి డిమాండ్ చేశారు

# నడివీధి గంగమ్మను దర్శించుకున్న చిత్తూరు ఎస్పీ తుషార్ డూడి



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు పట్టణంలో ప్రారంభమైన శ్రీ గంగమ్మ జాతర సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ నడివీధి గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఎస్పీకి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు పట్టణ ప్రజలకు గంగమ్మ జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, భక్తి శ్రద్ధలతో జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయని, ప్రజలు దీనిని గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. జాతర ముగిసే వరకు పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు. భక్తుల రక్షణార్థం పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జాతర ప్రాంతాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, పిక్‌పాకెటింగ్, ఆకతాయిల వెకిలి చేష్టలు మరియు ఇతర అవాంఛనీయ ఘటనలను నివారించేందుకు నిష్ణాతులైన క్రైమ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతున్నామని వెల్లడించారు.



# శ్రీకాళహస్తి మున్సిపల్ సిబ్బందికి ఉత్తమ సేవలు గాను

## సేవ పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అంకితభావంతో పనిచేసి, ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ సిబ్బందికి ఈరోజు 'సేవా పురస్కారాలు' అందజేసి, పట్టు



వస్త్రాలతో ఘనంగా సన్మానించడం జరి గింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పురపా లక సంఘాల్లో శ్రీకాళహస్తి 7వ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణం. పట్టణ పరిశుభ్రత (శానిటేషన్ ) నుండి పన్నుల వసూళ్ల వరకు ప్రతి విభాగంలోనూ నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులు మరియు సిబ్బంది కృషి ఎంతో అభినందనీయం. మన పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో వీరి పాత్ర ఎంతో కీలకం. ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో కూడా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలందించాలని కోరుకుంటున్నాను. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ మన ప్రభుత్వం ఎల్లప్పుడూ సముచిత గౌరవం కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు మార్కెట్ చైర్మన్ చెంచయ్య నాయుడు. పట్టణ అధ్యక్షులు విజయకుమార్. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్. నాయకులు అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో మెరిసిన కందులవారిపల్లి: క్లైమేట్ యాక్షన్ అవార్డులోదేశంలోనేనంబర్ వన్..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

గ్రామ స్వరాజ్య పాలనలో తిరుపతి జిల్లా మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ తాజాగా ప్రకటించిన 'నేషనల్ పంచాయత్ అవార్డ్స్--2026'లో చంద్రగిరి మండలానికి చెందిన కందులవారిపల్లి గ్రామ పంచాయతీ అద్భుత విజయాన్ని సాధించింది. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నివారణ దిశగా అసాధారణ పనితీరు కనబరిచినందుకు గాను "క్లైమేట్ యాక్షన్ స్పెషల్ పంచాయత్ అవార్డు" విభాగంలో ఈ గ్రామం దేశవ్యాప్తంగా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. పర్యావరణ హితమైన కార్యక్రమాల అమలు, వాతావరణ మార్పుల వల్ల కలిగే విపత్తులను తట్టుకునేలా గ్రామ రూపురేఖలను మార్చడంలో కందులవారిపల్లి ప్రదర్శించిన నిబద్ధతకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. ముఖ్యంగా హరిత ఇంధన వినియోగం, పచ్చదనం పెంపొందించడం, కాలుష్య నియంత్రణ చర్యలు వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ఈ పంచాయతీ దేశంలోని ఇతర రాష్ట్రాల పంచాయతీల కంటే ముందువరుసలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాది దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఈ ఎంపికను ఖరారు చేసింది. పలు వడపోతల తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక చిన్న గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో తొలి స్థానాన్ని సాధించడం రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచింది. గ్రామస్థుల భాగస్వామ్యంతో అభివృద్ధిని, ప్రకృతిని సమన్వయం చేస్తూ కందులవారిపల్లి పంచాయతీ సాధించిన ఈ విజయం ఇప్పుడు దేశంలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. జూన్ నెలలో ఢిల్లీలో జరగనున్న అధికారిక వేదికపై ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు సమాచారం.

# 15న చేపట్టిన గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి

## -సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో సిపిఐ, ఏపీవ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు పరిశీలిస్తూ కూలీలతో మాట్లాడుతూ కూలీలహక్కుల కోసం ఈ నెల 15న చేపట్టిన గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య తెలిపారు ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, పెద్దయ్య మాట్లాడుతూ పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ ఎలా నిర్వీర్యం చేసి పేదల నోట్లో మట్టి కొట్టాలో మోడీ ప్రభుత్వం వి బి జి రామ్-జి , అన్ని కొత్త బిల్లును ఎటువంటి ప్రజా చర్చ లేకుండా పార్లమెంటు ఉభయ సభల్లో మూజువాని ఓటుతో ఆమోదించింది. ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు తీవ్రం నష్టం తప్ప, ఒరిగేదేమీ ఉండదు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు, రాష్ట్రాలు 10 శాతం ఉపాదానికి నిధులు భరాయించేవి. అలాగే పని కోరిన 15 రోజుల లోపల పని కల్పించే విధంగా ఊర్లో గ్రామసభల ద్వారా పనులు ఎంపిక చేసుకునే విధంగా ఉండేది. ఇప్పుడు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరు తొలగిస్తూ,వి బి జి రాంజీ కొత్త పేరుతో వచ్చిన పథకం చట్టబద్ధత లేకుండా చేస్తూ ఉపాధి హామీకి నిధులు రాష్ట్రాలు 40 శాతం బరాయిస్తే కేంద్రం 60 శాతం నిధులు బరాయిస్తుందట, రాష్ట్రాలు 40 శాతం భరాయించ లేకపోతే ఆ రాష్ట్రానికి కేంద్రం 60 శాతం నిధులు మంజూరు చేయదు. ఇలా కొత్త కొత్త లింకులు పెడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేయాలని ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం చూస్తున్నది. పోరాటలతో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తూ అఖిల 200 రోజులు పని దినాలు పెంచి, రోజు వేతనం 700 చేసి, ఉపాధి కూలీలకు పనుల వద్ద మౌలిక వసతులు కల్పించాలని ఇప్పుడు తెచ్చిన కొత్త పథకాన్ని రద్దు చేయాలని చెప్పి ఈ నెల 15న గ్రామాలలో ఆందోళనకు సిపిఐ, ఞావ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగినది. ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామాలలో ఈనెల 15 జరుగు ఆందోళన విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి, బాలు, నడిపి నారాయణ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సురేంద్ర, వెంకటేష్, బాల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రానికి నూతన వైభవం - రూ.28 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం

## - ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా గండి అభివృద్ధి - మహా కుంభాభిషేకంలో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట

పాపాఘ్ని నదీ తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం అత్యంత పవిత్రమైనదని, పురాణాల ప్రకారం శ్రీరామచంద్రుడే స్వయంగా ఈ స్వామి విగ్రహాన్ని మలిచారనే ప్రతీతి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చక్రాయపేట మండలం మారెళ్లమడక గ్రామంలోని గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో నిర్వహించిన మహా కుంభాభిషేక మహోత్సవాలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉందన్నారు. గండి ఆలయ పునర్నిర్మాణం, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం మొత్తం రూ.28.05 కోట్లు వెచ్చించిందన్నారు. ఇందులో దేవాదాయ శాఖ నుంచి రూ.23.49 కోట్లు, ఆలయ నిధుల నుంచి రూ.4.56 కోట్లు వినియోగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆలయానికి ఏటా రూ.5.62 కోట్ల ఆదాయం వస్తోందని, స్వామివారి పేరిట రూ.9.47 కోట్లు ఫిక్సెడ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయని పేర్కొన్నారు. వైదికవిలువలకు అనుగుణంగా నిర్మించిన ఈ ఆలయం భక్తులకు సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని అందించనుందన్నారు. భవిష్యత్తులో గండి క్షేత్రాన్ని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలోని దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం భారీ ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. కామన్ గుడ్ ఫండ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 706 ఆలయాల అభివృద్ధి కోసం రూ.832 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో 5 వేల భజన మందిరాల నిర్మాణానికి రూ.750 కోట్లు కేటాయించామని తెలిపారు. ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలు సక్రమంగా నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6,170 ఆలయాలకు ప్రతి నెలా అర్చకుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 63 ఆలయాల అభివృద్ధికి రూ.53.36 కోట్లు, 79 భజన మందిరాల నిర్మాణానికి రూ.12.95 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ ధర్మకర్తల మండళ్ల నియామకాలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. హిందూ సనాతన ధర్మ పరిరక్షణకు, దేవాలయాల పూర్వ వైభవ పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బుధవారం నుంచి గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారిఆలయం భక్తుల దర్శనార్థం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, టిడిపి రాష్ట్ర జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, పాలకమండలి సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.







# పేర్ని నాని వ్యాఖ్యాలను ఖండించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి,పులివెందుల




పేర్ని నాని నరేంద్ర మోడీ నీ ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తాలూకా అధ్యక్షుడు నవీన్, శ్రీరాములు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా దేశ ప్రయోజనాల కోసమేనని వారు అన్నారు. అలాంటి నాయకుడిపై అవగాహన లేకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రధాని భద్రతా వ్యవస్థ, కేంద్ర భద్రతా ప్రోటోకాల్‌లు ఎంత కీలకమైనవో తెలియకుండా వైసీపీ నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదని వారు విమర్శించారు. దేశ ప్రధానిపై మాట్లాడే ముందు కనీస రాజకీయ పరిజ్ఞానం, బాధ్యత ఉండాలని వారన్నారు. రాజకీయ లాభాల కోసం దేశ నాయకత్వాన్ని అవమానించే విధంగా మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని వారన్నారు.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పాలనలో అనేక తప్పిదాలు జరిగాయని, ప్రజలు ప్రస్తుతం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారన్నారు . అభివృద్ధి, ఉద్యోగాలు, సంక్షేమం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన నాయకులు, తమ వైఫల్యాలను మర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ పై విమర్శలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు.రాబోయే ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సంపాదించి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని, అనవసర విమర్శలు చేసి రాజకీయ ప్రయోజనం పొందాలని చూడటం వల్ల ఉపయోగం లేదని వారు స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని మోడీ పై మాట్లాడే స్థాయికి వైసీపీ నాయకులు ఇంకా ఎదగలేదని వారు ఘాటుగా వ్యాఖ్యానించారు.దేశ ప్రయోజనాలు, జాతీయ భద్రత , ఆర్థిక అభివృద్ధి విషయంలో ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయా లకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఇస్తుందని వారు తెలిపారు. దేశ నాయకత్వాన్ని అవమానించేలా మాట్లాడే వారిపై ప్రజలు తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని వారు పేర్కొన్నారు.

# సత్యవేడు పట్టణంలో పలుచోట్ల సిమెంటు రోడ్డు గుంతలు పూడ్చివేత

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.




తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణం నేతాజీ రోడ్డు మార్గంలో సిమెంటు రోడ్డుకు పలుచోట్ల ఏర్పడ్డ గుంతలను పూడ్చి వేశారు."అబ్బో గుంత పడితే అంతే" అన్న శీర్షికన రెండు రోజుల క్రితమే పత్రికల్లో వార్తా కథనం ప్రచురితము కావడంతో దీనిపై నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి స్పందించారు. ఈ నేపథ్యంలో పట్టణంలో బుధ,గురువారంలో జరగనున్న గంగ జాతరను పురస్కరించుకుని శంకర్ రెడ్డి సూచన మేరకు స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి,నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మురళి( చికెన్ చిన్న) ఆధ్వర్యంలో టిడిపి నాయకులు సునీల్ జైన్,సంతోష్ కుమార్ తదితరుల పర్యవేక్షణలో మంగళవారం పట్టణంలోని శ్రీకాళహస్తి మార్గం నాయుడు హోటల్ సమీపంలో సిమెంట్ రోడ్డు గుంతలను సిమెంట్ కంకర మిక్సింగ్తో పూడ్చి వేశారు.అలాగే చెన్నై మార్గంలో తమిళనాడు సరిహద్దు వద్ద బావులుగా తలపిస్తున్న గుంతలను కంకర డస్ట్ మిక్సింగ్తో పూడ్చి పటిష్టం చేశారు.దీంతో పట్టణంలో పలుచోట్ల ఏర్పడ్డ గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు తొలగించడం పట్ల పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర

## పులివెందుల పురవీధులు కాషాయమయం

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆంజనేయ స్వామి ఆలయ పున ప్రారంభం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మూడు రోజుల నుండి కొనసాగు తున్న విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా పంచాంగం రామ కుమార్ శర్మ, అర్చకులచే వేద పండితుల మంత్రోచ్చారణలతో హోమాలు, యాగశాల పూజ లు, గణపతి పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి విగ్రహాన్ని శుద్ధ జలాలతో అభిషేకం చేసి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమస్తది తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర




పట్టణంలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపం లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ శోభాయాత్రను హిందూ ఐక్యవేదిక ఆధర్వంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. శ్రీరామ దూత హనుమంతుడి విగ్రహాన్ని ఒక ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి శోభయాత్ర కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ శోభయాత్రలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి పూల అంగళ్లు మీదుగా పాత బస్టాండ్ వరకు హనుమాన్ శోభయాత్రను నిర్వహించారు. జైశ్రీరామ్ నినాదాలతో పట్టణం మార్మోగిపోయింది. ఈ శోభాయాత్రలో చిన్నారుల కోలాటం పలువురిని ఆకట్టుకుంది. చిన్న పెద్ద తేడా లేకుండా చిన్నారులు,యువకులు, వృద్ధులు, మహిళలు భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నారు

## హనుమాన్ శోభాయాత్రలో గట్టి బందోబస్తు

పులివెందులలో కొత్త బస్టాండ్ ఆంజనేయ స్వామి వద్ద నుంచి చేపట్టిన హనుమాన్ శోభాయాత్రలో డి. ఎస్. పి మురళి నాయక్ ఆదేశాల మేరకు సీఐ శ్రీరామ్ ఎస్ఐలు మధుసూదన్ రెడ్డి,తిమోతిలు పోలీస్ సిబ్బందితో కలిసి గట్టి బందోబస్తు నిర్వహిం చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బైక్ ర్యాలీని రద్దు చేశారు.

# అడ్డగుట్ట ఆంజనేయ స్వామి దేవస్థానానికి నిధులు కేటాయించండి

## –దేవాదాయ శాఖమంత్రిని కలిసిన మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



గండిలో జరుగుతున్న కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం,హనుమాన్ జయంతి సందర్భంగా గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మంగళవారం గండి దేవస్థానం గెస్ట్ హౌస్ లో పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,( బీటెక్ రవి) మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకట రామిరెడ్డి లు కలిసి ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ పల్లె గ్రామ సమీపంలో 60 సంవత్సరాల పురాతన ఆంజనేయ స్వామి దేవాలయం ఉందని గుడికి సంబంధించి కాంపౌండ్ కు, కళ్యాణ మండపానికి ఇతర వాటికి నిధులు కేటాయించాలని ఆయనను కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చర్చి అభివృద్ధికి సహకారం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మండల కేంద్రమైన కలసపాడు లో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పిజి పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయాన్ని ఏపీఎస్పీడీసీఎల్ డిఇఇ బైరి రవికుమార్ సందర్శించారు. చర్చి కమిటీ సభ్యులతో పలు అంశాలపై చర్చించారు. శివాలయం దగ్గర ఉన్న100 కెవి విద్యుత్ నియంత్రికను పునరుద్ధరిస్తామన్నారు. నూతనంగా వచ్చిన డిఇఇ బైరి రవికుమార్ ని చర్చి కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్. సింగమల ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్,పెద్దిటీ సైమన్ సత్యబాబు,పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న కుమార్, కారు.జె.ప్రవీణ్ కుమార్, చిన్నకందుకూరి రిచర్డ్స్, డిపార్ట్మెంట్ కాంట్రాక్టర్ జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

## -ఆంజనేయ స్వామి ఆలయాలలో అన్నదానం

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి దేవాలయం, పాత మార్కెట్ లో ఉన్న పడమట ఆంజనేయస్వామి దేవాలయం, పార్నపల్లె రోడ్డు లో ఉన్న కోతి సమాధి, బ్రాహ్మణ పల్లె గ్రామంలో వెలిసిన అడ్డగుట్ట ఆంజనేయ స్వామి, కదిరి రోడ్డు లోని అభయ ఆంజనేయ స్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు ఆంజనేయస్వామి విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూలతో అలంకరించి కుంకుమార్చన ఆకు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు హనుమాన్ చాలీసాను పటించారు.ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించు కుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అన్ని ఆలయాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాత మార్కెట్ లో ఆంజనేయ స్వామి వద్ద నిర్వహించిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది.తూర్పు ఆంజనేయ స్వామి కడియాల లక్ష్మీనారాయణ, కడియాల జనార్ధన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంగనపల్లె మురళి, హరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర సమాచారంతో జనగణన

ప్రజాభూమి పోరుమామిళ్ల :



జనగణనలో ఎన్యుమరేటర్లు సమగ్ర సమాచారాన్ని సేకరిం చాలని తహసిల్దార్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల ములోని రంగసముద్రం పంచాయతీలో జరుగుతున్న జనగణనను ఆయన పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూకుటుంబాలకు సంబంధించి గృహ గణనను త్వరగా పూర్తిచేయాలని సూచించారు.ప్రతిఎన్యూమరేటర్‌రోజు 30 తగ్గకుండా పూర్తి చేయాలన్నారు. సూపర్వైజర్ల సైతం నిరంతరం పర్యవేక్షిస్తూ పూర్తయ్యాలా చూడాలన్నారు. ప్రభుత్వం అందించిన గుర్తింపు కార్డులను ధరించి ప్రజలకు విషయం తెలియజేసి సమాచారాన్ని సేకరించాలని కోరారు. కార్యక్రమములో ఏఎస్ఓ సద్దాం హుస్సేన్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా హనుమాన్,జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట మండలం గుత్తి వారి పల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా గుత్తి వారి పల్లి లోని వీరాంజనేయ స్వామి దేవాలయం లో తెల్లవారు జామున స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గోపూజ చేసి హోమాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో కోలాటాలు, చెక్కభజనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు ,ఆలయ కమిటీ సభ్యులు , భక్తులుతదితరులు పాల్గొన్నారు



# ప్రజల పక్షాన కేడీసీసీ బ్యాంకు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాపామర్రులో చలివేంద్రం ప్రారంభం..

మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన స్ఫూర్తితో, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు (KDCC) పామర్రు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. మండుతున్న ఎండల్లో బాటసారులకు, ప్రజలకు ఆయన స్వయంగా చల్లని నీరు, మజ్జిగ పంపిణీ చేశారు.సేవా దృక్పథం అభినందనీయంఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లా డుతూ.. కేడీసీసీ బ్యాంకు కేవలం ఆర్థిక లావాదేవీలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయడం ద్వారా బ్యాంకు తన ప్రత్యేకతను చాటుకుంటోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు మరియు బ్యాంకు అధికారులు పాల్గొన్నారువల్లూరుపల్లి గణేష్ (కృష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు)జన్ను శోభనబాబు (వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్)తాడిశెట్టి నరేష్ (జనసేన పామర్రు మండల బాధ్యులు)బి. గణేష్ కుమార్ (జిల్లా సహకార ప్రాజెక్టు కణం సహాయ ప్రధాన నిర్వాహకులు)యు. పరమేశ్వరి (శాఖ నిర్వాహకురాలు), బి. లీల ప్రసాద్ (పర్యవేక్షకులు)ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితో పాటు 11 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఛైర్పర్సన్లు, సీఈఓలు మరియు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నాపురంలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్

మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సేవా స్ఫూర్తితో, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ ఆదేశాల మేరకు చిన్నాపురంలో చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మార్గదర్శకత్వంలో, బ్యాంక్ సీఈఓ శ్యామ్ మనోహర్ పర్యవేక్షణలో కేడీసీసీ బ్యాంక్ చిన్నాపురం శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ప్రజాసేవే లక్ష్యంగా..రైతులు, కూలీలు, ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేలా చల్లని తాగునీరు, మజ్జిగ పంపిణీని ప్రారం భించారు. ఈ సేవా కార్యక్ర మాన్ని మండల పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, పంచాయతీ అధ్యక్షుడు కాగిత గోపాల రా వు, ఉపాధ్యక్షుడు కత్రం నంచారయ్య, గ్రామ పార్టీ నాయకులు మరియు అన్ని పీఏసీఎస్ అధ్య క్షులు కలిసి ప్రారంభించారు.సమాజానికి ఉపయోగకరమైన సేవలుఈ సందర్భంగా చిన్నాపురం శాఖ మేనేజర్ పి. ఫణికృష్ణ మరియు బ్యాంక్ సిబ్బంది స్వయంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఇవి సమాజానికి ఎంతో అవసరమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో డప్పు కళాకారుల ప్రదర్శన గోడపత్రిక ఆవిష్కరణ



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలను పురస్కరించుకొని, ఈనెల 17వ తేదీన విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో భారీ ఎత్తున డప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను (పోస్టర్) కృష్ణాజిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు ఘనంగా ఆవిష్కరించారు.కళాకారులందరూ భాగస్వాములు కావాలిఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు కూనపరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా డప్పు కళాకా రుల నైపుణ్యాన్ని చాటిచెప్పేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని డప్పు కళాకారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఫలాలు అందరికీ చేరాలిఅంబేద్కర్ జయంతి కోఆర్డినేటర్ మరియు బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు హరి ప్రకాష్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కేవలం ప్రదర్శన మాత్రమే కాద ని, ప్రభుత్వం తరపున డప్పు కళాకారులకు అందే వివిధ ప్రయోజనాలు మరియు పథకాల గురించి అవగాహన కల్పించే వేదిక అని పేర్కొన్నారు. ప్రతి కళాకారుడు ప్రభుత్వం అందించే ఫలా లను అంది పుచ్చుకోవాలన్నదే తమ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.పాల్గొన్న ముఖ్య నాయకులు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కురుమద్దాలి ఫణి కుమార్, మట్ట ఝాన్సీ, వి. ప్రసాద్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఏకుల విజయేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం గజేంద్ర, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మరాజు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మద్దుల మధుబాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఫోక్సో చట్టంపై బాలలకు అవగాహన

ప్రజాభూమి నందిగామ :



చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో అంగ న్వాడి ఆధ్వర్యంలో కిషోర్ వికాస కార్యక్రమం నందు నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఇష్రత్ బాలలకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ ఇష్రత్ మాట్లాడుతూ మగ పిల్లలు కూడా ఫోకస్ చట్టంపై అవగాహన పెంచుకోవాలని ఫోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని పదేనిమిది ఏళ్ల లోపు వయసు గల పిల్లలపై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ చట్టం 2012 అమల్లో ఉందని తెలిపారు. ఏదైనా ఫిర్యాదులు చేయడానికి దగ్గరలోని పోలీస్ స్టేషన్ కానీ 10 98 చైల్డ్ హెల్ప్ లైన్ ఫోన్ చేయొచ్చు అని తెలిపారు. పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా ఈ చట్టం పై అవగాహన అవసరం అన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పు వేస్తే గమనించి కౌన్సిలింగ్ చేయాలని పేర్కొన్నారు. పిల్లల భద్రత విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కి వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై విషం చిమ్మితే సహించేది లేదు మంత్రి కొల్లు రవీంద్ర



**ఐదేళ్ల అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదు**
**అమరావతిపై జగన్ రెడ్డివి కుళ్లు రాజకీయాలు**
**దండుపాళ్యం గ్యాంగ్ కుట్రలను తిప్పికొడతాం**
**మచిలీపట్నంలో ధ్వజం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక మాజీ సీఎం జగన్ రెడ్డి నీచమైన కుట్రలకు తెరలేపారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. మంగళవారం మచిలీపట్నంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వైకాపా తీరుపై నిప్పులు చెరిగారు.అమరావతి రైతులపై పైశాచికత్వం గత ఐదేళ్ల పాలనలో అమరావతి రైతులపై జగన్ ప్రభుత్వం చేయని అరాచకం లేదని మంత్రి గుర్తు చేశారు.ప్రజా రాజధానిపై కుట్రలు చేసి, మూడు ముక్కలాట ఆడి ప్రజల మధ్య చిచ్చు పెట్టారు.భూములిచ్చిన రైతులపై లాఠీలతో దాడి చేయించి, మహిళలను బూటు కాళ్లతో తన్నించిన చరిత్ర జగన్‌ది. నాడు అమరావతిని శ్మశానం అన్న నోళ్లే, ఇప్పుడు పారదర్శకంగా జరుగుతున్న ప్లాట్ల కేటాయింపుపై విషం చిమ్ముతున్నాయని ధ్వజమెత్తారు.ప్యాలెస్ ల సంస్కృతి – దోపిడీ పాలనజగన్ రెడ్డి తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని బెంగళూరు, లోటస్ పాండ్, తాడేపల్లిలో భారీ ప్యాలెస్‌లు కట్టుకున్నారని, పేదల ఇళ్లను కూల్చిన అరాచకవాది అని మంత్రి విమర్శించారు. రుషికొండను బోడిగుండు కొట్టి రూ.600 కోట్లతో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారని ఎద్దేవా చేశారు. సాక్షి మీడియాకు యాడ్స్ పేరుతో రూ.500 కోట్లు, సర్వే రాళ్లపై బొమ్మల కోసం రూ.700 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు.మూడు ప్రాంతాల అభివృద్ధిపై కూటమి దృష్టిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం పరుగులు పెడుతోందని మంత్రి తెలిపారు. కియా, డ్రోన్స్, డిఫెన్స్ తయా రీ సంస్థలు, రాయల్ ఎన్‌ఫీల్డ్ రాక.భోగాపురం విమానాశ్రయం, గూగుల్ డేటా సెంటర్, ఆర్సె లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్.కోస్తా: అమరావతి నిర్మాణం, మచిలీపట్నం పోర్టు అభివృద్ధి, రైల్వే లైన్ డీపీ ఆర్ సిద్ధం.మోదీపై వ్యాఖ్యలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారుప్రపంచంలోనే శక్తివంతమైన నాయకుడైన ప్రధా ని మోదీ గురించి, ఆయన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను కలవడం గురించి వైకాపా నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.

# సుల్తానగరం ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా హనుమత్ జయంతి

స్వామివారిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం పరిధిలోని సుల్తానగరం శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో హనుమత్ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. దేవస్థానానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో



ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమంతుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, మచిలీపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పాల్గొన్న వారిలోకుంచె నాని (దుర్గాప్రసాద్): మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్.కాగిత వెంకటేశ్వరరావు: మండల పార్టీ అధ్యక్షులు.మోటమర్రి బాబా ప్రసాద్: మాజీ మున్సిపల్ ఛైర్మన్.వీరితో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం హనుమ నామస్మరణతో మారుమోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేపట్టారు.

# నిద్రమత్తులో ఆర్ అండ్ బి అధికారులు

అధ్వాన పరిస్థితిలో ప్రభుత్వ బంగ్లా రహదారి

ప్రజాభూమి నందిగామ :



నందిగామ పట్టణ పరిధిలో గల ప్రభుత్వ బంగ్లా రహదారి అధ్వాన పరిస్థితి ని నెలకొంది. ఏ ప్రభు త్వ అధికారి గానీ నాయకులు గానీ వేచి ఉండ దానికి ఏవైనా మీటింగులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ బంగ్లాలో నిర్వహించాల్సిందే. కానీ బంగ్లా ఉంది సరే సరైన రోడ్డు ఎక్కడ..పట్టణంలో అతి ముఖ్యమైన ప్రభుత్వ బంగ్లా రహదారి ఇంత అధోగతి పరిస్థితుల్లో ఉంది అంటే మిగతా రోడ్ల పరిస్థితి ఏంటో అంటున్న వాహనదారులు.నిత్యం నందిగామ పట్టణంలో ప్రజా అవసరాలలో అతి ముఖ్యమైన త్రాగునీటిని వెళ్లి తెచ్చుకోవాలి అంటే ఆ రోడ్డులో వెళ్లాల్సిందే ఆ రోడ్డులో త్రాగు నీటిని తీసుకొని రావడం పోవడంలో నిస్సహానానికి గురవుతున్న వాహనదారులు.ప్రభుత్వ బంగ్లా రహదారిలో నిత్యం వాటర్ ట్యాంకర్లు వెళుతూ ఉంటాయి కానీ టాంకర్ లో సగం నీళ్లు నేలపాలు సగం నీళ్లు ప్రజల పాలు అన్న రీతిలో అధోగతి రోడ్డు... ఈ రోడ్డులో ఆ డాక్టర్ డ్రైవర్లు ప్రయాణం చేయాలంటే ఒళ్లంతా హునాం, నడుము నొప్పులు అని సతమతం అవుతున్నారు. ప్రభుత్వాలు మారుతూ పాలకులు మారుతున్న గత కొన్ని సంవత్సరాలు గా మారని ప్రభుత్వ బంగ్లా రహదారి రోడ్డు పరిస్థితి...అధికారులు నాయకులు ఎందుకు ఈ రోడ్డుపై నిస్సహనం చూపుతూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనికి తోడు అదే రోడ్డులో మున్సిపల్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి పైప్ లైన్ లీకేజీ కొరకు తవ్విన గుంతలు, ఇప్పటికే పట్టణంలో పలుచోట్ల గుంటల తవ్వి వదిలేస్తున్నారు అని నందిగామ పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయినా కానీ ఈ మున్సిపల్ శాఖ అధికారులు తవ్విన గుంటలను నెలల తరబడి అలాగే ఉంచి రోడ్లను సర్వనాశనం చేస్తున్న వైనం... ప్రభుత్వ అధికారులకు నాయకల కు ఆ రోడ్డులో ప్రయాణించేటప్పుడు ఆ రోడ్డు పరిస్థితిని ఎందుకు పట్టించుకోవడం లేదు అని వాహనదారులు వాపోతున్నారు.రోడ్డు ఇంత అద్వాన స్థితిలో ఉన్న చూసి చూడనట్లు చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు నాయకులు స్పందించి వాహనదారులకు వాటర్ ట్యాంకర్ డ్రైవర్లకు ఎటువంటి సమస్య లేకుండా రోడ్డు వేయవలసిందిగా కోరుతున్నారు.

# యువతకు నైపుణ్య శిక్షణ.. ఉపాధియే లక్ష్యం

రూ. 200 కోట్లతో ఐటిఐల ఆధునీకరణకు శ్రీకారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

జిల్లాలోని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఐటిఐ (ITI)లను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో ఐటిఐ, పరిశ్రమలు మరియు నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు.ప్రధాని సేతు పథకం: రూ. 200 కోట్ల వ్యయంతో పారిశ్రామిక శిక్షణ సంస్థల (ITI) బలోపేతం.నిధుల వాటా: కేంద్ర ప్రభుత్వం (50%), రాష్ట్ర ప్రభుత్వం (33%), పారిశ్రామిక భాగస్వాములు (17%).శిక్షణా కేంద్రాల ఏర్పాటువిజయవాడలో ఆధునికరించిన ఉపాధి శిక్షణ హబ్.గుడివాడ, నూజివీడు, నిజాంపట్నాలలో నైపుణ్య క్లస్టర్ల ఏర్పాటు.దరఖాస్తుల ఆహ్వానం: ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 18వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా యువతను సిద్ధం చేయాలి. వన్ డిస్ట్రిక్ట్ వన్ స్కిల్ ప్లాన్ కింద 8 ప్రధాన రంగాలలో యువతకు శిక్షణ ఇచ్చి, వంద శాతం ఉపాధి లభించేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి అని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారుజిల్లాలో కౌశలం పథకం కింద 60 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఇప్పటికే 10 వేల మంది పరీక్షలు పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారు. వీరిలో 1480 మందికి ప్రముఖ కంపెనీల నుండి ఇంటర్వ్యూ కాల్స్ వచ్చాయని, అర్హులైన ప్రతి యువతీ యువకుడికి ఉపాధి దక్కాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం. ఆర్. వెంకటరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి నరేష్, ఉపాధి కల్పనాధికారి బ్రహ్మం, సీడ్యాప్ ప్రతినిధి కవిత, నాక్ ఏడి పవన్ కుమార్, ఐటిఐ ప్రిన్సిపాల్ మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కొక్కిలిగడ్డ వారి ఇంట పెళ్లి సందడి



**కనుల పండువగా జ్యోతి - ప్రసాద్‌ల వివాహ వేడుక.. సందడిగా రిసెప్షన్‌తరలివచ్చిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ ఆక్వా దిగ్గజాలు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో వైభవంగా జరిగిన పరిణయం..అతిథులకు సాదర స్వాగతం పలికిన కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు.. పర్యవేక్షణ అమోఘం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణాజిల్లా బందరు మండలం పెదపట్నం శివారు గొల్లగూడెం గ్రామం ఒక అపురూప వేడుకకు వేదికైంది. ప్రముఖ ఆక్వా రంగ నిపుణులు, వ్యాపారవేత్త కొక్కిలిగడ్డ చంద్రశేఖర రావు కుమార్తె జ్యోతి,



ప్రసాద్‌ల వివాహ అనంతరం సోమవారం జరిగిన రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా, అంగరంగ వైభవం గా నిర్వహించబడింది. బంధుమిత్రుల కోలాహలం, ప్రముఖుల సందడితో గొల్లగూడెం పురవీధులన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ఆక్వా రంగం ఏకమైన వేళ.. ఆక్వా రైతుగా,ఆక్వా ఫీడ్ మరియు మెడిసిన్ రంగంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న చంద్రశేఖర రావుకు ఉన్న సుదీర్ఘ అనుభవం, పరిచయాల నేపథ్యంలో ఈ వేడుకకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆక్వా దిగ్గజాలు తరలివచ్చారు. ప్రముఖ కంపెనీల సీఈఓలు, మేనేజింగ్ డైరెక్టర్లు, టెక్నీషియన్లు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆక్వా బిజినెస్ నెట్‌వర్క్ అంతా ఒకే చోట చేరడంతో ఈ వేడుక ఒక వ్యాపార సమ్మేళనాన్ని తలపించింది.రాజకీయ ప్రముఖుల వెల్లువఈ శుభకార్యానికి రాజకీయ రంగం నుండి భారీగా స్పందన లభించింది. రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్, జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ, కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు విచ్చేసి నూతన దంపతులను దీవించారు. దాసి విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరి, తలారి సోమశేఖర్, బసవాని ఏడుకొండలు, చేబోయిన సత్యనారాయణ, హరి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. వారితో పాటు గడిదేశి డేవిడ్ రాజు, వింగ్స్ అండ్ డౌట్ రిచ్ ఫౌండేషన్ ఛైర్మన్ పాతపాటి దేవా, మరియు పార్టీలకతీతంగా అనేకమంది నాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో అనంత సురేష్, హరి, మాదివాడ రాము కూటమి నాయ కులు, తదితర ప్రముఖులు హాజరై చంద్రశేఖర రావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు ప్రత్యేక పర్యవేక్షణఈ భారీ వేడుకలో వధువు చిన్నాన్న కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయం. వచ్చిన ప్రతి అతిథినీ సాదరంగా ఆహ్వానిస్తూ, ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. అతిథుల మర్యాదల నుండి విందు ఏర్పాటు వరకు ప్రతి విషయంలోనూ ఆయన చూపిన చొరవ వేడుక విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించింది.సాంస్కృతిక నీరాజనం – విందు వినోదంవివాహ వేడుకలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను మంత్రముగ్ధులను చేశాయి. సినీ ఫేమ్ డాన్స్ గ్రూపులు మరియు ప్రముఖ సంగీత కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వచ్చిన అతిథులందరికీ రకరకాల పిండివంటలు, నోరూరించే విందు భోజనాలతో ఘనంగా ఆతిథ్యం ఇచ్చారు. మొత్తానికి, గొల్లగూడెం చరిత్రలో ఈ వివాహ వేడుక ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని స్థానికులు కొనియాడారు.

# ఒగిసుపేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం.. డ్రైనేజీ నిర్మాణానికి మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. మంగళవారం 25వ డివిజన్ పరిధిలోని ఒగిసుపేటలో రూ. 29.39 లక్షల ఎస్సీ కార్పొరేషన్ నిధులతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఘనంగా శంకుస్థాపన చేశారు. నిధుల కేటాయింపు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. 29.39 లక్షల వ్యయంతో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించనున్నారు.మంత్రి వ్యాఖ్యలు: ప్రతి కాలనీకి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని మంత్రి స్పష్టం చేశారు. మురికినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, పరిశుభ్రమైన వాతావరణాన్ని ప్రజలకు అందించడం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, స్థానిక కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనుల పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సులే నిజమైన ప్రాణదాతలు

**కృష్ణా వర్సిటీ వీసీ ఆచార్య కె. రాంజీ కొనియాడారు**
**ఘనంగా అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రోజంతా 24 గంటల పాటు రోగుల చెంతనే ఉండి, నిరంతరం సేవలందించే నర్సులే నిజమైన ప్రాణదాతలు అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ప్రశంసించారు. మంగళవారం అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'నైటింగేల్' చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.నర్సింగ్‌కు కేరళ ఆదర్శం:అనంతరం వీసీ రాంజీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:మన దేశంలో కేరళ రాష్ట్రం నర్సింగ్ వృత్తికి నిలయమని, అక్కడ సేవను ఒక హాబీగా భావించి పని చేస్తారని పేర్కొన్నారు.కేరళకు చెందిన నర్సులు గల్ఫ్, యూరోప్ దేశాల్లో పెద్ద సంఖ్యలో సేవలందిస్తూ భారతదేశ ఖ్యాతిని చాటుతుండటం గర్వకారణమన్నారు.అత్యవసర సమయాల్లో వైద్యులు అందుబాటులో లేకపోయినా, నర్సులే సమయస్ఫూర్తితో వ్యవహరించి ఎందరో ప్రాణాలను కాపాడుతున్నారని, వారి సేవలను ఎన్నటికీ విస్మరించలేమని కొనియాడారు.పాల్గొన్న ప్రముఖులు: ఈ వేడుకలో డిప్యూటీ రిజిస్ట్రార్ మార్కండేయులు, నర్సు పద్మజతో పాటు బోధనేతర సిబ్బంది నాంచారయ్య, బ్రహ్మాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నర్సింగ్ వృత్తిలోని గొప్పతనాన్ని చాటిచెప్పిన ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# ఆక్రమణులు తొలగింపు



**రథం సెంటర్ నుంచి కాలేశ్వర మార్కెట్ వరకు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

రోడ్డుపై ఇష్టం వచ్చిన రీతిలో తమ దుకాణాల ముందు అదే విధంగా అడ్డదిడ్డంగా చిరు వ్యాపారం పేరుతో ట్రాఫిక్ సమస్యను సృష్టించే ఆక్రమణదారులపై విజయవాడ పశ్చిమ ఏసిపి దుర్గారావు విజయవాడ వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు సంయుక్తంగా సదరు ఆక్రమణలు తొలగించే కార్యక్రమం చేపట్టారు. టాక్టికల్ అర్బనిజం లో భాగం మంగళవారం స్ట్రీట్ వాక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ ఏసిపి దుర్గారావు వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర , సిఐ ఉమామహేశ్వర రావు, ఎస్సై ఓంకార్, ట్రాఫిక్ సిబ్బంది రథం సెంటర్ నుండి కేఆర్ మార్కెట్ వరకు రోడ్డును ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వివిధ రకాలైన



వస్తువులను తొలగించడమైనది. ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రయాణికులు, వాహన చోదకులు, పాదచారులు ట్రాఫిక్ సమస్య నిర్మూలనకు పోలీస్ యంత్రాంగం చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యే తలారి, తోట రామకృష్ణ ప్రత్యేక పూజలు

## కొవ్వూరులో ఘనంగా హనుమాన్ జయంతి



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

కొవ్వూరు మెరకవీధిలోని ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహ సంప్రోక్షణ కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగర్ల వీరాస్వామి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ, ఆయన సతీమణి దేవి దంపతులు ఈ ఆలయంలో సువర్చలాదేవి ఆంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అందజేసి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజానగరం నియోజకవర్గం పరిశీలకులు తోట రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై అభయ ఆంజనేయ స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. వేదాశీనిర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. స్వామివారు జగన్మోహన్ రెడ్డికి మంచి ఆయురారోగ్యాలను, శక్తియుక్తులను ఇచ్చి ప్రజా సంక్షేమానికి కృషి చేసే విధంగా మళ్లీ ఆయనను ముఖ్యమంత్రి చేసినప్పుడే ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆ విధంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారు పార్టీని దీవించి మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయ్యేవిధంగా శక్తిని ఇవ్వాలని ప్రార్థించినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో అనేక అబద్దాలకు గురైన ప్రజలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా లేకపోవడం వల్ల ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామో, ఎటువంటి మోసాలకు గురయ్యామో ఇప్పుడిప్పుడే తెలుసుకుని జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయినప్పుడే ప్రజలంతా సంక్షేమాన్ని అందుకోగలరని జగన్ కోసం ఎదురు చూస్తున్నారని జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, తోట రామకృష్ణ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కంఠమనీ రమేష్, కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, గంగాధర నాగేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, గంట్రోతు సురేంద్ర , జుట్ట ఏడుకొండలు, శివ, ఇంటి వీర్రాజు, చౌటుపల్లి వీరన్న, పెద్దేవం గ్రామ సర్పంచ్ టీగిరిపల్లి వెంకటరావు, మురుకొండ శ్రీను, బోడపాటి హనుమంతరావు, గంటా చిరంజీవి, ఉప్పులూరు సూరిబాబు, పప్పొప్పుల లక్ష్మణరావు, చామకూరి సత్యనారాయణ, అడ్డూరి సుబ్బారావు, గుబతాల సురేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# కాకినాడ -హిసార్ రెగ్యులర్ రైలు ను ప్రారంభించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

- కాకినాడ నుండి త్వరలో వారణాసి, ఢిల్లీ, జోద్ పూర్, తిరువనంతపురం కు రైళ్లు
- కాకినాడ జిల్లాలో రూ.683 కోట్లతో పలు రైల్వే స్టేషన్లు అభివృద్ధి
- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

కాకినాడ నుంచి హర్యానా రాష్ట్రంలోని హిసార్ వెళ్లే నూతన రైలును మంగళవారం ఉదయం కాకినాడ పార్లమెంట్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో జండా ఊపి ప్రారంభించారు. ఇప్పటివరకు ప్రత్యేక రైలు గా నడిచిన ఈ సర్వీసును ప్రయాణికుల డిమాండ్ మేరకు రెగ్యులర్ చేయాలని ఎంపీ ఉదయయ్ శ్రీనివాస్ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను పలుమార్లు వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో సానుకూలంగా స్పందించి రెగ్యులర్ రైలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో పలు రైల్వే స్టేషన్ల ను రూ.683 కోట్ల తో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు, అలాగే త్వరలో కాకినాడ నుంచి దేశ రాజధాని ఢిల్లీతోపాటు, ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసి, జోద్ పూర్, తిరువనంతపురం కు నేరుగా రైలు సౌకర్యం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. హిసార్ వెళ్లే రైలు ప్రతి మంగళవారం కాకినాడ నుండి బయలుదేరి చర్లపల్లి మీదుగా ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర తో పాటు ముస్లింలు పవిత్రం గా భావించే అజ్మీర్ మీదుగా సాగుతుందన్నారు.

దీంతో పాటు ప్రయాణికుల రద్దీ ని దృష్టిలో ఉంచుకొని కాకినాడ నుండి షిరిడి మధ్య నడుస్తున్న రైలులో మరిన్ని బోగిలు పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం కాకినాడ జిల్లా అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని రాబోయే రోజుల్లో కాకినాడ నుండి రైల్వే కనెక్టివిటీని మరింత పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు

## కాకినాడ జిజిహెచ్ బదిలీపై వెళుతున్న డాక్టర్ నరేంద్రకు ఘన సత్కారం.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ నుండి కాకినాడ జి జి హెచ్ కి బదిలీపై వెళుతున్న డాక్టర్ నరేంద్రని ఏరియా హాస్పిటల్ నందు గొల్లపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మంగళవారం ఏరియా హాస్పిటల్ సిబ్బంది ఘనంగా సన్మానించే డాక్టర్ నరేంద్ర సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సోమవారం ఆర్ట్ స్ట్రోక్ వచ్చిన ఒక పేషెంట్ ని ఎమర్జెన్సీకి తీసుకు వచ్చి నప్పుడు ఆసమయంలో డాక్టర్ నరేంద్ర సమయ స్ఫూర్తితో రోగికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వసంతవాడలో హనుమాన్ జయంతి మహోత్సవాలు.



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు.

ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంత వాడ గ్రామంలో గల దాసాంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి ఉత్స వాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి జయంతి పురస్కరించుకుని తమలపాకులు సింధూరం వివిధ రకాల పళ్ళతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 3:00 గంటల వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి వసంతవాడ చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# స్వచ్ఛపథం కార్యక్రమంపై నిర్లక్ష్యం వద్దు

- ఐవిఆర్ఎస్ కాల్స్ నందు నూరు శాతం సానుకూలత తేవాలి.
- త్రాగునీటి పైపులు రిపేర్లు ఉంటే తక్షణం చేపట్టండి.
- ఎస్ డబ్ల్యూ పి సి షెడ్లు వినియోగంలోకి తేవాలి.
- 5 శాతం ఇంటి పన్ను రిబేటుపై ప్రజలకు అవగాహన కల్పించాలి.
- కాజులూరు ఎంపీడీవో రాంబాబు.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

ప్రతి బుధవారం పరిసరాలు శుభ్రం చేస్తూ నిర్వహిస్తున్న స్వచ్ఛ పథం కార్యక్రమంపై నిర్లక్ష్యం వద్దని పంచాయతీ అభివృద్ధి అధికారులకు కాజులూరు మండల ఎంపీడీవో జే. రాంబాబు సూచించారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిధిలో గల పంచాయతి అభివృద్ధి అధికారులు (పంచాయతి కార్యదర్శులు) తో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ ఆయా పంచాయితీ లందు గల స్వీపర్ లు, క్లాప్ మిత్ర , ట్యాంక్ వోచర్స్, ఎలక్ట్రీషియన్ వారివారి జీతభత్యాలు సకాలంలో మంజూరు విషయంలో శ్రద్ధ వహించాలన్నారు. అలాగే ప్రతి బుధవారం రోడ్లు , పరిసరాల శుభ్రం చేస్తున్న స్వచ్ఛపథం కార్యక్రమం విధిగా నిర్వహించాలని సూచించారు ఐవిఆర్ఎస్ కాల్స్ నందు నూరు శాతం సానుకూలత తీసుకొని రావాలని సూచించారు. వేసవి దృశ్య ప్రజలకు నిత్యం అందించే త్రాగు నీటికి సంబంధించి పైప్ లైన్ రిపేర్ లు ఏమైనా ఉంటే తక్షణం చేయించాలన్నారు . ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ లు ఉపయోగంలోకి తీసుకొని రావాలన్నారు. మే నెలకు సంబంధించి ఇంటి పన్ను మీద ఉన్న రిబేట్ (5%) పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పన్నులు వసులు చేయాలని సూచించారు. గ్రీవెన్స్ లను పరిష్కరించకుంటే తోపాటు జనగణన కూడా సకాలంలో పూర్తి చేయాలనీ ఈ సమావేశం నందు చర్చించారు. ఈ సమావేశానికి డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం. సత్యనారా యణ మూర్తి , మండల పరిధిలో కార్యదర్శులు తదితరులు హాజరైయ్యారు.

# గొల్లపాలెంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## బారీగా తరలివచ్చిన భక్తులు అన్న సమారాధన.





ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో గల జర్నలిస్ట్ కాలనీ వద్ద సీనియర్ జర్నలిస్టు అనుసూరి శ్రీనివాస్ లక్ష్మీ దంపతులుచే గత సంవత్సరం నూతనంగా నిర్మించిన హనుమాన్ టెంపుల్ ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకుని మంగళవారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం నుండి హనుమంతునికు ప్రత్యేక పూజలు తోపాటు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన మదిలో ఎప్పటికైనా ఆంజనేయ స్వామి నిలువెత్తు విగ్రహాన్ని స్థాపించాలనే కోరిక ఉండేదని అయితే ఆర్థిక ఆర్థిక స్తోమత కారణంగా కలనెరవేరదేమో అనుకున్న తరుణంలో స్వామివారు అనుగ్రహంతోనే గత సంవత్సరం ఇక్కడ జర్నలిస్ట్ కాలనీలో పిహెచ్సి వెనకాల స్వామివారి విగ్రహంతో పాటు టెంపుల్ కూడా నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు . అలాగే ఇక్కడ ప్రథమ వార్షికోత్సవం కూడా భక్తుల సహకారంతో తన చేతుల మీదుగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీనివాస్ పేర్కొన్నారు .అనంతరం వచ్చిన భక్తులకు అందరి సహకారంతో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి జె రాంబాబు, గొల్లపాలెం గ్రామ సెక్రెటరీ సిహెచ్ సూర్యప్రకాష్ ,గొల్లపాలెం పిహెచ్ సి వైద్య అధికారులు సౌజన్య , శ్రేయ, కూటమి నాయకులు సనపల ధనరాజు ,సెలపాక నీటి సంఘం అధ్యక్షులు తాడి రామారెడ్డి, సీనియర్ టిడిపి నేత చంద్రు వీర్రాజు చౌదరి, అంగర కృష్ణ గౌడ్, అంగర్ శ్రీనివాస్, గొల్లపాలెం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నక్క శ్రీను, అత్తిలి వెంకటరమణ, పంపన కృష్ణ,మేడిశెట్టి రమణ, పంపన రామాంజనేయులు ,మేడిశెట్టి రాంబాబు, మేడిశెట్టి సూర్యనారాయణ, పితాని శివ, శ్రీను,వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు . ఇక్కడకు తరలివచ్చిన భక్తులకు అన్నదాన సమారాధన కార్యక్రమం ద్వారా భోజన ఏర్పాట్లు చేశారు.

# పాలకొల్లు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా చిన్నబాబు?



ప్రజాభూమి ప్రతి నిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జిగా పాలకొల్లు జనసేన పార్టీ నేత బోనం వెంకట నరసయ్య( చినబాబు) నియమితులు కానున్నట్లు తెలిసింది. పూల్లపల్లిలోని రాష్ట్ర నాయకుడు బన్నీ వాసు నేతృత్వంలో జరిగిన జనసేన పార్టీ నాయకుల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 175 నియోజకవర్గాల లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు నియామకం చేపట్టిన తరుణంలో పాలకొల్లులో కూడా ఈ మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. ఇంతవరకు పాలకొల్లుకు ఉన్న నియోజకవర్గ ఇన్చార్జ్ బన్నీ వాసు స్థానికంగా లేకపోవడంతో పార్టీ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించలేకపోతున్నట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో స్థానిక నేత నియామకం అనివార్యమైనట్లు తెలిసింది. ఈ విషయం అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా వెళ్లడంతో ఇన్చార్జ్ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది. చినబాబు నియామకం వల్ల జనసేన పార్టీ పాలకొల్లు లో బలోపేతం అవుతుందని పలువురు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధికారిక నియామక ఉత్తర్వులు త్వరలోనే వెలు వడ తాయని సమాచారం. అదేవిధంగా బిజెపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి ని కూడా మారుస్తారని ప్రచారం కూడా జరుగుతుంది.

## కిషోర్ బాలికలకు స్వీయ రక్షణ పై అవగాహన అవసరం.

–సిడిపిఓ యు వి.పద్మావతి.



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.

కిశోర బాలికలు స్వీయ రక్షణ పై అవగాహన కలిగి ఉండటం అవసరమని సిడిపిఓ యు వి పద్మావతి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బుట్టాయగూడెం ఫోర్ అంగన్వాడి కేంద్రం లో మంగళవారం కిషోరి వికాసం 5వ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ కిషోర్ బాలికలు వ్యక్తిగత, పాఠశాల, సమూహాలుగా ఎదుర్కొనే సవాళ్లు గురించి వివరించారు..ఏదైనా సమస్య వచ్చినప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్ లలో ఎవరో ఒకరికి తెలియజేయాలని సూచించారు. ఇంటి నుండి గాని సమాజం నుండి గాని పాఠశాల నుండి గాని బంధువుల నుంచి కానీ సమస్యలు వచ్చినప్పుడు పెద్దలకు, పోలీసులకు తెలియజేసి, సమస్యకు పరిష్కారం తో పాటు తగిన సహాయం పొందవచ్చు అని చెప్పారు. సమస్యలు ఎదుర్కొనే కిశోర బాలికల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. సూపర్వైజర్ ఝాన్సీ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, మంచి పోషకాహారం తీసుకోవాలని కిశోర బాలికలకు సూచించారు, ఈ కార్యక్రమానికి కిశోర బాలికలు, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు హాజరయ్యారు.

## భక్తి పారవశ్యంలో హనుమత్ జయంతోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



హనుమత్ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని ఆగిరిపల్లి గ్రామంలోని విజయవాడ రోడ్డులో గల శ్రీ అభయ కోదండ రామ స్వామి వారి ఆలయంలో వెలసి ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం శ్రీ అభయ కోదం డరామ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించి, 108 కలశాలతో భక్తుల సమక్షంలో గ్రామోత్సవం చేపట్టారు. అనంతరం సహస్ర కలశాభిషేకం, పంచామృత ఫలరసాభిషేకం, స్నపనాలంకరణ, సహస్రనామార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీరామ నామ తారక మంత్ర భజనోత్సవం భక్తి పారవశ్యంలో కొనసాగాయి. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలను శుభగిరి శ్రీనివాస సత్సంగ వ్యవస్థాపకులు రత్నాకరం వెంకట రామకృష్ణ దీక్షితులు, ఆలయ అర్చకులు చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా కుక్కునూరు మండలంలో భారీ బైక్ ర్యాలీ

–అధిక సంఖ్యలో పాల్గొన్న హిందూ బంధువులు

ప్రజా భూమి ప్రతినిధి–కుకునూరు



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కుక్కునూరు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కుక్కునూరు మండలంలో ఉన్నటువంటి హనుమాన్ దేవాలయాల్లో భక్తులందరూ అభిషేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం స్థానిక పురాతన రామాలయం నుండి కిష్టారం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర వందలాది బైకులపై భక్తులు ర్యాలీ నిర్వహించారు. హనుమ జయంతి సందర్భంగా మండలమంతా జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో మారుమోగింది. భారీ డీజే లు బజరంగ్ పాటలతో భక్తి పాటలతో కాసాయి జండాలతో ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండలంలో గల అన్ని పార్టీల భక్తులందరూ హిందూ ధార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు హిందూ బంధువులు గ్రామ ప్రజలందరూ పాల్గొని దిగ్విజ యంగా హనుమ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు పులిహోర వితరణ చేయడం జరిగింది. హిందూ ధార్మిక సంఘాల వారు అన్ని ద్విచక్ర వాహనాలకు జెండాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో హనుమత్ జయంతోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండల వ్యాప్తంగా గ్రామాలలో హనుమత్ జయంతోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శోభనాచల గట్టుపై వెలసియున్న శ్రీ వ్యాఘ్రు లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ యోగా ఆంజనేయ స్వామివారికి, విరూపా టౌన్షిప్ లోని శ్రీ సాయిబాబా మందిరంలో ఆంజనేయ స్వామివారికి, వరాహ పుష్కరిణి సమీపంలోని సంజీవరాయ హనుమాన్ దేవాలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పంచామృత ఫలరసాభిషేకం, స్నపనాలంకరణ, సహస్రతోమాలార్చన, అప్పాల నివేదన, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. విరూపా టౌన్షిప్లో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిశ్శంకుల శ్రీనివాసు–సువర్ణ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

## కన్నుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర

–చించినాడ నుంచి దొడ్డిపట్ల వరకు బైక్ ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



హనుమాన్ జయంతి సందర్భంగా ఎలమంచిలి మండలం చించినాడ నుంచి దొడ్డిపట్ల వరకు విహెచ్పి మరియు బజరంగ్దళ్ సేవకులు మంగళవారం నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. దాదాపు 500 మంది భక్తులు మోటార్ సైకిల్ పై కాషాయ రంగు హనుమంతుని జండాలతో ర్యాలీగా 30 కిలోమీటర్ల పాటు సాగింది. హనుమంతుని విగ్రహం తో దారి పొడవునా ఊరేగించారు. మహిళలు హారతులు పట్టారు. ముందుగా చించినాడ వద్ద ర్యాలీని బుద్ధరాజు సత్యనారాయణ రాజు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవి ప్రకాష్, వినుకొండ శివ, నారిన మురళి, వీరాజీ తదితరులు నేతృత్వం వహించారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కలపాల రమేష్ (సుమారు 37) ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి కంకర లోడ్ కోసం కొండూరు వెళ్లిన రమేష్, తిరుగు ప్రయాణంలో మైలవరం మండలం గణపవరం శివారులో ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పడంతో ఆయన ట్రాక్టర్ చక్రాల కిందపడినట్లు సమాచారం. ఘటనాస్థలంలోనే మృతి చెందిన రమేష్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

## సహకార సంఘ భవన నిర్మాణానికి రూ.92 లక్షల మంజూరు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామంలో సహకార పరపతి సంఘ భవన నిర్మాణానికి రూ.92 లక్షలను మంత్రి కొలుసు పార్థసారధి మంజూరు చేశారు. భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించిన నంతరం జరిగిన సభలో మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఆగిరిపల్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే రూ.8.38 కోట్లు ఖర్చు చేశామని, రాబోయే మూడు సంవత్సరాల్లో మరో రూ.10 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బహుళజాతి సంస్థలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని చెప్పారు. రైతులకు అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు ఆర్థిక సాయం, నాయి బ్రాహ్మణులు, రజకులకు విద్యుత్ సబ్సిడీలు, వికలాంగులకు పెన్షన్ పెంపు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై స్పందించిన పార్థసారధి, గ్రామాల అభివృద్ధికి తీసుకొచ్చిన నిధుల వివరాలు ప్రజలకు తెలుసని అన్నారు. గతంలో నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ముద్ర వేయలేకపోయారని విమర్శించారు. కార్యక్రమంలో గన్ని వీరాంజనేయులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కామాఖ్య దేవి అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

**ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి**



అష్టాదశ శక్తి పీఠాలలో అత్యంత ప్రముఖమైన అస్సాం రాష్ట్రంలోని గువాహటి నగర సమీప నీలాచల్ పర్వతంపై వెలసిన శ్రీ కామాఖ్య దేవి అమ్మవారిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు గారితో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి దేవస్థాన అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దేశ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వారు అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనం అనంతరం ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యత గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపిన కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు భక్తులతో ఆప్యాయంగా ముచ్చటించారు.

## సత్యదేవుని 'నిత్యాన్నప్రసాద పథకానికి' లక్ష విరాళం అందజేసిన దాత



**ప్రజా భూమి ప్రతినిధి-అన్నవరం**

సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న 'సత్యదేవుని నిత్య అన్నప్రసాద' పథకానికి జగ్గంపేట కి చెందిన ప్రముఖ దాతలు భారీ విరాళాన్ని అందజేశారు. కాకినాడ జిల్లా జగ్గంపేట గ్రామం కు చెందిన గంది సూర్యారావు,వీర రాఘవమ్మా దంపతుల ఈ విరాళాన్ని సమర్పించారు.రూ. 1,00,008/- (అక్షరాలా 1 లక్షల ఎనిమిది రూపాయలు) విలువైన విరాళాన్ని స్వామివారి నిత్య అన్నప్రసాదం కోసం దాతలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును దాతలు ఆలయ ఉప పర్యవేక్షణ అధికారి బాబురావు కి స్వయంగా అందజేశారు. విరాళం అందజేసిన అనంతరం దాతలకు ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించారు. దర్శనానంతరం అర్చకులు వేదాశీర్వచనం చేయగా, అధికారులు దాతలను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.

# ఆడపిల్లల రక్షణ మనందరి బాధ్యత.. ఫోక్సో చట్టం కట్టుదిట్టం కావాలి

- **యుక్తవయసులో గర్భధారణపై కఠిన హెచ్చరికలు**
- **లింగ నిష్పత్తి పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి**
- **విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సూపర్‌వైజర్లపై చర్యలు తప్పవు**
- **రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి కీలక ఆదేశాలు**



**ప్రజా భూమి బ్యూరో-కృష్ణాజిల్లా**

జిల్లాలో మహిళలు, చిన్నారుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా ఫోక్సో చట్టం అమలులో ఎటువంటి రాజీ పడ కూడదని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్య దర్శి సూర్యకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని 'మీకోసం' సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడుతో కలిసి ఆమె వివిధ శాఖల పనితీరుపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

**లింగ నిష్పత్తిపై ఆందోళన**

రాష్ట్ర సరాసరితో పోలిస్తే కృష్ణా జిల్లాలో లింగ నిష్పత్తి తక్కువగా ఉండటంపై కార్యదర్శి స్పందించారు. రాష్ట్ర సరాసరి 930 ఉండగా, జిల్లాలో 921 మాత్రమే ఉండటం గమనార్హమని, ఆడపిల్లల పుట్టుక పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు.

**బాల్య గర్భధారణ - కఠిన చర్యలు**

జిల్లాలో 18 ఏళ్లలోపు యువతులు గర్భం దాల్చడంపై ఆమె తీవ్రంగా స్పందించారు. వైద్య శాఖ గణాంకాల ప్రకారం 1,605 మంది మరియు అంగన్‌వాడీల పరిశీలనలో 48 మంది మైనర్లు గర్భం దాల్చడం విచారకరమన్నారు. ఫోక్సో కేసుల్లో ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ గర్భస్రావం జరగకూడదని, అలా జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తప్పిపోయిన 101 మంది పిల్లలను త్వరితగతిన కనిపెట్టాలని పోలీసు శాఖకు సూచించారు. అంగన్‌వాడీల తీరుపై ఆగ్రహం క్షేత్రస్థాయిలో పర్యటించని పామర్రు, కంకిపాడు, బంటుమిల్లి, గన్నవరం, మచిలీపట్నం, మొవ్వ ప్రాజెక్టుల అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల తీరుపై ఆమె మండిపడ్డారు. విద్యుత్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలపై తప్పుడు సమాచారం ఇస్తే ఉపేక్షించబోమన్నారు. వెంటనే ప్రత్యేక అధికారులతో క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలని కలెక్టరుకు సూచించారు.

**చదువుకు దూరం కాకూడదు**

బడి మానేసిన 35 మంది అనాథ పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని, పదో తరగతి తప్పిన 1,265 మంది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కిశోర వికాసం కార్యక్రమం ద్వారా విద్యార్థులకు లైంగిక వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు.

**తల్లిదండ్రుల పాత్రే ముఖ్యం: కలెక్టర్ డీకే బాలాజీ**

సమావేశంలో కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ.. పిల్లలు తల్లిదండ్రులను చూసే నేర్చుకుంటారని, వారి ముందు బాధ్యతగా ప్రవర్తించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్టం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పీడీ ఎం.ఎన్. రాణి, డీఐఓ డాక్టర్ ప్రేమ్ చంద్, ఎస్సీ సంక్షేమ అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, డీఈఓ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఆడపిల్లల రక్షణ మనందరి బాధ్యత.. ఫోక్సో చట్టం కట్టుదిట్టం కావాలి

# గంజాయిపై ఉక్కుపాదం : జిల్లా కలెక్టర్

**ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం**

జిల్లాలో డ్రగ్స్ వినియోగం, అమ్మకం, రవాణాపై ఉక్కుపాదం మోపి గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడుతో కలిసి ఆయన జిల్లాలో డ్రగ్స్ వినియోగం, అమ్మకం నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఈగల్, మెరైన్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల బారిన పడుతున్న యువత, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు మత్తు మాయలో చిక్కుకుని తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత జీవితం అంధకారమవుతుందని, సమాజానికి చీడపురుగులా మారుతున్న ఈ దుర్వ్యసనాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసైతే కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. గంజాయి వినియోగం కారణంగా యువత మత్తులో చోరీలు, మహిళలపై అఘాయిత్యాలు వంటి నేరాలకు పాల్పడే అవకాశాలు ఉంటాయని, వాటి నియంత్రణలో అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ముఖ్యంగా సాయంత్రం వేళల్లో నిఘా పెంచాలని పోలీస్ అధికారులకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని చెప్పారు. పగలు మాత్రమే కాకుండా రాత్రి సమయాల్లో కూడా బీట్లు నిర్వహించి నిఘా మరింత బలోపేతం చేయాలని, గంజాయి సరఫరాదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాలకు బానిసైన బాధితులను డీ-అడిక్షన్ సెంటర్లకు తరలించి కౌన్సిలింగ్ అందించాలని సూచించారు. సమావేశంలో డీఈవో యు వి సుబ్బారావు, వ్యవసాయ మత్స్యశాఖ అధికారులు ఎన్ పద్మావతి, అయ్యా నాగరాజా, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ కుముదిని సింగ్, స్పెషల్ బ్రాంచ్ సిఐ వై సత్య కిషోర్, ఈగల్, మెరైన్ టీం తో పాటు పలు అధికారులు పాల్గొన్నారు.



## గంజాయిపై ఉక్కుపాదం
# గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- **యువత భవిష్యత్తును చిదిమేస్తే ఊరుకోం: జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**
- **విద్యాసంస్థల వద్ద రాత్రి వేళల్లోనూ నిఘా: ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు**

**ప్రజాభూమి బ్యూరో-కృష్ణాజిల్లా**

జిల్లాలో డ్రగ్స్, గంజాయి విక్రయాలు, రవాణాపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి హెచ్చరించారు. జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడుతో కలిసి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మత్తు మాయలో పడితే భవిష్యత్తు అంధకారమే.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల ప్రభావం వల్ల విద్యార్థులు, యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవగాహన కార్యక్రమాలు: పాఠశాలలు, కళాశాలల స్థాయిలో గంజాయి వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలి. నేరాల నియంత్రణ: మత్తు పదార్థాల వాడకం వల్ల యువత దొంగతనాలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే ప్రమాదం ఉంది. దీన్ని అరికట్టడానికి 'యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్' అప్రమత్తంగా ఉంది. కుటుంబాల విచ్ఛిన్నం: యువత వ్యసనాలకు బానిసలైతే ఆ కుటుంబాలు రోడ్డున పడతాయని, సమాజానికి ఇది ఒక చీడపురుగులా



మారుతోందని కలెక్టర్ హెచ్చరించారు. పోలీస్ నిఘా మరింత కఠినం: ఎస్పీ విద్యాసాగర్ నాయుడు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో నిఘా పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాత్రి బీట్లు: సాయంత్రం, రాత్రి సమయాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా డ్రగ్స్ దుష్ప్రభావాలపై కౌన్సిలింగ్ ఇవ్వాలి. మాదకద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి డీ-అడిక్షన్ సెంటర్లకు పంపాలని సూచించారు. సరఫరాదారుల పట్ల కనికరం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గంజాయి రహిత జిల్లా.. ఆరోగ్యవంతమైన యువత. ప్రతి అధికారి బాధ్యతగా పనిచేసి జిల్లాలో మత్తు మందుల మూలాలను తుడిచిపెట్టాలి. ఈ సమీక్షా సమావేశంలో డీఈవో యు.వి. సుబ్బారావు, వ్యవసాయ శాఖ అధికారి ఎన్. పద్మావతి, మత్స్యశాఖ అధికారి అయ్యా నాగరాజా, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్. కుముదిని సింగ్, స్పెషల్ బ్రాంచ్ సిఐ వై. సత్య కిషోర్, ఈగల్, మెరైన్ టీం సభ్యులు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తీర ప్రాంత సమస్యలపై ఢిల్లీలో ఎంపీ బాలశౌరి గళం

- **చినగొల్లపాలెం తీర కోత నివారణకు రూట్ మ్యాప్ సిద్ధం**
- **శిథిలావస్థకు చేరిన 10 అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు**



**ప్రజాభూమి బ్యూరో-కృష్ణాజిల్లా**

మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని తీర ప్రాంత ప్రజల చిరకాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి ఢిల్లీ వేదికగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం ఆయన కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి రవిచంద్రన్, నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ రాజేంద్ర సింగ్‌లను వేర్వేరుగా కలిసి కీలక చర్చలు జరిపారు.

**చినగొల్లపాలెం రక్షణకు కేంద్రం హామీ**

కడలి కబళింపుతో నిత్యం భయం నీడలో గడుపుతున్న పెడన నియోజకవర్గం చినగొల్లపాలెం సమస్యను ఎంపీ కేంద్ర అధికారులకు వివరించారు. ఇప్పటికే ఈ ఏడాది జనవరిలో శాస్త్రవేత్తల బృందం అక్కడ పర్యటించి ఇచ్చిన నివేదిక ఆధారంగా చేపట్టవలసిన రక్షణ చర్యలపై చర్చించారు. దీనిపై చీణహీూ సభ్యులు రాజేంద్ర సింగ్ సానుకూలంగా స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రతిపాదనలు అందగానే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని ఇప్పటికే ఎంపీ బాలశౌరి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు.

**వ్యవసాయాన్ని రక్షించేలా అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు**

సముద్రపు ఉప్పునీరు లోపలికి చొరబడి వ్యవసాయ భూములు చవుడుగా మారుతుండటంపై ఎంపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శిథిలావస్థకు చేరిన పాత అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల వల్ల వరద నీరు బయటకు వెళ్లక, సాగు నీరు కలుషితమై రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వీటి పునర్నిర్మాణం కోసం కేంద్రం తక్షణమే నిధులు కేటాయించాలని కోరుతూ ఒక వివరణాత్మక జాబితాను సమర్పించారు. పునర్నిర్మాణం కోరిన ప్రధాన ప్రాంతాలు అవనిగడ్డ నియోజకవర్గం సంగమేశ్వరం, నాలి, పెద్దకమ్మవారిపాలెం, పాలకాయతిప్ప, పిట్టలంక, ఉల్లిపాలెం. పెడన నియోజకవర్గం కృతివెన్ను మండలం చెరుకుమిల్లి. మచిలీపట్నం నియోజకవర్గం: తాళ్లపాలెం, జొన్నలవారిమోడి, వాడపాలెం. తీర ప్రాంత ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడమే మా ప్రాధాన్యత. అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో చినగొల్లపాలెం తీర కోతను అడ్డుకోవడంతో పాటు, శిథిలమైన స్లూయిస్‌ల స్థానంలో కొత్తవి నిర్మించి రైతులకు భరోసా కల్పిస్తాం అని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. ఈ భేటీతో తీర ప్రాంత సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైందని, త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా భారీగా అన్నదాన కార్యక్రమం.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏర్పేడు**

జై నందికొండ నాగలింగేశ్వర ఆంజనేయాయ నమః, జై సద్గురు సోమనాధాయ నమః, జై సద్గురు మలయాళ స్వామియే నమః. హనుమాన్ జయంతి సందర్భంగా,స్వామి అనుగ్రహ ఆశీస్సులతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గొప్పగా జరిగినది. 250 మంది కి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని తృప్తిగా స్వీకరించారు. ఈ అన్న దాన కార్యక్రమానికి గొప్పగా సహకరించినటువంటి భక్తులు సిద్దయ్య స్వామి, శేఖర్ స్వామి, హైదరాబాదు నుండి శేఖర్ రెడ్డి స్వామి,అరుణ్ కుమార్. అరుణాచలం నుండి స్వర్ణలతమ్మ మరియు ఇంకా స్వామి భక్తులు అన్ని రకాలుగా గొప్పగా సహకారం అందించారు. ఈ కార్యక్రమాన్ని గొప్పగా జరిపించిన వారందరికీ స్వామి యొక్క దివ్య కృప అనుగ్రహం, ఆశీర్వాదంలు గొప్పగా లభించి,వారి యొక్క మనః సంకల్పాలు నెరవేరాలని, వ్యాపార, ఉద్యోగం, కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్య, ఐశ్వర్య అభివృద్ధి గొప్పగా జరగాలని, నందికొండ నాగలింగేశ్వర ఆంజనేయ స్వామి యొక్క ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటూ. అందరికీ నా ధన్యవాదములు అన్నదాన కార్యక్రమం విశేషాలు సిద్దయ్య స్వామి,తురియానంద స్వామి,రంజిత్, ప్రతాప్, తేజ ఇంకా కొంత మంది మిత్రులు భారీగా భక్తులు పాల్గొన్నారు.